RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



17 జనవరి 2025 శుక్రవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:194

# నేటి నుంచి ముఖ్యమంత్రి విదేశీ పర్యటన

**సింగపూర్ లో 3 రోజులు**

**దావోస్ లో 3 రోజులు**

**వరల్డ్ ఎకనమిక్ ఫోరం వార్షిక సదస్సు**

**భారీ పెట్టుబడుల లక్ష్యంగా పర్యటన**

**క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఫ్యూచర్ సిటీ పై ఫోకస్**



ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బృందం గురువారం రాత్రి విదేశీ పర్యటనకు బయల్దేరుతుంది. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి వెంట ఈ పర్యటనలో ఉంటారు. ఢిల్లీ నుంచి గురువారం రాత్రి 10 గంటలకు బయల్దేరనున్న ముఖ్యమంత్రి ముందుగా సింగపూర్ కు చేరుకుంటారు. 17, 18, 19 తేదీల్లో సింగపూర్ లో మూడు రోజులు పర్యటిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రపంచంలో పేరొందిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ని సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి ఆ యూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తారు. రాష్ట్రంలో  కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేందుకు సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకుంటారు. సింగపూర్ లో రివర్ ఫ్రంట్ ను సందర్శిస్తారు. ప్రపంచ స్థాయిలో మూసీ పునరుజ్జీవనం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నందున అక్కడి రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేసిన తీరుతెన్నులను పరిశీలిస్తారు. సింగపూర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి బృందం 20వ తేదీ ఉదయం దావోస్ కు చేరుకుంటుంది. 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు 2025లో పాల్గొంటారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈ సారి అంతకు మించిన పెట్టుబడుల లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులతో సమీక్షలో వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇప్పటికే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది.

ఐటీ, ఏఐ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలతో పాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ) పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, వరల్డ్ క్లాస్ సిటీగా గ్రేటర్ సిటిలో ఎలివేటేడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లు, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా అందరినీ ఆకర్షిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి ఏడాదిలో చేపట్టిన విదేశీ పర్యటనలన్నీ విజయవంతమయ్యాయి.  గత ఏడాది దావోస్ పర్యటనతో పాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. దేశంలో అద్భుతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తెలంగాణకు భారీగా పెట్టుబడులు సమీకరించే లక్ష్యంతో సీఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ఈ విదేశీ పర్యటనకు బయల్దేరుతోంది.

## తెలంగాణ కల సాకారంలో జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయం..



ఢిల్లీ:  ప్రత్యేక తెలంగాణ కల సాకారంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి గారి పాత్ర చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ సూదిని జైపాల్ రెడ్డి గారి జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సాధారణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన ఆయన ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడ్డారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, పార్లమెంట్ ఉభయ సభల్లో బలమైన గళం వినిపించారని సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, బెల్లంపల్లి, పరిగి ఎంఎల్ఏలు గడ్డం వినోద్, రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాయకులు రోహిన్ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## పీఎం ఈ-డ్రైవ్  పథకం కింద జీసీసీ పద్ధతిలో తెలంగాణకు బస్సులు కేటాయించాలి

## కేంద్ర  మంత్రి కుమారస్వామి కి విజ్ఞప్తి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





కాలుష్యాన్ని నియంత్రించాలన్న లక్ష్యంలో భాగంగా హైదరాబాద్ మహానగరంలో వంద శాతం బస్సులను ఎలక్ట్రిక్ మోడల్‌లోకి మార్చేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి కి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఢిల్లీలో కుమారస్వామి ని వారి కార్యాలయంలో కలిసి ఈ విషయంపై చర్చించారు.పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద జీసీసీ పద్ధతిలో తెలంగాణకు బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన విషయాన్ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కి గుర్తుచేశారు.ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు ఎలక్ట్రిక్ కిట్ అమర్చి రిట్రో ఫిట్మెంట్ పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చేందుకు అవకాశం ఉన్న విషయాన్ని కేంద్ర మంత్రి  దృష్టికి తెచ్చారు.

హైదరాబాద్‌కు కేంద్ర ప్రభుత్వం కేటాయించే 2,800 బస్సులను జీసీసీతో పాటు రిట్రో ఫిట్మెంట్ మోడల్ కింద కేటాయించాలని ముఖ్యమంత్రి సీఎం విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి  వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఎంపీలు పోరిక బలరాం నాయక్ , కె. రఘువీర్ రెడ్డి , ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి , ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు , తెలంగాణ భవన్ రెసిడెంట్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించి పలు అంశాలపై వారితో చర్చించారు. ముఖ్యమంత్రి  వెంట రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి  పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఎంపీలు పోరిక బలరాం నాయక్  రఘువీర్ రెడ్డి తో పాటు పలువురు అధికారులు ఉన్నారు.

## ఢిల్లీలో రాష్ట్ర మంత్రులతో కలిసి కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





తెలంగాణలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు అటవీ, పర్యావరణ శాఖ వెంటనే అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ కి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని ఇందిరా పర్యావరణ్ భవన్‌లో ముఖ్యమంత్రి  కేంద్ర మంత్రి ని కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను నివేదించారు.

కేంద్ర అటవీ శాఖ అనుమతులు రాకపోవడంతో తెలంగాణ వ్యాప్తంగా 161 ప్రాజెక్టులు నిలిచిపోయాయని వివరించారు. 38 ప్రాజెక్టులకు వన్యప్రాణి సంరక్షణ చట్టాల పరమైన అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని, తక్షణం అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి  కోరారు.

ఈ ప్రాజెక్టుల్లో అత్యధికం రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నాయని కేంద్ర మంత్రికి తెలియజేశారు. అనుమతులు రాకపోవడంతో జాతీయ రహదారులు, ఏజెన్సీ ప్రాంతాల్లో టవర్ల నిర్మాణం, పీఎంజీఎస్‌వై, పొరుగు రాష్ట్రాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు నిలిచిపోయాయని తెలిపారు.

గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతుల మంజూరు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

ముఖ్యమంత్రి  వెంట మంత్రులు కొండా సురేఖ , పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఎంపీ పోరిక బలరాం నాయక్ , రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు.

ప్రజాబలం

17 జనవరి 2025 శుక్రవారం

# ఫ్లెమింగో ఫెస్టివల్ న్ని పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహిస్తాం

## ప్రకృతి ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకునే ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సందర్శించండి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి, జనవరి 16: పక్షుల పండుగ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025- ప్రకృతి, సంస్కృతి, జీవవైవిద్యాల మహోత్సవాన్ని ఈనెల 18,19 మరియు 20 తేదీలలో పండుగ వాతావరణంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహిస్తామని ప్రకృతి ప్రేమికులను ఎంతగానో ఆకట్టుకునే ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను ప్రజలు, పర్యావరణ ప్రేమికులు సందర్శించాలి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కల్లెక్టరేట్ వీడియో కాన్ఫెరెన్స్ హాల్ నందు జెసి శుభం బన్సల్, జిల్లా అటవీ కన్జర్వేటర్ అధికారి సెల్వం, ఆర్డీ టూరిజం రమణ ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ఫ్లెమింగో ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని అన్నారు. 2020 సంవత్సరం వరకు ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రతి సంవత్సరం నిర్వహించి ఉన్నారని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ ను నిర్వహించడం జరగలేదని, ప్రస్తుత మన గౌరవ ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను ఘనంగా రాష్ట్ర పండుగ రీతిలో నిర్వహించాలని సూచించారని తెలిపారు. మన జిల్లాలో ఫ్లెమింగో ఫెస్టివల్ జనవరి 18,19 మరియు 20 తేదీలలో మూడు రోజులపాటు ఐదు ప్రాంతాలలో నేలపట్టు, బి.వి పాలెం, అటకానితిప్ప, శ్రీ సిటీ, సూళ్లూరుపేట నందు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏర్పాట్లలో ఏలాంటి లోటుపాట్లు ఉండరాదని అధికారులకు ఆదేశించి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. నేలపట్టు పక్షుల అభయారణ్యం నందు ఉన్న విలక్షణ, పర్యావరణ వైవిధ్యం కారణంగా గ్రేపెలికాన్ పక్షులు, కార్మోనెట్ బిల్ పక్షులు(నీటి కాకులు), స్పూన్ బిల్ స్టాక్ పక్షులు, ఓపెన్ బిల్ స్టాక్ పక్షులు తదితర అరుదైన పక్షులు నేలపట్టు అభయారణ్యానికి ఆలవాలమని తెలిపారు. వలస పక్షులు సౌత్ ఈస్ట్ ఆసియా సుదూర విదేశీ ప్రాంతాల నుండి వచ్చి వాటి సంతతిని పెంపొందించుకొని తిరిగి స్వంత ప్రాంతాలకి వెళ్తాయని, అలాగే ఫ్లెమింగో పక్షులు ఆహారం కొరకు వలస వచ్చి స్వంత ప్రాంతాలకి తిరిగి వెళ్ళిపోతాయని అన్నారు. ఈ విలక్షణ పక్షులను సందర్శించడానికి, విజ్ఞానాన్ని పెంపొందించుకొనడానికి వీలుగా నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం నందు విలక్షణ పెలికాన్ పక్షుల వీక్షణ, అటకానితిప్ప పులికాట్ పక్షుల రక్షిత కేంద్రం వీక్షణ పాయింట్ల నందు ఫ్లెమింగో పక్షుల వీక్షణ ఏర్పాటు తగినన్ని బైనాక్యులర్లు ఏర్పాటు చేశామని, బీవీపాలెం నందు 35 బోట్లు ఏర్పాటుతో లైఫ్ జాకెట్ లైఫ్ బాయ్ ల ఏర్పాటుతో బోటింగ్ ఏర్పాటు చేశామని, కంట్రోల్ రూమ్ లు ఎర్పాటు చేశామని, స్థానికంగా వున్న 50 మందిని గైడులుగా నియమిస్తున్నామని తెలిపారు. పర్యావరణ వైవిధ్య అంశాలపై ఎకో ఫ్రెండ్లీ బయో డైవర్సిటి అంశాలపై పలువురు నిష్ణాతులతో మేథో మథన సదస్సులు 3 రోజులు నిర్వహించి తద్వారా ఒక మంచి ప్రణాలిక తయారీకి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే సూళ్లూరుపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పలు స్టాల్ లు ఏర్పాటుతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 ను ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సుమారు 200 రకాల పైగా పక్షులు వస్తాయని, అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. అటవీ శాఖ, పర్యాటక శాఖ, శ్రీసిటీ తదితర ఇన్స్టిట్యూషన్ లు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ఈ కార్యక్రమ నిర్వహణకి చర్యలు చేపడుతున్నామని అన్నారు. సీనియర్ అధికారులకు ఈ ఐదు ప్రాంతాలకు ఇంఛార్జి బాధ్యతలు అప్పగించామని తెలిపారు. నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రానికి ఇన్చార్జి అధికారిగా గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఆటకానితిప్ప పక్షుల రక్షిత కేంద్రానికి పిడి వెలుగు శోభన్ బాబు, బీవీ పాలెం బోటింగ్ ప్రాంతానికి ఇన్చార్జిగా డిడి మత్స్య శాఖ నాగరాజు, సూళ్లూరుపేట జూనియర్ కళాశాల ప్రాంగణం నందు ఏర్పాటు చేసిన వెన్యూ ఇన్చార్జిగా పిడి డ్వామా శ్రీనివాస ప్రసాద్, శ్రీసిటీ వెన్యూ నందు స్టేట్ సిల్వికల్చరిస్ట్ నరేంద్రన్ లకు విధులు కేటాయించడం జరిగిందని, మొత్తం కార్యక్రమానికి జెసి శుభం బన్సల్ నోడల్ అధికారిగా ఉంటారని, జిల్లా ఎస్పీ, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కన్వీనర్ లుగా ఉంటారని ఈ కార్యక్రమం జిల్లా టూరిజం కౌన్సిల్ చైర్మన్ ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. పెద్ద ఎత్తున పర్యాటకులు ఇతర రాష్ట్రాల నుండి కూడా వస్తారని అంచనా వేసి తదనుగుణంగా ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సదరు ఫ్లెమింగో ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వనున్నామని, స్థానిక ఆహార అలవాట్ల మేరకు ఫుడ్ కోర్టు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రాంతాలు ఎకో సెన్సిటివ్ జోన్ లో ఉన్నాయని, సదరు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం మన బాధ్యత అని, ఈ ఫ్లెమింగో ఫెస్టివల్ కు వచ్చేవారు ప్లాస్టిక్ వాడకం లేకుండా పర్యావరణ హితమైన వాటిని వాడాలని, ఇక్కడికి వచ్చు పక్షులకు హాని జరగకుండా ఉండటానికి మనవంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. వ్యర్థాలను వేయుటకు సదరు ప్రాంతాల్లో చెత్త బుట్టలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శ్రీసిటీ నందు ఎమి, ఎమోఇఖీ, కల్నరీ ఇన్స్టిట్యూట్, మహిళా యూనివర్సిటీ తదితరాల నుండి ప్రముఖ విద్యావేత్తలతో పక్షులకు సంబందించిన పక్షి శాస్త్రవేత్తలను, పారిశ్రామిక వేత్తలను భాగస్వామ్యం చేసి సిఎస్ ఆర్ కంక్లేవ్ ఏర్పాటు చేసి ఈ జీవ వైవిధ్య ఎకో సెన్సిటివ్ ప్రాంతాన్ని పర్యావరణాన్ని పరిరక్షిస్తూ వెట్ ల్యాండ్ సింపోజియం, టూరిజం కాంక్లేవ్, ఇండస్ట్రియల్ కాన్క్లేవ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. షార్ వారికి ఒక స్టాల్ సూళ్లూరుపేట జూనియర్ కాలేజీ నందు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పలువురు నిష్ణాతులు సూచనలు సలహాలు తీసుకున్నామని తెలిపారు. ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో వచ్చి ఈ ప్రాంతాలను సందర్శించి, కార్యక్రమాలను వీక్షించాలని సూచించారు. అనంతం జిల్లా అటవీ శాఖ కన్సర్వేటర్ అధికారి సెల్వం మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని అర్థవంతంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని, ఫ్లెమింగో ఫెస్టివల్ 2025ను అటవీ శాఖ, పర్యాటక శాఖల సమన్వయంతో ఘనంగా నిర్వహించి రాబోవు తరం వారికి మార్గదర్శంగా ఉండేలా చేస్తామని తెలిపారు.

## దారిచూపని జువెనైల్ హోమ్స్

గరికపచ్చ మైదానాల్లో సీతాకోకచిలుకల్లా విహరించాల్సిన చిన్నారులు.. శారీరక, మానసిక ఆరోగ్యానికి బాటలుపరిచే ఆటపాటలకు దూరమవుతున్నారు. కలుపుగోలుతనాన్ని పెంచుకోవాల్సిందిపోయి ఒంటరితనంతో మగ్గిపోతున్నారు. ఈక్రమంలో కట్టుతప్పి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. పేదరికం, విద్యావకాశాల లేమి తదితరాలతో తెలిసీతెలియనితనంతో నేరాలబాట పడుతున్న పిల్లల సంఖ్య పెరిగిపోతోంది. పిల్లలైనప్పటికీ హేయమైన నేరాలకు పాల్పడినప్పుడు తగిన శిక్ష విధించాలని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో 16 18 ఏళ్లలోపు నిందితులు మైనర్లయినా మేజర్లుగానే పరిగణించాలని 2015 జువెనైల్ జస్టిస్ చట్టంలో ప్రతిపాదించారు. నేరాల స్వభావం, మైనర్లను మేజర్లుగానే భావించాలా లేదా అన్నది జువెనైల్ జస్టిస్‌బోర్డు నిర్ణయిస్తుంది. మన దేశంలో 1850 నుంచి బాలల కోసం నిర్దేశించిన చట్టాలు అమలులో ఉన్నాయి. నేరం జరిగే నాటికి నిందితుడికి 18 ఏళ్లలోపు వయసు ఉంటే జువెనైల్ చట్టం ప్రకారం మూడేళ్లకు మించి శిక్షవిధించే అవకాశంలేదు. దేశ వ్యాప్తంగా 18 ఏళ్లలోపు బాలలు సుమారు 47 కోట్ల మంది ఉన్నారు. జాతీయ నేర గణాంక సంస్థ (ఎన్‌సిఆర్‌బి) లెక్కల ప్రకారం 2020లో 35,352 మంది బాలలను వివిధ నేరాల కింద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. 981 మందిపై హత్యాభియోగాలు నమోదయ్యాయి. శాంతిభద్రతలకు విఘాతం, అసాంఘిక కార్యకలాపాలు, ఇతర నేరాల కింద మైనర్లపై దాదాపు 400 కేసులు దాఖలయ్యాయి. 1,668 పోక్సో కేసుల్లో 1,885 మంది మైనర్లు నిందితులుగా నమోదయ్యారు. అత్యాచారం కేసుల్లో 1,383 మంది, మహిళల గౌరవానికి భంగకరమైన చర్యల కింద 1,154 మంది బాలలపై అభియోగాలు నమోదయ్యాయి. హత్యలు, అత్యాచారాలు, మహిళల గౌరవానికి భంగం కలిగించడం వంటి నేరాలకు సంబంధించి మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, చత్తీస్‌గఢ్, తెలంగాణ, హర్యానా, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లలో బాలలపై అధికంగా కేసులు నమోదయ్యాయి. నేరారోపణ ఎదుర్కొంటున్న ప్రతి బాలుడు ‘బాలనేరస్థుల పరిరక్షణ చట్టం’ ప్రకారం జువెనైల్ జస్టిస్ బోర్డు(జెజె) ముందు విచారణ ఎదుర్కోవలసి ఉంటుంది. నేరం చేసిన తేదీ నాటి వయసు ప్రామాణికం అవుతుంది. అరెస్టు చేసిన రోజునుంచి తుది తీర్పు వరకు జెజె బోర్డు విచారిస్తుంది. ఈ బోర్డులో మొదటి శ్రేణి జ్యుడిషియల్ న్యాయాధికారి, రాష్ట్ర ప్రభుత్వం నియమింపబడిన ఇద్దరు సామాజిక కార్యకర్తలు సభ్యులుగా ఉంటారు. ఈ సభ్యుల్లో ఒకరు మహిళ, మరొకరు చైల్డ్‌సైకాలజిస్ట్ ఉంటారు. విచారణ, తీర్పు, బెయిలుపై విడుదలయ్యే వరకూ బాలుడు ప్రభుత్వ సంక్షేమ అధికారుల పర్యవేక్షణలోని అబ్జర్వేషన్ హోమ్స్ లో ఉంచుతారు. నేరం రుజువైతే నిందితుడిని కారాగార శిక్ష బదులుగా జెజె బోర్డు సభ్యులు మందలించి విడుదల చేయడం లేదా మూడేళ్లపాటు సంస్కరణ గృహం(జువెనైల్ హోం)లో ఉంచుతారు. ఈ హోంలో చేరిన పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకొంటారు. వృత్తి విద్య, కౌన్సిలింగ్ వంటివి చేపడుతారు. కానీ, జువెనైల్ హోంలు జైళ్ల వాతావరణాన్ని తలపిస్తుండటంతో పిల్లలు ఇబ్బందిపడుతున్నారు. ఇరుకు గదుల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం, చదువు, ఆటపాటలు, ఆహారం విషయంలో సిబ్బంది శ్రద్ధ చూపడం లేదని ఆరోపణలున్నాయి. అందుకే పిల్లలు జువెనైల్ హోం నుంచి తప్పించుకుపోతున్న సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. సిబ్బంది నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే వరుస సంఘటనలు జరుగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మూడు నెలల్లో ముగియాల్సిన నేర విచారణ నెలల తరబడి కొనసాగుతుండటం, బెయిల్ వచ్చినా జామీనుఇచ్చేవారు లేకపోవడం తదితర కారణాలతో చాలా మంది పిల్లలు నెలల తరబడి హోమ్స్‌లో మగ్గుతున్నారు. బయటకు వెళ్లాలన్న తీవ్రమైన కోరికతో హోమ్స్‌లో ఉండలేక బాలురు అక్కడి నుంచి పారిపోయే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనికితోడు సిబ్బంది నిఘా వైఫల్యం కూడా తోడవుతోంది. హత్య, అత్యాచారం, దోపిడీ వంటి నేరాలకు పాల్పడుతున్న బాలల సంఖ్య పెరిగిపోతున్న దృష్ట్యా జెజె చట్టానికి సవరణలు తేవాలని సర్వోన్నత న్యాయస్థానం 2011లోనే అటార్నీ జనరల్‌ను కోరింది. నేరస్థుడిది పిన్నవయసు కాబట్టి తాను చేసిన పని ఎక్కడికి దారితీస్తుందో తెలియదనుకోవాలా, మనసు ఎదగలేదు కనుక అతడు చేసింది నేరం కాదని నిర్ధారించవచ్చునా, బాలనేరస్థుడి దృష్టిలో హతుడి ప్రాణాలకు విలువ లేదా అని ఓ హత్యకేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రశ్నించింది. 2012 డిసెంబరులో ఢిల్లీలో నిర్భయ అత్యాచార ఘటన జరిగాక జెజె చట్టాన్ని సవరించాలనే డిమాండ్లు ఎక్కువయ్యాయి. హత్యలు, అత్యాచారాల వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడే 1618 ఏళ్ల బాలలను పెద్దవారితో సమానంగా పరిగణించి శిక్షించాలన్న వాదన గట్టిగా వినిపించింది. భారతీయ బాల న్యాయ వ్యవస్థలో కీలక పాత్ర పోషించాల్సిన జువెనైల్ కేంద్రాలు గాడి తప్పుతున్నాయి. దేశవ్యాప్తంగా 817 జువెనైల్ హోమ్‌సు ఉండగా, తెలంగాణలో తొమ్మిదున్నాయి. వీటిలో చాలా వరకు బాల ఖైదీలతో కిక్కిరిసి వున్నాయి. జాతీయ నేరగణాంక సంస్థ లెక్కల ప్రకారం 2021లో దేశవ్యాప్తంగా 31,000 మంది బాలనేరస్తులుగా నమోదయ్యారు. వీరి సంఖ్య ఏటా 5% పెరుగుతున్నది. బాలనేరస్థులకు కనీస రక్షణ, భద్రతను జువెనైల్ హోమ్‌సులో కల్పించాలి. కానీ అధిక సంఖ్యలో ఉండటంతో పిల్లవాడికి వ్యక్తిగతమైన సంరక్షణ, శిక్షణ, పోషణ సాధ్యపడటం లేదు. పారిశుద్ధ్య సౌకర్యాలు, మానసిక ఉల్లాసంకోసం వినోదం, నాణ్యమైన విద్యా వనరులు కరువయ్యాయి. కొన్నిచోట్ల స్వచ్ఛమైన తాగునీరు, విద్యుత్ వంటివి లేవు. పిల్లల బాగోగులు చూసుకొని సంస్కరించాల్సిన సిబ్బందే వారిని మానసికంగా, శారీరకంగా వేధించిన సంఘటనలు అనేకం బయట పడుతున్నాయి. దీంతో చాలా మంది పిల్లలు ఇక్కడినుంచి పారిపోవడానికి ప్రయత్నిస్తున్నారు. గతంలో హైదరాబాద్‌లోని జువెనైల్ హోం నుంచి పారిపోయిన ఘటనలు ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు. ప్రతి జువెనైల్ హోం చట్టం నిర్దేశించిన ప్రమాణాలు, మార్గదర్శకాలకు కట్టుబడి పనిచేసేలా స్వతంత్ర సంస్థలతో నిరంతరం తనిఖీలు చేయించాలి. స్వచ్ఛంద, పౌర సమాజ సంస్థల భాగస్వామ్యంతో బాలల సంస్కరణ కేంద్రాలకు అవసరమైన వనరులను అందించాలి. మెరుగైన వాతావరణంలో విద్యాబుద్ధులు నేర్పించి, వారికి అవసరమైన నైపుణ్యాలను అందించి మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఇవి పనిచేయాలి.

## సముద్ర స్నానానికి వెళ్లి ముగ్గురు మృతి

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి డోలబాల వీరాంజనేయ స్వామి,ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి










ప్రకాశం :- సంక్రాంతి సంబరాల అనంతరం సముద్ర స్నానానికి వెళ్లి ముగ్గురు మృతి చెందిన ఘటన సింగరాయకొండ మండలం పాకల బీచ్ వద్ద గురువారం చోటు చేసుకుంది. మృతుల్లో ఇద్దరు మహిళలు,ఒక యువకుడు ఉన్నారు. పోలీసుల తెలిపిన మృతుల వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం, తిమ్మపాలెం పంచాయితీ లోని శివన్నపాలెం గ్రామానికి చెందిన నోసిన జెస్సిక(15), నోసిన మాధవ(25 ), నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం కొల్లగుంట గ్రామానికి చెందిన కొండాబత్తిన యామిని(16) తదితరులు గుర్తించడం జరిగింది. మొత్తం 5 మంది గురువారం ఉదయం సముద్ర స్నానం కోసం సింగరాయ కొండ సమీపం లోని పాకల బీచ్ వద్దకు వెళ్లారు. ఒక్కసారిగా పెద్ద అలలు రావడంతో మొత్తం ఐదు మందిలో ఒకరిని స్థానిక జాలర్లు రక్షించగా, మిగిలిన నలుగురు గల్లంతు అయ్యారు. ఇందులో ముగ్గురు ఆ అలల తాకిడికి తట్టుకోలేక మృత్యువాతకు గురయ్యారు. గల్లంతయిన మరొకరి ఆచూకీ ఇంకా తెలియరా లేదు. సముద్రపు అలల ధాటికి గల్లంతయిన మరొకరి కోసం మెరైన్ పోలీసులు స్థానిక జాలర్ల సహకారంతో వెతుకులాట ముమ్మరం చేశారు. మృతులు ముగ్గురు కూడా రక్త సంభంధికులని తెలుస్తోంది. తమ గ్రామానికి చెందిన ఇద్దరు యువతులు సముద్రపు స్నానానికి వెళ్లి మృత్యువాత పడ్డారని తెలుసుకున్న కుటుంబ సభ్యులు,బంధు మిత్రులతో రోదనలతో శివన్న పాలెం గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మూడు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సింగరాయకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. జరిగిన సంఘటన పట్ల పలువురు నాయకులు వెంటనే స్పందించారు. సుఖ, సంతోషాల మధ్య మూడు రోజుల పాటు సంక్రాంతి సంబరాలను ఘనంగా జరుపుకున్న ఆ ముగ్గురు ముక్కనుమ రోజున మృత్యువాత కు గురికావడం పట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎం.పి.మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి. నాగేశ్వర రావు, రాష్ట్ర మెరైన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల. సత్యన్నారాయణ (సత్య), రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని. బాలాజీ తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

## శ్రీశైల దేవస్థానంలో పారిశుద్ధ్య స్వచ్ఛసేవా కార్యక్రమం

శ్రీశైలం స్వచ్ఛ శ్రీశైలం నిర్వహణలో భాగంగా గురువారం క్షేత్ర పరిధిలో పారిశుద్ధ్య స్వచ్ఛసేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ నెల 8వ తేదీ కూడా ఈ కార్యక్రమము నిర్వహించబడింది కాగా ఈ రోజు కార్యక్రమానికి ముందుగా గంగాధర మండపం నుంచి నందిగుడి వరకు అవగాహన ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఎం. రమణమ్మ, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, పలువురు సహాయకార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు పాల్గొన్నారు. కాగా పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం శాఖాధిపతులను, విభాగాల పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించడం జరిగింది. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో పలు ప్రధాన రహదారులు ఆలయమాడవీధులు, గంగాధరమండపం నుంచి తూర్పువైపున నందిగుడి వరకు గల ప్రదేశం, దక్షిణం వైపున అలంకారేశ్వరాలయం గల ప్రదేశం, దర్శన క్యూకాంప్లెక్సు, విరాళాల సేకరణ కేంద్ర ప్రాంగణం మరియు పరిసరాలు, అన్నప్రసాద వితరణ భవన పరిసరాలు, సి.ఆర్.ఓ కార్యాలయ పరిసరాలు, దేవస్థానం వైద్యశాల పరిసరాలు, గంగాగౌరీసదన్ పరిసరాలు, మల్లికార్జునసదన్ పరిసరాలు, గణేశసదన్ పరిసరాలు, టూరిస్ట్ బస్టాండ్ పరిసరాలు, సెంట్రల్ పార్కింగ్ ప్రదేశం, మల్లమ్మ కన్నీరు పరిసరాలు, పంచమఠాల పరిసరాలు, ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిసరాలు, సర్వతోభద్రవన పరిసరాలు, కల్యాణకట్ట పరిసరాలు, పాతాళగంగ పాతమెట్ల మార్గం, ఆర్టీసి బస్టాండు, సిద్ధిరామప్ప వాణిజ్య సముదాయం, పాతాళగంగమెట్లమార్గం, పాతాళగంగ స్నానఘట్టాలు, భ్రమరాంబా అతిథిగృహ పరిసరాలు, సాక్షిగణపతి ఆలయ పరిసరాలు, హాటకేశ్వరాలయ పరిసరాలు, ఫాలధార -పంచధార, శిఖరేశ్వర ఆలయ పరిసరాలు మొదలైన 66 చోట్ల పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో దేవస్థానం సిబ్బందితో పాటు పలువురు శివసేవకులు కూడా పాల్గొన్నారు.

# అలనాటి మేటి నటి శాంతకుమారి

తెలుగు చిత్ర పరిశ్రమ ఆప్యాయంగా 'అమ్మ' అని పిలుచుకునే నటి శాంతకుమారి అత్యంత పాత తరానికి, తొలి టాకీ చిత్రాల కాలానికి చెందిన సినీ నటి. తెలుగు సినిమా పరిశ్రమలో అలనాటి మేటి కథా నాయకులైన నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎం.జి. రామచంద్రన్, శివాజీ గణేశన్ లతో పలు చిత్రాలలో నటించారు. 250 చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించారు. తాను హీరోయిన్‌గా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమాలనే మళ్లీ తీసినపుడు తల్లి పాత్రల్లో నటించిన అరుదైన రికార్డు శాంతకుమారి సొంతం.

ఎన్‌టి రామారావు నిర్మించి, దర్శకత్వం వహించిన తల్లా పెళ్ళామా చిత్రంలో ఆమె అమ్మమ్మ పాత్ర పోషించారు. ఆమె పేరొందిన దర్శకుడు పి.పుల్లయ్య సతీమణి. 1936లో 'శశిరేఖా పరిణయం' సినిమాతో నటజీవితం ప్రారంభించి వందకు పైగా సినిమాల్లో నటించారు. శాంతకుమారి అసలు పేరు వెల్లాల సుబ్బమ్మ. సుబ్బమ్మ వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు లో మే 17, 1920 సంవత్సరంలో జన్మించారు. తండ్రి వెల్లాల శ్రీనివాసరావుకు కళలు అంటే ఎంతో ఇష్టం. అందుకనే కూతురైన సుబ్బమ్మను మద్రాసులో ఉన్న ప్రొ.పి. సాంబమూర్తి వద్దకు కర్ణాటక సంగీతం, వయొలిన్ నేర్చు కోవటానికి దరఖాస్తు చేయించారు. డి.కె.పట్టమ్మాళ్... సుబ్బమ్మకు సహాధ్యాయిని. పదమూడేళ్ళ వయసులోనే సుబ్బమ్మ కర్ణాటక సంగీతంలో ఉత్తీర్ణురాలయ్యింది. పదిహేనేళ్ల వయసులో వయొలిన్ లో ఉత్తీర్ణురాలైనారు. తరువాత గురువుతో కలసి దక్షిణ భారతదేశం అంతా ఎన్నో కచేరీలు చేశారు. పదహారేళ్ళ వయసులోనే విద్యోదయా స్కూలులో పిల్లలకు సంగీతం నేర్పించే వారు. పదహారేళ్ళ వయసులో ఆలిండియా రేడియో కళాకారిణి. ఆకాశవాణి కోసం సంగీత దర్శకుడు సాలూరు రాజేశ్వర రావుతో కలిసి పాడారు. సుబ్బమ్మ కచేరి చూసిన దర్శక – నిర్మాత పి.వి.దాసు (పినపాల వెంకట దాసు) మాయా బజార్/శశిరేఖ పరిణయం (1936) సినిమాలో శశిరేఖ పాత్రను ఇచ్చారు. కానీ సుబ్బమ్మ సినిమాలలో నటించటానికి ఆమె బామ్మ నిరాకరించడంతో, పి.వి.దాసు, అయన మేకప్ మన్ మంగయ్య ఒప్పించడానికి ఎంతో ప్రయత్నించారు. సుబ్బమ్మను శశిరేఖ వేషంలో చూసిన ఆమె బామ్మ చివరకు ఆమె సినిమాలో నటించడానికి ఒప్పుకొన్నారు. దాసు, సుబ్బమ్మ కొంచెం పాతగా ఉందని పేరును శాంతకుమారిగా మార్చారు. శాంతకుమారిగా మారిన నట – గాయక సంచలనం తరువాత సినిమా సారంగధర (1937)లో చిత్రాంగి అనే దుష్టపాత్రను ఎంతో ఉత్సాహ భరితంగా పోషించారు. చిత్ర దర్శకుడైన పి.పుల్లయ్యను ఇష్టపడి పెళ్ళి చేసుకొన్నారు. పెళ్ళి చేసుకొన్న తరువాతకూడ ఆమె నట జీవితం సాఫీగా కొన సాగింది. శాంతకుమారి పి.పుల్లయ్య దంపతులకు రాధ, పద్మ అనే ఇద్దరు కుమార్తెలు కలిగారు. పుల్లయ్య, శాంతకుమారి 1979 లో ముత్తైదువా అనే ఏకైక చిత్రంలో భార్య మరియు భర్తగా నటించారు. శాంత కుమారి సినిమా జీవితం ప్రారంభ దశలో అన్నీ పురాణాలు ఇతివృత్తంగా ఉన్న సినిమాలలోనే నటించారు. యశోదగా కూడా నటించిన ఆమె కృష్ణుని ముద్దుచేస్తూ "చిరు చిరు నగవులు చిందే తండ్రి" అనే మధురమైన పాటను అద్భుతంగా పాడారు. శాంతకుమారికి మెదటి సాంఘిక చిత్రం ధర్మపత్ని. ఈ చిత్రంలో భానుమతి, శాంత కుమారి, రాళ్ల బండి కుటుంబరావు, పెద్దాపురం రాజు, బేబీ లక్ష్మి, ఆరణి సత్యనారాయణ మొదలైన వారు నటించారు. హను మంత రావు అనే నటుడు హీరో పాత్ర ధారి. అందులో అక్కినేని నాగేశ్వరరావు పలువురు విద్యార్థులతో కలిసి, విద్యార్థిగా నటించారు. అక్కినేనికి శాంతకుమారికీ మధ్య ఎంతో ఆత్మీయమైన అనుబంధం ఉండేది. అక్కినేనిని ఆమె అప్యాయంగా చిన్న తమ్ముడిని పిలచినట్లు "అబ్బి" అనే వారు.

మాయలోకం సినిమాలో అక్కినేనికి ప్రక్క కథానాయికగా నటించిన శాంతకుమారి, జయభేరి సినిమాలో వదినగా నటించారు, అర్థాంగి సినిమాలోనైతే సవతి తల్లిగా నటించారు. ఎన్.టీ.ఆర్ కు కూడా తల్లా పెళ్ళామా సినిమాలో బామ్మగా నటించారు. తెలుగు సినీ పరిశ్రమలో అగ్రతారలైన ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, తమిళ సినీ ప్రముఖులు శివాజీ గణేశన్, జెమినీ గణేశన్ తదితరులకు చాలా చిత్రాల్లో శాంతకుమారి తల్లిగా నటించారు. పద్మశ్రీ పిక్చర్స్, రాగిణి పిక్చర్స్ పేరుతో సొంతంగా ఇరవైకి పైగా సినిమాలను నిర్మించారు. తాను హీరోయిన్‌గా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమాలనే మళ్లీ తీసినపుడు తల్లి పాత్రల్లో నటించిన అరుదైన రికార్డు శాంతకుమారి సొంతం. తమ కుమార్తె పద్మ పేరు మీద పద్మశ్రీ పిక్చర్స్ పేరును వారి కొన్ని సినిమాలకు ఉపయోగించారు.

జయభేరి (1959), శ్రీ వెంకటేశ్వర మహాత్యం (1960), మరియు ప్రేమించి చుడు (1965) వంటి చిత్రాలతో విజయం సాధించారు. శంకరు (1950), అర్ధంగి (1955), శ్రీ వెంకటేశ్వర మహాత్యం (1960), శాంతి నివాసం (1960), రాముడు భీముడు (1964) సహా తన భర్త నిర్మించిన చాలా సినిమాల్లో సంతకుమారి నటించారు. పద్మశ్రీ మరియు రాగిణి బ్యానర్‌లలో వారు 22 సినిమాలు చేశారు. ఆమె సుమారు 250 చిత్రాలలో నటించారు. కృష్ణ ప్రేమ, రేచుక్క, అర్థంగి 'జయభేరి, ప్రేమ్‌నగర్' ఆమెకు పేరు తెచ్చిన సినిమాలు. సినిమాలలో నటించడం మానేసిన తరువాత ఆమె మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడే పాటలను వ్రాసి, స్వరపరిచే వారు. మాయాబజార్ లేదా శశిరేఖా పరిణయం (1936), సారంగధర (1937), రుక్మిణీ కల్యాణం (1937), భక్త జయదేవ (1938), శ్రీ వేంకటేశ్వర మహత్యం (1939), ధర్మపత్ని (1941), పార్వతీ కల్యాణం (1941), కృష్ణప్రేమ (1943) (రాధ పాత్ర), మాయా లోకం (1945), గుణసుందరి కథ (1949) (గుణసుందరి దేవి దుష్ట బుద్ధిగల అక్కగా), షావుకారు (1950), ధర్మదేవత (1952) (కాత్యాయిని పాత్ర), అర్ధాంగి (1955), సారంగధర (1957), జయభేరి (1959) (అన్నపూర్ణ పాత్ర), శ్రీ వెంకటేశ్వర మహత్యం (1960) (వకుళ పాత్ర), సిరి సంపదలు (1962), ప్రేమించి చూడు (1965), ప్రాణమిత్రులు (1967), బంగారు పిచ్చుక (1968), అక్కాచెల్లెలు (1970) (జడ్జి రామచంద్రరావు తల్లి), ప్రేమనగర్ (1971), కొడుకు కోడలు (1972), సోగ్గాడు (1975), అందరూ బాగుండాలి (1976) తదితర చిత్రాలలో నటించారు. 1999వ సంవత్సరానికి గాను ఆమె 'రఘుపతి వెంకయ్య అవార్డు'ను అందుకున్నారు. ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా సినీ కళాకారులకు ఇచ్చే 'కళా నీరాజన' పురస్కారాన్ని కూడా ఆమె పొందారు. తెలుగు వెండి తెర బామ్మ 86 సంవత్సరాల వయస్సులో, సుదీర్ఘ అనారోగ్యంతో జనవరి 17, 2006 న స్వగృహంలో మృతి చెందారు.

# కాకలుతీరిన కమ్యూనిస్టు యోధుడు

భారత రాజకీయ రంగంలో అగ్రశేణి నాయకుల్లో ఒకరైన జ్యోతిబసు భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సి స్టు) తొలితరం నాయకులు, మొదటి పోలిట్ బ్యూరో సభ్యులు. 23 సంవత్సరాలు వరసగా ఒకే రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ పాలనా అనుభవ శాలి. ప్రధాని కావడానికి అవకాశం వచ్చినా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ ఆదేశానుసారం దూరంగా నిలిచి క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన నిబద్ధత కలిగిన ఆదర్శ నేత ఆయన. సీపీఎం కురువృద్ధుడు జ్యోతిబసు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 23 సంవత్సరాల పాటు విరామం లేకుండా ముఖ్యమంత్రిగా సేవలం దించి చరిత్ర సృష్టించారు. పశ్చిమ బెంగాల్‌లో రైతాంగ కార్మికులను సమీకరించి రైతాంగ ఉద్యమాల్లో, పీడిత ప్రజల ఉద్యమాల్లో జ్యోతి బసుది పాత్ర మరువ లేనిది. దేశంలో గ్రామ పంచాయతీ వ్యవస్థ ను బలోపేతం చేసి భూ సంస్కర ణలు అమలు చేసి కౌలుదారు లకు, కార్మికులకు రక్షణ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంగా బెంగాల్‌ను తీర్చిదిద్దిన పాలనా సంస్కరణ వాది జ్యోతిబసు. 1914 జూలై 8న కోల్‌కత్తాలో బెంగాలీ మధ్యతరగతి కుటుంబం లో జ్యోతి బసు...నిశికాంత్ బసు, హేమలతా బసు దంపతులకు జన్మించారు. స్థానికంగా కలకత్తా (నేటి కోల్‌కత) లోనే జ్యోతి విద్యా భ్యాసం చేశారు. ప్రెసిడెన్సీ కళా శాలలో బసు తన డిగ్రీ పూర్తి చేశారు. ఉన్నత చదువుల కోసం 1935 లో ఇంగ్లాండు వెళ్ళారు. ఇంగ్లాండులో న్యాయ శాస్త్రంలో విద్యనభ్యసించే సమయంలో గ్రేట్ బ్రిటన్ కమ్యూ నిస్టు పార్టీ వైపు ఆకర్షితులై, రాజకీయాలపై ఆసక్తి పెంచు కున్నారు. 1938లో జవ హర్ లాల్ నెహ్రూ లండన్ పర్యటన సమయంలో సదస్సు నిర్వహణ బాధ్యతను జ్యోతి బసు తీసు కున్నారు సుభాష్ చంద్రబోస్ పర్యటన సమయంలో కూడా జ్యోతి బసు ఏర్పాట్లు చేసారు. 1940లో న్యాయశాస్త్ర విద్య పూర్తి చేసుకొని మిడిల్ టెంపుల్ వద్ద బారిస్టర్‌గా అర్హత సాధించి, అదే సంవత్సరంలో భారత దేశానికి తిరిగి వచ్చారు. 1944లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాలలో పాలు పంచుకొని ఆ తరువాత యూని యన్ ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1946లో తొలిసారిగా బెంగాల్ శాసనసభకు ఎన్నికయ్యారు. బి.సి. రాయ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో శాసనసభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 1967లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపో వడంతో అజయ్ ముఖోపాధ్యాయ నేతృత్వంలోని ప్రభుత్వంలో 1967 నుండి 1969 వరకు పశ్చిమ బెంగా ల్ ఉప ముఖ్య మంత్రిగా వ్యవహ రించారు. 1972 లో రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయగా, జ్యోతి బసు కూడా తన శాసనసభ స్థానంలో ఓటమి పాలైనారు. తర్వాత 1977 జూన్ 21 నుండి 2000 నవంబరు 6 వరకు నిరాటంకంగా జ్యోతి బసు వరుసగా 5 సార్లు ముఖ్య మంత్రిగా పని చేశారు. తద్వారా దేశంలో ఒక రాష్ట్రానికి అత్యధిక కాలం పాటు ముఖ్య మంత్రిగా కొనసాగిన రికార్డును కూడా జ్యోతి బసు నెల కొల్పారు. సి.పి.ఐ (ఎం) పోలిట్ బ్యూరో నిర్ణయం వల్ల 1996లో దేశ ప్రధానమంత్రి అయ్యే అవకాశాన్ని వదులు కున్నారు. 2000లో ముఖ్య మంత్రి పదవి నుండి వైదొలిగిన జ్యోతి బసు జనవరి 17, 2010న 96 సంవత్సరాల వయస్సులో మరణించారు.

# సినీపరిశ్రమ ప్రజ్ఞాశాలి ఎల్‌వి ప్రసాద్

భారతీయ సినిమాకి నడకలు నేర్పిన సినీపరిశ్రమ ప్రజ్ఞాశాలి, తెలుగు సినిమాకు క్లాసిక్ అనదగ్గ సినిమాలు అందించిన దర్శకుడు ఆయన. సినీనిర్మాతగా, దర్శకుడుగా, నటుడుగా సినీ నిఘంటువులో తనకంటూ కొన్ని పేజిలు సృష్టించుకున్న ఉద్దండుడు. మొట్టమొదటి హిందీ టాకీ చిత్రం 'ఆలం అరా'తో పాటు తమిళ 'కాళిదాస్', తెలుగులో 'భక్త ప్రహ్లాద' వంటి మూడు భాషల్లో తెరకెక్కిన తొలి టాకీ సినిమాల్లో నటించిన ఘనత ఎల్ .వి ప్రసాద్ సొంతం. దర్శకుడిగా 1949లో వచ్చిన 'మన దేశం' సినిమాతో ఎన్టీఆర్‌ను, ఆయ నతో పాటు షావుకారు జానకి, సావిత్రి లాంటి గొప్ప నటులను వెండి తెరకు పరిచయం చేసిన ఘనత వహించిన గొప్ప వ్యక్తి ఆయన. ఇంతకీ ఆయన ఎవరో తెలుసా!? భారతీయ సినీ రంగానికి ఎనలేని సేవలందించి నందుకు గాను దాదా సాహేబ్ ఫాల్కే అవార్డును అందు కున్న ఎల్.వి.ప్రసాద్.ఎల్.వి.ప్రసాద్ గా ప్రసిద్ధి చెందిన అక్కినేని లక్ష్మీవరప్రసాద రావు తెలుగు సినీనిర్మాత, దర్శకుడు, నటుడు. ఎల్.వి. ప్రసాద్ చలన చిత్రరంగానికి ఎనలేని సేవ చేశారు. హిందీ, తమిళ, తెలుగు భాషలలో తొలి టాకీ చిత్రాలయిన ఆలం ఆరా, కాళిదాస్ మరియూ భక్త ప్రహ్లాద మూడింటిలోనూ ఆయన నటించారు. తెలుగు వారిలో ఆయన ఒక్కరే ఈ ఘనత సాధిం చారు. హిందీ, తమిళ, తెలుగు, కన్నడ వంటి పలు భారతీయ భాషలలో 50 చిత్రాల వరకు ఆయన దర్శకత్వం వహించటం గానీ, నిర్మించటంగానీ, నటించటం గానీ చేసారు. ఎల్.వి.ప్రసాద్ దర్శకత్వంలో పల్నాటి యుద్ధం','ద్రోహి','సంసారం', 'మిస్సమ్మ', 'అప్పు చేసి పప్పు కూడు' తదితర ఆణి ముత్యాల లాంటి సినిమాలు అందించారు. ఆయన జనవరి 17,1908 లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఏలూరు తాలూకాలోని సోమవరప్పాడు గ్రామంలో అక్కినేని శ్రీరాములు, బసవమ్మ దంపతుల రెండవ సంతానముగా జన్మించారు. రైతు కుటుంబంలో పుట్టిన ప్రసాద్ గారా బంగా పెరిగారు. చురుకైన వారే అయినా చదువులో ఎప్పుడూ శ్రద్ధ చూపలేదు. ఉరూరా తిరిగే నాటకా ల కంపెనీలు, డాన్సు ట్రూపుల డప్పుల చప్పుల్లు ప్రసాద్ ను ఆకర్షించేవి. పాత అరిగి పోయిన సినిమా రీళ్ళను ప్రదర్శించే గుడా రపు ప్రదర్శన శాలల్లో ప్రసాద్ తర చూ వాటిని ఆసక్తిగా చూసేవారు. స్థానిక నాటకాల్లో తరచుగా చిన్న చిన్న వేషాలు వేసేవాతు. ఇదే ఆసక్తి పెద్దయ్యాక కదిలే బొమ్మలు, నటన పై ఆసక్తిని పెంచి సినిమా రంగంలో ప్రవేశించ డానికి పునాదులు వేసింది. 1908 జనవరి 17న జన్మించిన ఎల్.వి.ప్రసాద్ వివాహం సౌందర్య మనోహరమ్మతో జరిగింది. ఒకరోజు ఆయన సినిమాల్లో నటించాలనే కోరికతో జేబులో 100రూ.లతో ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి ముంబయికి వెళ్లిన ఆయనకు ఎంతో కష్టపడగా చివరికి "ఆలం అరా" చిత్రంలో నటించే అవకాశం వచ్చింది. ఆ చిత్రందేశంలోనే తొలి టాకీ సినిమా. అందులో ఎల్.వి. ప్రసాద్ ఓ పాత్ర చేశారు. ఈ చిత్రంలో నటించినందుకు గాను ఎల్.వి.ప్రసాద్‌కు నెలకు 30 రూపాయలను అంద జేశారు. ముంబై వీనస్ ఫిల్మ్ కంపెనీలో చిన్నచిన్న పనులు చేసే సహాయ కుడుగా జీవితాన్ని ప్రారంభించిన ప్రసాద్, శబ్ద చిత్రం "స్టార్ ఆఫ్ ది ఈస్ట్"లో చిన్న పాత్ర పోషించారు. ఆ తర్వాత హెచ్.ఎం.రెడ్డి దర్శ కత్వంలో రూపుదిద్దుకున్న తమిళ చిత్రం కాళిదాస, తెలుగు చిత్రం భక్త ప్రహ్లాదలో ఆయన నటించారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగిన ఎల్.వి.ప్రసాద్ 1950లో విడుదలైన విజయ పిక్చర్స్ వారి "షావుకారు" సినిమాకు "దర్శకత్వం" వహించి పేరు తెచ్చుకున్నారు. ఎన్టీ రామా రావు, జానకి నటిచిన ఈ చిత్రం ఘన విజయం సాధించింది. ప్రసాద్ ప్రొడక్షన్‌ను నెలకొల్పిన ఎల్.వి. ప్రసాద్ హిందీలో మిలన్, ఖిలోనా, ససురాల్, ఏక్ దూజే కె లియే వంటి సూపర్ హిట్ చిత్రాలను నిర్మించి ఎంతో పాపులారిటీ సంపాదించారు. 1931లో ఆలం ఆరా – మొదటి హిందీ టాకీ సినిమా, 1931లో కాళిదాస్ – మొదటి తమిళ టాకీ సినిమా, 1931లో భక్తప్రహ్లాద – మొదటి తెలుగు టాకీ సినిమా, 1933 లో సీతా స్వయంవర్ (హిందీ), 1940లో బోండాం పెళ్ళి (తెలుగు), 1940లో చదువుకున్న భార్య, 1982లో రాజా పార్వాయి (తమిళం), చిత్రాలలో ఆయన నటించారు.

మిస్సమ్మ (1955), గృహ ప్రవేశం (1947), పల్నాటి యుద్ధం (1947), ద్రోహి (1948), మన దేశం (1949), సంసారం (1950), షావు కారు (1950) చిత్రాలకు దర్శకత్వం వహించారు. జూన్ 22 1994లో ఈ లోకాన్ని వీడి వెళ్లినా, తన చిత్రాలతో ప్రేక్షకుల మదిలో కొలువై ఉన్నారు. వరల్డ్‌లోనే బెస్ట్ ఐ హాస్పిటల్‌గా ఎంతో పేరు తెచ్చుకున్న ఆయన నెలకొల్పిన 'ప్రసాద్ ఐ ఇన్ స్టిట్యూట్' దేశంలోనే అత్యున్నత నేత్ర చికిత్సాలయంగా పేరొందింది. ఆయన వారసులు దేశంలోనే అతి పెద్ద ఐమాక్స్ థియేటర్‌ను భాగ్య నగరంలో నిలిపారు. ఎల్వీ ప్రసాదు స్మారకార్థం భారత తపాలా శాఖ 2006 సెప్టెంబరు 5న ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదల చేసింది.

# టీడీపీ- జనసేన మధ్య విభేదాలు ఉన్నాయా




విజయవాడ, జనవరి 16 దేశంలో వన్ నేషన్ – వన్ ఎలక్షన్ గురించి చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆంధ్రా రాజకీయాలు ఊహించని టర్న్ తీసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఇంకా ఏడాది కూడా కాలేదు. అప్పుడే చీలిక వచ్చే ప్రమాదం ఉందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అందుకు కారణం గతంలో, తాజాగా పరిణామాలపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలేననే చర్చ జరుగుతోంది.

1.ఈనెల 8న తిరుపతిలో తొక్కిసలాట జరిగింది. ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈఘటనపై టీడీపీ చీఫ్, ముఖ్యమంత్రి చంద్రబాబు దూకుడు వైఖరిని ప్రదర్శించారు. గత వైసీపీ ప్రభుత్వం టోకెన్ వ్యవస్థను ప్రవేశపెట్టిందని ఆరోపించారు. తొక్కిసలాట జరగడానికి కారణం ఇదేనని వ్యాఖ్యానించారు. కానీ.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇందుకు విరుద్ధంగా స్పందించారు. ఈ విషాదానికి కారణమైన వారు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

2.ఈ ఘటనపై ఆరాతీసిన ప్రభుత్వం.. అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఘటన జరిగినప్పుడు పర్యవేక్షించిన డీఎస్పీ రమణ కుమార్, టీటీడీ శ్రీ వెంకటేశ్వర గోసంరక్షణశాల డైరెక్టర్ కె.హరనాథ్ రెడ్డి ఇద్దరినీ సస్పెండ్ చేసింది. ఆ తర్వాత కూడా మరికొందరు అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఇక్కడితో వివాదం ముగిసిందని అంతా అనుకున్నారు.

3.గతేడాది సెప్టెంబర్‌లో తిరుపతి లడ్డూ వివాదం జరిగింది, ఈ వివాదంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వును 'స్వచ్ఛమైన' నెయ్యితో కలపడానికి అనుమతించారని టీడీపీ, జనసేన ఆరోపించాయి. కచ్చితమైన ఆధారాలు లేనప్పటికీ.. పవన్ కళ్యాణ్ కాషాయ వస్త్రాలు ధరించి 11 రోజుల దీక్ష చేశారు. సనాతన ధర్మాన్ని అణగదొక్కడానికి జగన్, నకిలీ లౌకిక శక్తులు కుట్ర పన్నాయని ఆరోపించారు.

4. తాజాగా తన సొంత నియోజకవర్గం పిఠాపురంలో జరిగిన ఒక కార్యక్రమంలో కళ్యాణ్ మాట్లాడుతూ.. తొక్కిసలాట ఘటనకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే.. దేవాదాయ శాఖ మంత్రి, ముఖ్యమంత్రి సహా వేరే ఇతర టీడీపీ నాయకుల నుండి ఇలాంటి డిమాండ్లు రాలేదు.

5.కళ్యాణ్ డిమాండ్ గురించి అడిగినప్పుడు.. టీటీడీ ఛైర్మన్.. క్షమాపణ చెప్పడం వల్ల చనిపోయినవారు తిరిగి రారు. తాము బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటాము.. ఎవరో క్షమాపణ కోరారని తాను క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అసలు వివాదం ఇక్కడే మొదలైంది.

6.బీఆర్ నాయుడు క్షమాపణ చెప్పడానికి నిరాకరించడంతో.. జనసేన, బీజేపీ, సంఘ్ పరివార్ – టీడీపీ మద్దతుదారుల మధ్య సోషల్ మీడియా యుద్ధం మొదలైంది. ఇది పెద్ద వివాదంగా మారకముందే.. టీడీపీ జాగ్రత్త పడింది. పవన్ డిమాండ్ చేసిన రెండు రోజుల తర్వాత.. బీఆర్ నాయుడు క్షమాపణలు చెప్పారు. ఆయన గతంలో ధిక్కార వైఖరిని ప్రదర్శించినప్పటికీ.. ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలు రావడంతో క్షమాపణలు చెప్పారని ప్రచారం జరుగుతోంది.

7.ఈ మొత్తం ఎపిసోడ్‌లో పవన్ కళ్యాణ్ రాజకీయ విజేత అనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ ఘటనకు సంబంధించి నిందను పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీపై విజయవంతంగా మోపారనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

8.పవన్ కళ్యాణ్ ఇలాంటి వ్యూహాన్ని అనుసరించడం ఇదే మొదటిసారి కాదు. గతంలో మహిళలపై పెరుగుతున్న నేరాలపై స్పందిస్తూ.. డీజీపీ, హోంమంత్రిని విమర్శించారు. బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత హోంమంత్రి తన విధులను సమర్థవంతంగా నిర్వహించలేకపోతే.. తాను హోం మంత్రిత్వ శాఖను చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు.

9.సానుకూల పరిణామాలను పవన్ తన ఖాతాలో వేసుకుంటూ.. లోపాలను సమర్థవంతంగా టీడీపీ ఖాతాలోకి నెట్టేస్తున్నారనే రాజకీయ అభిప్రాయాయలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే సమయంలో.. సనాతన ధర్మ రక్షకుడిగా పవన్ తనకు తాను ప్రొజెక్ట్ చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో అటు బీజేపీ, ఇటు సంఘ్ పరివార్ పవన్‌కు సపోర్ట్‌గా నిలుస్తున్నాయనే అభిప్రాయాలు ఉన్నాయి.

10.తాజా పరిణామాలతో తెలుగుదేశం పార్టీలో ఆందోళన మొదలైందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో హిందూ ఓట్ల ఏకీకరకణ, పవన్ కళ్యాణ్, బీజేపీ ప్రభావం పెరగడం ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ పరిణామాలు భవిష్యత్తులో లోకేష్‌కు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో.. ఓ ప్రముఖ మీడియాలో 'ఉప ముఖ్యమంత్రి' సాంకేతికంగా రాజ్యాంగబద్ధమైన పదవి కాదని, కళ్యాణ్ మంత్రివర్గంలోని ఇతర మంత్రుల మాదిరిగానే ఉంటారనే కథనం వచ్చింది. దీనిపైనా జనసైనికులు గుర్రుగా ఉన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో జనసేన వర్సెస్ టీడీపీ ఫైట్ జరుగుతుంటే.. జనసేనకు బీజేపీ, సంఘ్ పరివార్ మద్దతు ఇస్తున్నాయి. ఇందుకే కూటమిలో చీలిక వచ్చిందనే ప్రచారం జరుగుతోంది.

# భారీగా మద్యం అమ్మకాలు?.

భీమవరం, జనవరి 16 రాష్ట్రంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్న వేళ కోడి పందేలు, పేకాట, గుండాట వంటి జూద క్రీడల్లో కోట్లు చేతులు మారుతున్నాయి. డబ్బులు వచ్చిన వారు ఆనందంతో ఇళ్లకు వెళుతున్నారు. డబ్బులు పోయినవారు దుఃఖంతో ఇంటికి వెళ్తున్నారు. భోగి రోజున ప్రారంభమైన కోడి పందేలు, పేకాట, గుండాట రాత్రి పగలు తేడా లేకుండా నిరాటంకంగా కొనసాగుతోన్నాయి. అక్కడే భోజనం, మందు, నీళ్లు, ఇతర తినిబండరాళ్లు స్టాల్స్ పెట్టి అమ్మడంతో పందె రాయుళ్లు, జూద క్రీడలు ఆడేవారు అక్కడ నుంచి వెళ్లటం లేదు.ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం లాటరీ పద్ధతిలో మద్యం షాపులను కేటాయించింది. దీంతో రాష్ట్రంలోని విచ్చల విడిగా బెల్ట్‌షాప్‌లు పుట్టుకొచ్చాయి. ఈ సంక్రాంతి వేళ కొత్తగా సంతలో స్టాల్స్ మాదిగా మద్యం స్టాల్స్ వచ్చాయి. కోడి పందేలు జరుగుతున్న ప్రాంతాల్లో స్టాల్స్ పెట్టి మరి అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్నారు. దీంతో రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతోంది. స్టాల్స్ పెట్టి మద్యం అమ్మేవారికి స్థానిక అధికార పార్టీ నేతలు అండదండలు ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. పైగా కోడి పందేల బరుల నిర్వహకులు కూడా వీరికి మద్దతుగా నిలవడంతో ఎవరు ఏమీ అనడం లేదు. ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా వారి జోలికి పోవటం లేదన్న వార్తలు వినిపిస్తున్నాయి.కోడి పందేల బరుల వద్ద భారీగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని దేవిపట్నం మండలంలోని ఎం.రావిలంక గ్రామ శివార్లలో మామిడ తోట వద్ద జోరుగా కోడి పందేలు, నంబర్ గుండాట జరుగుతోంది. అక్కడ కోడి పందేలు ప్రాంగణంలో విచ్చల విడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. వాటర్ బాటిల్స్, కూల్ డ్రింక్స్ తరహాలోనే మద్యం సీసాలు పెట్టి అమ్మకాలు నిర్వహిస్తున్నారు. బహిరంగంగా మద్యం అమ్మే వారిలో మహిళలు కూడా ఉన్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి.ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఒక్క భోగి రోజే అధికారిక లెక్కల ప్రకారం రూ.28.40 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ఇంకా సంక్రాంతి, కనుమ రోజుల లెక్కలు చూస్తే? మరింత పెరుగుతుంది. కాకినాడ జిల్లాలో రూ.11.25 కోట్లు, కోనసీమ జిల్లాలో రూ.7 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో రూ.10.15 కోట్ల మద్యాన్ని ఆయా జిల్లాల్లోని ఉన్న దుకాణాలు కొనుగోలు చేశాయి.గతేడాది భోగి రోజు రూ.12.60 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అంటే గతేడాది కంటే ఈసారి రూ.15.80 కోట్లు అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఇదంతా డిస్టలరీల స్టోర్లు విక్రయించిన లెక్కల ప్రకారమే. అయితే అక్రమంగా మద్యం ఏరులై పారడంతో ఈ లెక్క మారుతుంది. మద్యం ఒక్కటే కాదు సారా కూడా పెద్ద ఎత్తున అమ్మకాలు జరిగాయి?!

# చిరంజీవిపై కమలం గురి...




విజయవాడ, జనవరి 16, మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యంపార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసిన తర్వాత ఆ పార్టీ నాయకుడిగా మారారు. కానీ చివరికి రాజకీయాలపై అసంతృప్తితో వైదొలిగారు . తన రాజ్యసభ సభ్యత్వం ఇంకా రెండేళ్లు ఉన్నప్పటికీ ఆయన సభాసమావేశాలకు కూడా హాజరు కాలేదు. తాను ప్రత్యక్ష రాజకీయాలకు దూరమని ప్రకటించారు. సోదరుడు పవన్ కల్యాణ్‌కు మద్దతు పలికారు.అయితే చిరంజీవిపై బీజేపీ ప్రత్యేకమైన ఆసక్తిని చూపిస్తోంది. ప్రత్యేక ప్రాధాన్యత ను ఇచ్చి ఆయనను రాజకీయాల్లోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తోంది.గతంలో పలు మార్లు ప్రధాని మోదీ పాల్గొనే పర్యటనల్లో ఆయనకు అవకాశం కల్పించారు. అదే సమయంలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ .. చిరంజీవితో ప్రత్యేక అనుబంధం కొనసాగిస్తున్నారు. గోవాలో ఓ సారి అవార్డు ప్రకటన సందర్భంగా.. మళ్లీ రాజకీయాల్లోకి వస్తారా అని అనురాగ్ ఠాకూర్ అడిగారు కూడా . అయితే చిరంజీవి మాత్రం నిర్మోహమాటంగా...తాను మళ్లీ ప్రత్యక్షరాజకీయాల్లోకి వచ్చేది లేదని స్పష్టం చేశారు. మధ్యలో వైసీపీ కూడా కూడా ఆయనకు రాజ్యసభ సీటు ఆఫర్ చేసిందని ప్రచారం జరిగింది.దాన్ని చిరంజీవి కూడా ఖండించారు. తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానని చెప్పారు. అయినా బీజేపీ మాత్రం ఆయనను ఆకర్షించడానికి అదే ప్రయత్నాలు చేస్తోంది. తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీ నివాసంలో జరిగిన సంక్రాంతి సంబరాలకు.. చిరంజీవిని అతిథిగా ఆహ్వానించారు. ప్రత్యేకంగా ఆయననే ఆహ్వానించడం వెనుక ప్రత్యేకమైన సమీకరణాలు లేవని అనుకోలేమని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. ఎందుకంటే బీజేపీ ఎం చేసినా పూర్తి స్థాయిలో రాజకీయ కోణంలోనే చేస్తుంది.ఇటీవల చిరంజీవికి రాష్ట్రపతి కోటాలో రాజ్యసభ సీటు వస్తుందన్న ప్రచారం జరిగింది. రాష్ట్రపతి కోటాలో ఆయనకు రాజ్యసభ సీటు ఇవ్వడానికి.. రాజకీయ పార్టీల్లో చేరాల్సిన అవసరం లేదు. బీజేపీలో చేరాల్సిన అవసరం లేదు. రాష్ట్రపతి వివిధ రంగాల్లోని నిపుణులను రాజ్యసభకు నామినేట్ చేసే కోటా అది. అయితే కేంద్రం సిఫారసు మేరకే నామినేట్ చేస్తారు. గతంలో కాంగ్రెస్ తరపున రాజ్యసభకు ఎన్నికైనప్పటికీ చిరంజీవిపై బీజేపీ ప్రత్యేక అభిమానం చూపిస్తున్నందున కళాకారుని కోటాలో ఆయనకు చాన్స్ ఇవ్వొచ్చని చెబుతున్నారు. అయితే దీనికి చిరంజీవి అంగీకరిస్తారా లేదా అన్నది కూడా కీలకమే. రాష్ట్రపతి కోటాలో రాజ్యసభ తీసుకుంటే.. ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నట్లుగా కాదు. బీజేపీకి అనుకూలంగా మాట్లాడాల్సిన పని లేదు.కానీ.. బీజేపీ సానుభూతిపరుడిగానే అందరూ చూస్తారు. పవన్ కల్యాణ్ ఇప్పటికే బీజేపీతో పొత్తులో ఉన్నందున అలా చూడటం పెద్ద విషయం కాదు. ఇప్పటికే ఆయనను బీజేపీకి దగ్గరగానే చాలా మంది భావిస్తున్నారు. అందుకే రాష్ట్రపతి కోటాలో బీజేపీ పదవి ఇస్తే తీసుకోవడంలో తప్పు లేదని ఎక్కువ మంది భావిస్తున్నారు.

# ఐదు నెలల నుంచి జీతాల్లేవ్

విశాఖపట్టణం, జనవరి 16,ప్రతిష్ఠాత్మక వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు.. పండగ పూట కూడా పస్తులే ఉంటున్నారు. ఐదు నెలలుగా స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వటం లేదు. దీంతో ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. జీతాలు లేకపోతే పండగ ఎలా చేసుకోవాలంటూ.. కార్మికులు ప్రశ్నిస్తున్నారు.వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో 9,460 మంది శాశ్వత అధికారులు, ఉద్యోగులు, 12 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల? ఉన్నారు. వీరికి గత కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వటం లేదు. సెప్టెంబర్‌లో 50 శాతం, అక్టోబర్ 25 శాతం, నవంబర్‌లో 25 శాతం, డిసెంబర్‌లో 35 శాతం మాత్రమే ఇచ్చారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు నాలుగైదు నెలల నుంచి పూర్తిస్థాయి జీతాలు ఇవ్వటం లేదు. హెఆర్ఏ, ఎల్‌టీసీ, ఎల్ఎల్‌టీసీ, దసరా, దీపావళి బోనస్‌ను పూర్తిగా ఆపేశారు. వేతన సవరణ జరగలేదు.కార్మికులను సాగనంపేందుకు యాజమాన్యం కుట్రకు తెరతీసింది. కార్మికులను సాగనంపేందుకు సిద్ధమైంది. వీఆర్ఎస్ పథకం అమలుకు ఆర్ఐఎన్ఎల్ నోటిఫికేషన్ ఇచ్చింది. ఆ నోటిఫికేషన్‌లో 45 ఏళ్ల వయసు, 15 ఏళ్ల సర్వీస్ పూర్తి అయిన వారు వీఆర్ఎస్ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. తద్వారా 2025 మార్చిలోపు వెయ్యి మందిని బయటకు పంపేందుకు యాజమాన్యం సిద్ధమైంది. గత ఐదేళ్ల నుంచి ప్రతి ఏడాది 1000 నుంచి 1,100 మంది ఉద్యోగులు రిటైర్ అవుతున్నారు. వారిస్థానంలో నియామకాలు జరగటం లేదని సీఐటీయూ నేత కేఎం శ్రీనివాస్ వివరించారు. జీతాల కోత విధింపు, ఉద్యోగులకు జీతాల కోత వంటి చర్యలతో కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు.మరోవైపు బలవంతగా వీఆర్ఎస్‌కు పంపిస్తున్నారు. ఇప్పటికి ఐదు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. పెండింగ్ జీతాలు చెల్లించాలని విశాఖ ఉక్కు కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. జీతాలు లేకపోతే పండగ ఎలా చేసుకోవాలంటూ కార్మికులు ప్రశ్నిస్తున్నారు. ఈ దౌర్భాగ్య పరిస్థితికి కేంద్రంలోని ఎన్‌డీఏ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలే కారణమని ఆరోపిస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ (రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్-ఆర్ఐఎన్ఎల్)ను ప్రైవేటీకరణ చేసేందుకు మొగ్గు చూపుతోంది. ఇప్పటికే కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలపడంతో చర్యలకు పూనుకుంటుంది. అందులో భాగంగానే స్టీల్‌ప్లాంట్‌లోని ఒక్కో భాగాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధపడింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లోని వంద శాతం పెట్టుబడుల ఉపసంహరణకు సంబంధించి ప్రకటన వెలువడిన తరువాత ఒక్కొక్క చర్యలు చేపట్టిందిఇప్పటికే దాదాపు 2,000 మంది ఉద్యోగులను ఛత్తీస్‌గఢ్‌లోని నాగర్‌నర్ స్టీల్‌ప్లాంట్‌కు పంపడానికి సిద్ధపడింది.

అలాగే 4,200 మంది స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్‌ను తొలగించేందుకు వారికి ఎంట్రీ, ఎగ్జిట్ పాస్‌లను ఇవ్వకుండా కుట్రలు చేసింది. కార్మికులు పోరాటంతో యాజమాన్యం వెనక్కి తగ్గింది. అలాగే బ్లాస్ ఫర్నేస్‌ను నిలిపివేసింది. ఆక్సిజన్ ప్లాంట్‌ను నిలిపివేసింది. మళ్లీ కార్మికుల ఆందోళనతో వెనక్కి తగ్గింది. ఇలాంటి కుట్రలతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిపై ప్రభావం చూపే విధంగా యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వం చర్యలకు పూనుకున్నాయి.తాజాగా స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఒక యూనిట్‌ను ప్రైవేట్ పరం చేసేందుకు రంగం సిద్ధం అయ్యింది. స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఫైర్ స్టేషన్ నడిపే బాధ్యతను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు నిర్ణయం తీసుకున్నారు.

ఇందుకు సంబంధించి వైజాగ్ స్టీల్ యాజమాన్యం ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ (ఈవోఐ)కు దరఖాస్తులు ఆహ్వానించింది. స్టీల్‌ప్లాంట్‌కు చెందిన ఆర్ఎంహెచ్‌పీ, సింటర్ ప్లాంట్, కోక్ ఓవెన్స్, స్టీల్‌మెల్ట్ షాప్, బ్లాస్ట్‌ఫర్నేస్, రోలింగ్ మిల్స్, ఎయిర్ సెపరేషన్ ప్లాంట్, సీఆర్ఎంపీ, థర్మల్ పవర్ ప్లాంట్, ఎల్‌పీజీ స్టోరేజ్ ట్యాంక్‌లు, వాటర్ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, గ్యాస్ హోల్డర్లు, ఎనర్జీ మేనేజ్‌మెంట్ డిపార్ట్‌మెంట్, స్టీల్‌ప్లాంట్‌లోని ఎలక్ట్రికల్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ తదితర కీలకమైన విభాగాల్లో ఫైర్ స్టేషన్ సేవలు అందిస్తుంది.

వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కానివ్వబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో వాగ్ధానం చేశారు. కానీ ఇప్పుడు ఒక్కొక్కటి ప్రైవేట్ పరం అవుతుంటే కనీసం స్పందించడం లేదు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కానీ ఆయన కూడా మౌనం దాల్చడంపై స్టీల్‌ప్లాంట్ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎంపీ భరత్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై స్పందించడం లేదు. అలాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు కోరిన రామ్మోహన్ నాయుడు, కేంద్ర మంత్రి అయిన తరువాత.. స్టీల్‌ప్లాంట్ గురించి కనీసం పట్టించుకోవడం లేదని కార్మికులు విమర్శిస్తున్నారు.

# వైసీపీ గూటికి శైలజానాథ్

అనంతపురం, జనవరి 16, అనంతపురం జిల్లాలో సింగనమల ఎస్సీ నియో జకవర్గానికి ఒక సెంటిమెంట్ ఉంది. ఇక్కడ ఎవరు గెలిస్తే ఆ పార్టీ అధికారంలోకి వస్తుందని సెంటిమెంట్. గత 30 సంవత్సరాలుగా అదే సెంటిమెంట్ వర్క్ అవుట్ అవుతూ వస్తోంది. కాంగ్రెస్ అధికారంలో ఉండగా శైలజనాథ్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించారు. తర్వాత టిడిపి నుంచి శమంతకమణి, ఆమె కుమార్తె యామిని బాల మంత్రులుగా , ఎంఎల్‌ఏలుగా ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత 2019లో వైసీపీ నుంచి జొన్నలగడ్డ పద్మావతి ఎమ్మెల్యేగా గెలిచిన 2024 ఎన్నికల్లో మాత్రం జొన్నలగడ్డ పద్మావతికి వైసిపి టికెట్ దక్కలేదు. తెలుగుదేశం పార్టీ నుంచి బండారు శ్రావణి 2024 ఎన్నికల్లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైసీపీ తరపున జొన్నలగడ్డ పద్మావతి స్థానంలో వీరంజానేయులు అనే టిప్పర్ డ్రైవర్‌నీ వైసిపి బరిలోకి దింపింది. దీంతో అక్కడ వైసిపి ఓటమి చవి చూసింది. ఓటమి అనంతరం సింగనమల అసెంబ్లీ సమన్వయకర్తగా వీరాంజనేయులు నియమించింది వైసీపీ అధిష్టానం. కానీ పైకి మాత్రమే వీరాంజనేయులు పేరు కానీ నియోజక వర్గంలో మాత్రం మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భర్త వైసీపీ నాయకుడు ఆలూరు సాంబశివ రెడ్డిదే హవా కొనసాగుతుందని వైసీపీ నేతలే బహిరంగంగా వ్యాఖ్యలు చేశారు.

ఇప్పుడు మరోసారి సెంటిమెంట్ సెగ్మెంట్‌లో మార్పులకు వైసిపి సిద్ధమౌతోంది అని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. వైసిపి సింగనమల నియోజకవర్గం ఇన్చార్జిగా వీరాంజనేయులు కొనసాగుతున్నా ఆయనకు పెద్దగా ఎక్కడ సపోర్ట్ లేదు. దీంతో ఆయన ఉన్న లేనట్టే అని వైసిపి అధిష్టానం భావిస్తూండడంతో ఇక వేరే వ్యక్తి కోసం వెతుకులాట ప్రారంభించింది. ఇదిలా ఉంటే, శైలజానాథ్ వైసీపీలోకి వచ్చే అవకాశం ఉందని మరో ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా అనంతపురం జిల్లా సింగనమలలో జరుగుతున్న మార్పులతో శైలజానాథ్ వైసీపీలోకి రానున్నారని టాక్ నడుసోతంది. దీనిపై చర్చలు జరుగుతున్నాయట. 2019లో పద్మావతి అదే స్థానంలో గెలిచింది. 2024లో పద్మావతిపై పోటీ చేసేందుకు బలమైన అభ్యర్థిని వెతుక్కోవాలని చంద్రబాబు భావించడంతో చాలా మంది శైలజానాథ్‌ను తలచుకున్నారు. శైలజానాథ్‌ను తమ పార్టీలో చేర్చుకుని ఎన్నికల్లో పోటీ చేసేలా పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరిగాయి. దానికి బదులు చంద్రబాబు శ్రావణిని ఎంపిక చేశారు. వైసీపీ జొన్నలగడ్డ పద్మావతికి బదులు వీరాంజనేయులు అనే టిప్పర్ ట్రక్ డ్రైవర్‌ను ఎంచుకుంది. కానీ ఎన్నికల్లో ఓడిపోయారు. ఇప్పుడు సింగనమలలో వైసీపీకి కొత్త నాయకుడు కావాలి కాబట్టి జగన్ మళ్లీ శైలజానాథ్‌ను పరిశీలిస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి ప్రోత్సహించిన కారణంగానే సాకే శైలజానాథ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. తొలిసారిగా 2004లో ఎమ్మెల్యే పోటీ చేసి గెలిచారు. 2009లో మళ్లీ గెలుపొందారు. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో కూడా పని చేశారు. 2014లో శైలజానాథ్ తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేస్తారని జోరుగా ప్రచారం సాగింది. కానీ అప్పటికే అక్కడ తెలుగుదేశం పార్టీలో మాజీ మంత్రి శమంతకమణి కూతురు యామిని బాలకు టికెట్ కేటాయించారు. దీంతో శైలజనాథ్ కొద్దిరోజులుగా సైలెంట్ అయ్యారు. మరోసారి ఎంపీగా ఉన్న జెసి దివాకర్ రెడ్డి ఒకరోజు శైలజనాథ్ ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించినట్లు అప్పట్లో ప్రచారం సాగింది అయితే 2019 ఎన్నికల్లో తెలుగుదేశం నుంచి పోటీ చేస్తారని గట్టిగా వినపడింది. ఆ టైంలో కూడా శైలజనాథ్‌కు టికెట్ రాలేదు. ఆ స్థానంలో బండారు శ్రావణికి చంద్రబాబు టికెట్ కేటాయించారు. దీంతో శైలజనాథ్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ఉన్నారు. వైసీపీలో చేరికపై శైలజానాథ్ కూడా సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది. శైలజానాథ్ కుమారుడుకి మరో స్థానం అడుగుతున్నట్టు ప్రచారం. ఈ సారి నియోజకవర్గాలు పెంచే అవకాశం ఉండడంతో శైలజానాథ్ తన కుమారుడు రిత్విక్‌కి ఒకస్థానం అడుగుతున్నారు అని టాక్ వినపడుతుంది. అందుకు తగ్గట్టు శైలజానాథ్ కుమారుడు కూడా వివిధ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. దీంతో ఈసారి శైలజానాథ్ కుమారుడిని రాజకీయ రంగంలోకి దింపుతాడని కన్ఫర్మ్ అయినట్టు సమాచారం. చూడాలి మరి సెంటిమెంట్ సెగ్మెంట్‌లో ఎలాంటి రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటాయో.

# రంగంపేట క్రికెట్ టోర్నమెంట్ లో గెలిచినా వారికీ బహుమతులు అందచేసిన ఆవుల రాజిరెడ్డి



**ప్రజాబలం కొల్చారం మండలం జనవరి (16)**క్రీడల్లో గెలుపు ఓటమి సహజమాని గెలుపు తో పొంగిపోకుండా ఉండాలని ఓటమితో కుంగిపోవద్దని జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి మాజీ ఎంఎల్ఏ మదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట లో సంక్రాంతి పండగ సందర్భంగా గత నాలుగు రోజులుగా జరిగిన లిఆర్పిఎల్సీసన్ 4 క్రికెట్ పోటీలకు ముగింపు సందర్భంగా గురువారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి విన్నర్ టీమ్ కి 20 వేల రూపాయలు రన్నర్ టీం కు 10వేలు రూపాయలు నగదు పంపించగ విజేతలకు బహుమతిలు అందించారు ఈ కార్యక్రమం లో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు సుమారు 300మంది యువకులతో నాలుగు రోజులు రంగంపేటలో అర్పిల్ సీసన్ 4 క్రికెట్ మ్యాచులు నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు ఇదే క్రీడ స్ఫూర్తితో యువకులు ముందుకు వెళ్ళని అన్నరు దేశ భవిష్యత్ యువకుల చేతిలో ఉందని అన్నారు యువకులు చెడు వ్యసణాల బారిన పడకుండా ఉండాలని అన్నారు క్రీడలు దొహదం చేస్తుంది అన్నారు ప్రతి ఒక్కరు వారికీ నచ్చినా క్రీడల్లో రారంచలనం సూచించారు ఈ సందర్భంగా సీసన్4 విన్నర్ గా నిలిచిన బండి వెంకట రాజు టీం సభ్యులకు రన్నార్ టీం ఉసికే రాజు టీం సభ్యులుగా బహుమతులు ప్రధాన కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మల్లేశం గౌడ్ నాయకులు వెంకట్ గౌడ్ గొండ కృష్ణ బాలరాజు మాజీ సర్పంచ్ సుజాత రమేష్ సహకార సంఘం మాజీ అధ్యక్షులు వంజరి మల్లేశం బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి గోవర్దన్ మధ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు





**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**గురువారంనాడు నీలోఫర్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డిఆర్ రవి కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఆర్ ఎ వినోద్ కుమార్ కాంగ్రెస్ నాయకుడు మరియు అశోక్

# రాయలసీమ పై కూటమి గురి

కర్నూలు, కడప, జనవరి18, మొన్నటి ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించాం. అందరి అంచనాలను తలకిందులు చేసి రాయలసీమలో సత్తా చాటాం. ఇక సీమను వదలొద్దంటూ ఫిక్స్ అయిపోయిందట కూటమి. ప్రత్యేకంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్..రాయలసీమ మీద స్పెషల్ ఫోకస్ పెట్టాలని డిసైడ్ అయ్యారట.

అందుకు ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు రాజకీయాలపై పైచేయి సాధించే ఎత్తులు వేస్తున్నారటఇప్పటికీ వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ బలం ఎక్కడుందంటే..రాజకీయ అవగాహన ఉన్న వాళు టక్కున చెప్పేది రాయలసీమ అనే. రాయలసీమ నాలుగు జిల్లాల్లో మొత్తం 52 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా మ్యాజిక్ ఫిగర్ 88 సీట్లు. అందులో సగానికంటే ఎక్కువ సీట్లు రాయలసీమ రీజియన్‌లోనే ఉన్నాయి.2024 ఎన్నికల్లో రాయలసీమలో వైసీపీ ఘోర ఓటమిని చవిచూసింది. ఆ నాలుగు జిల్లాల్లో వైసీపీని దాదాపుగా జీరో చేసి పారేసింది కూటమి. కానీ ఆ పార్టీ మళ్లీ పుంజుకుంటే రాయలసీమలో స్వీప్ చేయడం కష్టం కాదన్న అభిప్రాయాలు ఉన్నాయి. రాయలసీమలో తిరిగి పట్టు సాధించి నెల్లూరు, ఒంగోలులో చెప్పుకోదగ్గ సీట్లు తెచ్చుకున్నా..కోస్తా జిల్లాల్లో ఏ మాత్రం అనుకూలత పెరిగినా మరోసారి జగన్ సీఎం అవడం పక్కా అన్నది పొలిటికల్ ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయం. అందుకే వైసీపీని రాయలసీమలోనే కోలుకోలేని దెబ్బ కొట్టాలని భావిస్తున్నారట డిప్యూటీ సీఎం పవన్.టీడీపీ అధినేత చంద్రబాబు అయితే చాణక్య వ్యూహాలనే అమలు చేస్తున్నారట. 2024 ఎన్నికల్లో జగన్ పార్టీ ఓడినా ఒంటరిగా పోటీ చేసి నలభై శాతానికి తక్కువ కాకుండా ఓట్ షేర్ దక్కించుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు. అందుకే సీఎం చంద్రబాబు ఇప్పటినుంచే 2029 ఎన్నికల కోసం పక్కాగా ప్లాన్ చేస్తున్నారట. జనసేన, బీజేపీతో కలసి రాబోయే ఎలక్షన్స్‌ను ఫేస్ చేయాలని ఫిక్స్ అయిన చంద్రబాబు అందుకు తగ్గట్లుగా సర్వం సిద్ధం చేసుకుంటున్నారట.సీమలో జనసేన ప్రభావం ఉందని నమ్ముతున్నారట చంద్రబాబు. పవన్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్‌కు టీడీపీ, బీజేపీ ఓట్లు యాడ్ అయితే మళ్లీ ప్రభంజనమే అని లెక్కలు వేసుకుంటున్నారట.

రాయలసీమ యూత్‌ను ఆకట్టుకునేలా పవన్‌ను అస్త్రంగా వాడాలని డిసైడ్ అయ్యారట బాబు. అలాగే బలమైన సామాజిక వర్గం కూడా గ్లాస్ పార్టీకి అండగా ఉంది. దాంతో వచ్చే ఎన్నికల్లోనూ ఇదే రకమైన థియరీని అమలు చేయాలని ఎత్తులు వేస్తున్నారట.పక్కా వ్యూహంలో భాగంగానే తరచూ రాయలసీమ పర్యటనలు చేస్తున్నారట డిప్యూటీ సీఎం పవన్. ఈ మధ్యే కడప వెళ్ళి మరీ ఎంపీడీవో మీద జరిగిన దాడిని ఖండించి వచ్చారు. ఏకంగా రాయలసీమలోనే క్యాంప్ ఆఫీస్ పెడతానంటూ ప్రకటించేశారు. రాయలసీమ మీ జాగీరు కాదు.. గూండాగిరి చేస్తే ఊరుకునేది లేదంటూ వార్నింగ్ ఇచ్చారు పవన్. లేటెస్ట్‌గా కర్నూలు జిల్లాలో వెళ్లి డే లాంగ్ ప్రోగ్రాం పెట్టుకుని గ్రీన్ కో ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. త్వరలో కడపలో పర్యటించి.. సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల ఆధీనంలో ఉన్నాయని ఆరోపిస్తున్న అటవీ భూములను పరిశీలిస్తారట.సీఎం చంద్రబాబు రాయలసీమను రతనాల సీమగా చేస్తామంటున్నారు. వాటర్ రిసోర్స్ మీద ఫోకస్ పెట్టి..కరువు ప్రాంతంగా పేరున్న సీమలో పచ్చని పంటలు పండేలా చేయాలని భావిస్తున్నారట. గతేడాది గోదావరి, కృష్ణా నదీ జలాలు దాదాపు 6వేల టీఎంసీలు సముద్రంలో వృథాగా కలిసిపోయాయని..ఏపీ ప్రజలు అందులో 350 టీఎంసీలు మాత్రమే వాడుకోగలిగారని అంటున్నారు చంద్రబాబు. సముద్రంలో కలిసే నీళ్లు వ్యవసాయానికి ఇతర అవసరాలకు వాడుకుంటే రాయలసీమ రతనాల సీమగా మారుతుందని..ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పుకొస్తున్నారుఇదంతా ఎందుకు అంటే వైసీపీని రాజకీయంగా నిలువరించడానికేనన్న చర్చ జరుగుతోంది. రాయలసీమలో టీడీపీ బలానికి తోడు జనసేన కూడా తోడైతే మరోసారి సీమలో ఎదురు ఉండదని ఈ వ్యూహాన్ని అమలు చేస్తున్నారని అంటున్నారు. అంతేకాదు వైసీపీని దెబ్బ తీయాలంటే అక్కడ పవన్ దూకుడు అవసరమని చంద్రబాబు భావిస్తున్నారట.ఇక గోదావరి జిల్లాలతో పాటు ఉత్తరాంధ్ర, కృష్ణా గుంటూరు జిల్లాల్లో తమకు రాజకీయ ఆధిపత్యం ఉందని భావిస్తోంది కూటమి. అందుకే వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్‌గా ఉన్న రాయలసీమలోనే పాగా వేస్తే.. వైసీపీ ప్రభావం మిగిలిన ప్రాంతాల మీద పడకుండా ఉంటుందని ముందస్తు వ్యూహాలను అమలు చేస్తున్నారట టీడీపీ అధినేత. చంద్రబాబు, పవన్ వ్యూహాలు ఎంత వరకు ఫలిస్తాయి.. రాయలసీమలో వైసీపీని తిరిగి పుంజుకోకుండా చేయడంలో కూటమి సక్సెస్ అవుతుందా లేదా అనేది వేచి చూడాలి మరి.

# మళ్లీ పడిపోయిన యూరప్ జీడీపీ

న్యూఢిల్లీ, జనవరి 16, (న్యూస్ పల్స్)జర్మనీ ఆర్థిక వ్యవస్థ బాహ్య షాక్‌లు, దేశీయ సమస్యలతో బాధపడుతోంది. వీటిలో రెడ్ టేప్, నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత ఉన్నాయి. దీనిని ఎలా పరిష్కరించాలో రాజకీయ నాయకులు పలుపలు విధాలుగా ఆలోచిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థను ఎలా పునరుద్ధరించాలనే దానిపై భిన్నాభిప్రాయాల మధ్య తన ఆర్థిక మంత్రిని తొలగించిన తర్వాత ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ మూడు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం నవంబర్‌లో కూలిపోయింది జర్మనీ ఆర్థిక వ్యవస్థ వరుసగా రెండవ సంవత్సరం క్షీణించింది. బుధవారం విడుదల చేసిన ప్రాథమిక అధికారిక డేటా నుండి ఈ సమాచారం అందింది. ఆర్థిక వ్యవస్థ ప్రధాన సమస్యగా ఉన్న జర్మనీ ఎన్నికలకు కొన్ని వారాల ముందు ఈ గణాంకాలు విడుదలయ్యాయి. జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఐరోపాలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. 2023లో తగ్గుదల తర్వాత జర్మనీ స్థూల దేశీయోత్పత్తి (ఉఆఖ) గత సంవత్సరం 0.2 శాతం తగ్గిందని ఫెడరల్ స్టాటిస్టికల్ ఆఫీస్ తెలిపింది.జర్మనీ ఆర్థిక వ్యవస్థ బాహ్య షాక్‌లు, దేశీయ సమస్యలతో బాధపడుతోంది. వీటిలో రెడ్ టేప్, నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత ఉన్నాయి. దీనిని ఎలా పరిష్కరించాలో రాజకీయ నాయకులు పలుపలు విధాలుగా ఆలోచిస్తున్నారు. ఆర్థిక వ్యవస్థను ఎలా పునరుద్ధరించాలనే దానిపై భిన్నాభిప్రాయాల మధ్య తన ఆర్థిక మంత్రిని తొలగించిన తర్వాత ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్ మూడు పార్టీల సంకీర్ణ ప్రభుత్వం నవంబర్‌లో కూలిపోయింది. దీని కారణంగా, ఫిబ్రవరి 23న షెడ్యూల్ కంటే ముందుగానే ఎన్నికలు జరుగుతాయి. తదుపరి ప్రభుత్వానికి నాయకత్వం వహించే పోటీదారులు ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి విరుద్ధమైన ప్రతిపాదనలను ముందుకు తెచ్చారు.

జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఎందుకు సంక్షోభంలో ఉంది?

× యూరప్‌లో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన జర్మనీ ఈ రోజుల్లో ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంటోంది. దీనికి ప్రధాన కారణాలు ప్రపంచ ఆర్థిక మందగమనం, ఇంధన సంక్షోభం, అంతర్గత నిర్మాణ సమస్యలు.

× ఇంధన సంక్షోభం: రష్యా-ఉక్రెయిన్ యుద్ధం తర్వాత సహజ వాయువు సరఫరాలు తగ్గాయి. ఇంధన ధరలు పెరగడం వల్ల పరిశ్రమల ఉత్పత్తి ఖర్చులు పెరిగాయి, వాటి పోటీతత్వం తగ్గింది.

× ప్రపంచ డిమాండ్ తగ్గుదల: జర్మనీ ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా ఎగుమతులపై ఆధారపడి ఉంది. కానీ ప్రపంచ మందగమనం, చైనా వంటి ప్రధాన మార్కెట్లలో తక్కువ డిమాండ్ కారణంగా ఆటోమొబైల్, యంత్రాలు, ఎలక్ట్రానిక్స్ రంగాలు ప్రభావితమయ్యాయి.

× సరఫరా గొలుసు సమస్యలు: అాఎఎ-19 మహమ్మారి నుండి ముడి పదార్థాల సరఫరాలో జాప్యం, పెరుగుతున్న ఖర్చులు పరిశ్రమలను దెబ్బతీశాయి.

× జనాభా సంక్షోభం: వేగంగా వృద్ధాప్యం చెందుతున్న జనాభా శ్రమశక్తిని తగ్గిస్తోంది. కొత్త తరం కొరత, పెరుగుతున్న సామాజిక సంక్షేమ వ్యయం ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచాయి.

× ద్రవ్యోల్బణం, వినియోగదారుల వ్యయం తగ్గుదల: ఇంధనం, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వినియోగదారుల డిమాండ్‌ను బలహీనపరిచింది.

× దీనికి పరిష్కార మార్గాలు: జర్మనీ తన ఇంధన వనరులను వైవిధ్యపరచాలి, పునరుత్పాదక ఇంధనంలో పెట్టుబడులను పెంచాలి. కొత్త సాంకేతికతలు, నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెట్టడం ద్వారా పరిశ్రమలను బలోపేతం చేయవచ్చు. అలాగే, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి ఉంటుంది. అంతర్గత డిమాండ్‌ను పెంచాల్సి ఉంటుంది...ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి, ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడానికి జర్మనీ ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక సంస్కరణలు అవసరం.

# కాలిఫోర్నియాలో కార్చిచ్చు...

న్యూఢిల్లీ, జనవరి16, (న్యూస్ పల్స్) దక్షిణ కాలిఫోర్నియా అడవుల్లో చెలరేగిన కార్చిచ్చు ప్రపంచం మొత్తాన్ని కదిలించింది. రోజులు గడిచేకొద్దీ నష్టం పరిధి కూడా పెరుగుతోంది. అక్యూవెదర్ నివేదిక ప్రకారం.. ఈ అగ్నిప్రమాదం వల్ల జరిగిన నష్టం 250 నుండి 275 బిలియన్ డాలర్ల మధ్య ఉండవచ్చు. ఈ సంఖ్య చాలా పెద్దది. భారతదేశంలోని 5 మంది ధనవంతులైన బిలియనీర్ల సంపద కూడా ఇందులో ఉంది. ఇందులో ఆసియాలోని ఇద్దరు ధనవంతులైన వ్యాపారవేత్తలు గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీల పేర్లు కూడా ఉన్నాయి. కాలిఫోర్నియా అగ్నిప్రమాదం వల్ల ఎంత నష్టం జరిగి ఉంటుందో ఇప్పటికే మీకు అర్థం అయి ఉంటుంది. అక్యూవెదర్ తన నివేదికలో ఎలాంటి డేటాను సమర్పించిందో తెలుసుకుందాం.. దక్షిణ కాలిఫోర్నియాలో మంటలు చెలరేగుతూనే ఉండటంతో అక్కడ సంభవించే నష్టం కూడా పెరుగుతోంది. అక్యూవెదర్ దాని మునుపటి నష్ట అంచనాను 250 బిలియన్ డాలర్ల నుంచి 275 బిలియన్ డాలర్ల మధ్యకు అప్ డేట్ చేసింది. గాలి చాలా వేగంగా వీస్తోందని, దీని కారణంగా మంటల వేగం, దాని ప్రభావం నిరంతరం పెరుగుతోందని అక్యూవెదర్ ప్రధాన వాతావరణ శాస్త్రవేత్త జోనాథన్ పోర్టర్ అన్నారు. ఇది ఆధునిక అమెరికా చరిత్రలో అత్యంత ఖరీదైన అగ్ని ప్రమాదాలలో ఒకటి. ఈ అగ్నిప్రమాదం లక్షలాది డాలర్ల విలువైన ఇళ్లను తగలబెట్టింది. దీని కారణంగా వెలువడుతున్న నష్టాల అంచనా గణాంకాలు చాలాగ్భ్రాంతికరంగా ఉన్నాయి.కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లోని శాంటా మోనికా నుండి మాలిబు వరకు ఉన్న ప్రాంతంలో మంటలు మండుతున్నాయని పోర్టర్ చెప్పారు. ఇది దేశంలోని అత్యంత ఖరీదైన రియల్ ఎస్టేట్‌లలో కొన్నింటిని ప్రభావితం చేసింది. వాటి సగటు ధర 200 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ. రాబోయే రోజుల్లో జరిగే ఆర్థిక నష్టాలను బట్టి చూస్తే, ఇది కాలిఫోర్నియా చరిత్రలో అత్యంత దారుణమైన కార్చిచ్చుగా మారవచ్చు.కాలిఫోర్నియా అగ్నిప్రమాదానికి ముందు, ఇతర ప్రాంతాలలో కూడా అగ్నిప్రమాదాలు సంభవించాయి. బిలియన్ డాలర్ల విలువైన నష్టాలు కనిపించిన చోట. ఈ అగ్నిప్రమాదం వల్ల జరిగిన నష్టం గతంలో జరిగిన ప్రమాదాల వల్ల జరిగిన నష్టాన్ని చాలా ఎక్కువగా ఉంది. 2023 సంవత్సరంలో హవాయిలోని మౌయి ద్వీపం అడవుల్లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ అగ్నిప్రమాదం వల్ల 13 బిలియన్ డాలర్ల నుండి 16 బిలియన్ డాలర్ల విలువైన నష్టం వాటిల్లింది. గత సంవత్సరం, 2024లో హెలెన్ హరికేన్ తర్వాత ఆర్థిక నష్టం 225 నుండి 250 బిలియన్ డాలర్లుగా అంచనా వేయబడింది. కాలిఫోర్నియా కార్చిచ్చు వల్ల కలిగిన నష్టాలు ఆ సంఖ్యను మించిపోయాయి.ప్రత్యేకత ఏమిటంటే కాలిఫోర్నియా అగ్నిప్రమాదం వల్ల కలిగిన నష్టం భారతదేశంలోని ఐదుగురు బిలియనీర్ల సంపదకు సమానం. ఆసియాలోని అగ్రశ్రేణి బిలియనీర్లు గౌతమ్ అదానీ, ముఖేష్ అంబానీల పేర్లు కూడా ఇందులో ఉన్నాయి. ఈ ఇద్దరితో పాటు హెచ్‌సిఎల్ టెక్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్, షాపూర్జీ పల్లోంజీ గ్రూప్‌కు చెందిన షాపూర్ మిస్త్రీ, విప్రో వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీ పేర్లు కూడా ఉన్నాయి. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఈ ఐదుగురి మొత్తం నికర విలువ 268.5 బిలియన్ డాలర్లు, కాలిఫోర్నియా అగ్నిప్రమాదం వల్ల జరిగిన నష్టం 250 బిలియన్ల నుండి 275 బిలియన్ డాలర్ల మధ్య ఉంటుందని అంచనా.

బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజా డేటా ప్రకారం.. ఆసియాలో అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ సంపద 90.2 బిలియన్ డాలర్లు. ఆసియాలో రెండవ అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ 66 బిలియన్ డాలర్లు. భారతదేశంలో మూడవ అత్యంత ధనవంతుడైన వ్యాపారవేత్త శివ్ నాడార్ మొత్తం నికర విలువ 44 బిలియన్ డాలర్లు. కాగా, షాపూర్ మిస్త్రీ సంపద 38.5 బిలియన్ డాలర్లు. విప్రో వ్యవస్థాపకుడు అజీమ్ ప్రేమ్‌జీ నికర విలువ 29.8 బిలియన్ డాలర్లు

# ఆధ్యాత్మిక వేడుకలో రికార్డులు

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా సంరంభం మొదలైంది. జనవరి 13న పౌర్ణమినాడు మొదలైన కుంభమేళా ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగుస్తుంది. 45 రోజుల పాటు మినీ భారతాన్ని తలపించే విధంగా సాగే ఈ మహా కుంభమేళా కోసం పవిత్ర త్రివేణీ సంగమమైన ప్రయాగ్‌రాజ్ భక్త జన సందోహంతో కిటకిటలాడనుంది. దాదాపు 40 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి తరిస్తారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తోంది. దేశ జనాభాలో ప్రతి నలుగురిలో ఒకరు వస్తారన్న మాట. వీరే కాకుండా విదేశాలలోని ప్రవాస భారతీయులు, విదేశీయులు కూడా పెద్దసంఖ్యలో ఇప్పటికే ప్రయాగ్ రాజ్‌కు చేరుకున్నారు. ఈ మహా ఉత్సవం కోసం ఏడాది ముందునుంచే ఏర్పాట్లు మొదలయ్యాయి. రూ.12,700 కోట్ల బడ్జెట్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ ఏర్పాట్లు చేశాయి. పవిత్ర స్నానాలు ఆచరించడం కోసం వచ్చే లక్షలాది భక్తుల కోసం త్రివేణీ సంగమం వద్ద ఓ తాత్కాలిక మహా నగరమే ఏర్పాటయిందని చెప్పవచ్చు.దాదాపు పదివేల ఎకరాల్లో లక్షన్నర రెస్ట్ రూమ్‌లు, వేలాది వాష్‌రూమ్‌లు, అంబులెన్స్‌లు, వందలాది పడకలతో తాత్కాలిక ఆస్పత్రులు ఏర్పాటు చేశారు. లక్షల సంఖ్యలో ప్రత్యేక బస్సులు, వేలాది ప్రత్యేక రైళ్లు నడుపుతున్నారు. ఒక్క రైళ్ల ద్వారానే దాదాపు రెండు కోట్ల మంది వస్తారని రైల్వే శాఖ అంచనా. ఇక ప్రైవేటు వాహనాల్లో వచ్చే వారి కోసం 5 లక్షల కార్ల పార్కింగ్‌కు సౌకర్యాలు కల్పించారు.కాలుష్య నివారణ కోసం పెద్ద సంఖ్యలో విద్యుత్ వాహనాల వినియోగం, అతిపెద్ద నదీ శుద్ధి కార్యక్రమం, వేల సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ఎన్నెన్నో సదుపాయాలను కల్పించారు. మిగతా కుంభమేళాలకు భిన్నంగా 144 ఏళ్ల తర్వాత జరగనున్న ఈ మహా కుంభమేళాకు ఎన్నో ప్రత్యేకతలున్నాయి. ఆధ్యాత్మికతతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని మిళితం చేసి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం విశేషం.వేల సంఖ్యలో సీసీ కెమెరాలు, నీటి అడుగునుంచే పర్యవేక్షించే నిఘా కెమెరాలు, పడవలపైనుంచి నిఘా లాంటి ఎన్నెన్నో ఆధునిక సాంకేతికతో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర పోలీసులతో పాటుగా వేల సంఖ్యలో పారా మిలిటరీ బలగాల సేవలను ఉపయోగించుకోనున్నారు. అందుబాటులో ఉన్న అన్ని సేవలను ఉపయోగించుకోవడం ద్వారా భక్తులకు మరపురాని ఆధ్యాత్మిక అనుభూతిని అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి.కుంభమేళాకు ప్రత్యేక ఆకర్షణ లక్షల సంఖ్యలో తరలివచ్చే సాధువులేనని చెప్పవచ్చు. హిమాలయాల్లో ఉండే నాగసాధువులతో పాటు వివిధ అఖారాలనుంచి లక్షల సంఖ్యలో సాధువులు ఈ మహా కుంభమేళాకు తరలి రానున్నారు. నాగసాధువులను దర్శించుకొని వారి ఆశీర్వాదాలు తీసుకోవడానికి భక్తులు ఎగబడతారు. మరోవైపు ఇన్ని కోట్లమంది భక్తులకు ఆహార, వసతుల కోసం వివిధ మఠాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా తమ శక్తివంచన లేకుండా ఏర్పాట్లు చేశాయి.అవసరమైన సమాచారాన్ని అందించడానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటుగా వందల సంఖ్యలో సమాచార కేంద్రాలు సిద్ధం చేసింది. రోజుకు కోటిమంది భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందీ కలగకుండా చూడడానికి అన్ని ఏర్పాట్లు చేశామని ఉత్సవాల ప్రారంభం సందర్భంగా యూపీ సీఎం యోగిఆదిత్యనాథ్ చెప్పడం గమనార్హం. ఇక తొలి రోజే కోటికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు చెప్తున్నారు.మకర సంక్రాంతినాడు తొలి రాజస్నానం మొదలు కాగా , మహా శివరాత్రినాటి రాజస్నానంతో మేళా ముగుస్తుంది. మహా కుంభం మొదటి రెండు రోజుల్లో 5.15 కోట్ల మంది స్నానాలు చేయడం కూడా ఒక రికార్డేనట.

తొలిరోజు మహాకుంభంలో 1.65 కోట్ల మంది స్నానాలు చేయగా,

మకర సంక్రాంతి రోజున 3.50 కోట్ల మంది స్నానాలు చేశారట.

హింస జరగలేదు... కులం, మతం, పౌరసత్వం గురించి ఎవరినీ అడగలేదు...

ఎవరినీ కించపరచలేదు.. మరే ఇతర మతాన్ని కూడా చిన్నచూపు చూడలేదు.

ప్రపంచం నలుమూలల నుంచి ఎందరో ధనవంతులు,

స్వదేశీ, విదేశాల నుంచి అన్ని రకాల భక్తులు...

ఎంతో భక్తిపూర్వంగా వచ్చి.. తమ తమ భక్తి శ్రద్ధలను ఆచరించి

తరించి పరమానంద భరితులయ్యారో.

ఇన్ని కోట్ల మందికి ఆహారం, నీరు తదితరాల ఏర్పాటు ఉంది...

ప్రయాగ్‌రాజ్‌లో వసతి కూడా ఉంది... భక్తులకు ఇది పూర్తిగా ఉచితం...

ఇలాంటి ఉదాహరణ ప్రపంచంలో ఎక్కడా మనకూ కనిపించదు...

ఈ ప్రయాగ్‌రాజ్ మహాకుంభం అతీంద్రియమైనది...

మరపురానిది... ఊహాకందనిది....

ఇది కేవలం భారత్ లో మాత్రమే సాధ్యమవుతున్నది...

ఇంత చిన్న నగరంలో ఇందరు భక్తులు రాక పోకలు సాగించడమా?

ఇది కలయా నిజమా? అన్న మీమాంశను వదిలి ప్రయాగ్ రాజ్ వెళ్లండి.. 144 ఏళ్ల తర్వాత జరుగుతోన్న మహాకుంభమేళాను

ఆస్వాదించి.. ఆ గంగామాయి ఆశీస్సులు పొందండి..

ముక్కోటి దేవతల ఆశీర్వచనాలు అందుకోండంటూ

పిలుస్తోంది ఉత్తర ప్రదేశ్!!!మహాకుంభమేళా సందర్భంగా దాదాపు 2 లక్షల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని అంచనా. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన ఆధ్యాత్మిక పండుగగా భావించే ఈ మహాకుంభమేళాలో స్నానమాచరిస్తే ఆత్మశుద్ధిని పొందడమే కాకుండా భగవంతుడికి చేరువవుతారన్నది హిందువుల బలమైన విశ్వాసం. అందుకే ఈ ఆధ్యాత్మిక జనసంద్రం.

## మస్క్ చేతికి టిక్ టాక్...

న్యూయార్క్, జనవరి 16, (న్యూస్ పల్స్)సాంకేతిక విప్లవంలో.. రోజుకో యాప్ పుట్టుకొస్తోంది. ఇందులో వివిధ రంగాలకు చెందిన యాప్‌లు ఉంటున్నాయి. అయితే కొన్ని మాత్రమే ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి. అలాంటి యాప్‌లలో ఫేస్‌బుక్, వాట్సాప్, చాట్ జీపీటీ, టిక్‌టాక్ ఇలా అనేకం ఉన్నాయి.సాంకేతిక విప్లవంలో భాగంగా ఆన్‌డ్రాయిడ్‌ఫోన్ అందుబాటులోకి రావడంతో సోషల్ మీడియా యాప్స్ అనేకం పుట్టుకొస్తున్నాయి. అవసరాలకు అనుగుణంగా రోజుకో యాప్ ఆవిష్కరిస్తున్నారు. ఎవరి అవసరానికి అనుగుణంగా వారి యాప్స్ ఉపయోగిస్తుండగా కొన్ని యాప్స్ మాత్రం అందరూ వాడుతున్నార. వాటినే షోషల్ యాప్స్ అంటున్నారు. అలాంటి వాటిలో ఫేస్‌బుక్, వాట్సాప్, చాట్ జీపీటీ, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషోతోపాటు అనేక ఈకామర్స్ యాప్స్ ఉన్నాయి. అయితే ఎంటర్‌టైన్‌మెంట్ యాప్స్‌కు వచ్చే సరికి చైనా రూపొందించిన టిక్‌టాక్‌చాలా పాతది. దీనిని చాలా దేశాలు నిషేధించాయి.

## మొన్న కివీస్... నిన్న ఆసీస్...
## టీమ్ ఇండియాను వెంటాడుతున్న ఫెయిల్యూర్స్...

ముంబై, జనవరి 16, (న్యూస్ పల్స్) సెంచరీలు సరే టీమ్ స్పిరిట్ ఏమైపాయె టీం ఇండియాలో స్పిరిట్ కొరవడిందా? ఆస్ట్రేలియాలో ఘోర పరాజయం.. నితీష్‌కుమార్ రెడ్డి మెరుపులు తప్ప చెప్పుకోవడానికేదైనా వుందా? మనోడు సత్తా చాటాడు. మరి స్టారాధిస్టార్ క్రికెటర్ల ఫ్లాప్ షోకు కారణాలేంటి? బోర్డ్-గవాస్కర్ ట్రోఫీ ఆసీసు కైవసం చేసుకుంది. రికార్డుల రారాజులున్న టీమ్ ఇండియాకు ఇంత పేలవ పరిస్థితి ఎందుకని? ఆసీస్‌లోనే కాదు అంతకు ముందు హోమ్‌టౌన్‌లో కివిస్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లోనూ అదే తీరు. మనోళ్లు ఫెయిల్.. సిరీస్ న్యూజీలాండ్ పరం. బౌండరీలు.. సిక్సర్లు బాదుతూ సెంచరీలు కొట్టే హేమాహేమాలున్నా సరే టీం ఇండియా ఎందుకని పరాజయపథంలో వుంది. కారణం.. కోచ్‌కు ప్లేయర్లకు మధ్య గ్యాప్ ఏర్పడ్డమా? రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వైఖరినా? గంభీర్ మోనార్క్‌లా వ్యవహరించారా? ఇలా ఎన్నెన్నో చర్చలతో రచ్చ పబ్లిక్ డొమైన్‌లోకి రానే వచ్చింది.సీనియర్లు కొత్త వాళ్లతో కలిసిపోవడం లేదని.. స్టార్ ప్లేయర్స్ తమకు ఫలనా హోటల్‌లోనే బస ఏర్పాటు చేయాలని పట్టుపట్టారని.. కొందరు ఆటగాళ్ల గొంతెమ్మ డిమాండ్లు, హెడ్ వెయిట్ వైఖరితో హెడ్ కోచ్ గంభీర్‌కు చిర్రెత్తిందని.. డ్రెస్సింగ్ రూమ్‌లోకి ఫ్యామిలీ మెంబర్స్‌ను అనుమతించకపోవడం వల్లే సీనియర్లకు కోపం తెప్పించిందని.. ఇలాంటి టీమ్‌ను ఇస్తారా? అని చీఫ్‌సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు, గంభీర్‌కు మధ్య అంతర్యుద్ధం రాజుకుందని ఇలా రకరకాల ముచ్చట్లు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి.. కొడుతూనే ఉన్నాయి.టీమ్ ఇండియాలో సఖ్యత కొరవడిందనేది ఉహాగానాలా.. ఉత్తుత్తి ప్రచారాలా.. నిజంగానే అవన్నీ నిజమా. నిప్పులేనిదే పొగరాదు. ఆస్ట్రేలియా టూర్‌లో చెత్త ఆట.. చిత్తు ఓటమిపై బీసీసీఐ రివ్యూ నిర్వహించింది. దాంతో టీం ఇండియాలో స్పిరిట్ కొరవడిందని.. లుకలుకలు ఉన్నాయనే క్లారిటీ వచ్చేసిందనేది విశ్లేషకుల మాట. కొందరు సీనియర్లు కావాలని తనకు సహకరించడంలేదని గంభీర్ వాపోయినట్టు తెలుస్తోంది. ఎట్ ది సేమ్ టైమ్ గంభీర్ వ్యవహార శైలిపై సీనియర్లు గుర్రుగా వున్నారట. ఇవన్నీ కాదన్నట్టు మరో రకమైన చర్చ రచ్చగా మారింది. ప్రతిభ వున్న సరే అంబటి రాయుడిలాంటి వాళ్లకు టీమ్‌లో చోటు దక్కకపోవడానికి కారణం కొందరు సీనియర్లు, వాళ్లకు వంతపాడే సెలక్టర్లే అనే విమర్శలు ఉండనే ఉన్నాయి. కానీ టీమ్ ఇండియాలో లుకలుకలపై బీసీసీఐ ఎలాంటి కామెంట్ చేయలేదు. ఆల్ ఈజ్ వెల్ అని కవర్ డ్రైవ్ చేస్తుందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ?గంభీర్‌కు కొరకాని కొయ్యలుగా మారారా? టీమ్‌ను నడిపించడంలో గంభీర్ ఆశించినంత సక్సెస్ కాలేదా? తాజా పరిణామాల నేపథ్యంలో మార్పులు తప్పవని బీసీసీఐ అల్రెడీ వార్నింగ్ బెల్ కొట్టిందనే ప్రచారం జరుగుతోంది. ఆధిపత్యం, మనస్పర్ధతలు పక్కన పెట్టిన ఛాంపియన్స్ ట్రోఫీ కోసం కలిసి కట్టుగా వుంటారా? ఛాంపియన్స్ ట్రోఫీ వరకు వెయిట్ చేసి ఆ తరువాత వేటు ప్రక్రియకు బీసీసీఐ సిద్ధం అవుతుందా? ఇలా ఎన్నెన్నో చర్చలు జరుగుతున్నాయి.

## టిఫిన్ సెంటర్ లో అగ్ని ప్రమాదం

హైదరాబాద్ కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో అర్జున్ థియేటర్ దగ్గరలో ఉన్న కంచుకోట టిఫిన్ సెంటర్లో అగ్నిప్రమాదం జరిగింది. స్థానికులు గమనించి ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వాళ్లోచ్చి మంటలు ఆర్పి వేసారు. హోటల్ సిబ్బంది ఈ సమయంలో ఇదే హోటల్లో నిద్రిస్తున్నారు. అయితే ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఈ ఘటనలో హోటల్లోని ఫర్నిచర్ రెండు ద్విచక్ర వాహనాలు పూర్తిగా కాలిపోయాయి.

# కాగల కార్యం తీరిస్తున్న కౌశిక్ రెడ్డి



**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిధి:** జనవరి 16,కాగల కార్యం కౌశిక్ రెడ్డి తీర్చుతుంటే.. రేవంత్ రెడ్డి ఎందుకు తొందర పడుతున్నట్టు?ఇప్పటికే చాలా అరెస్టులు జరిగిపోయాయి.. ముమ్ముందు జరిగే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ఉపయోగం లేదు. భారత రాష్ట్ర సమితికి జరిగిన నష్టం కూడా లేదు. ఇలా అరెస్టు జరుగుతుంటే.. అలా బెయిల్ వచ్చేస్తోంది. అంత వీక్ గా పోలీసులు కేసులు పెడుతున్నప్పుడు.. ప్రభుత్వం ఇంత హంగామా చేయడం నిజంగా ఎందుకని ప్రశ్న సగటు కాంగ్రెస్ కార్యకర్త నుంచి వినిపిస్తోంది.: ప్రస్తుత ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న తీరు.. వారు బెయిల్ మీద బయటికి వస్తున్న తీరు ఒకింత హైడ్ అండ్ సీక్ గేమ్ ను తలపిస్తోంది. సహజంగా ఈ పరిణామాన్ని ప్రజల్లో సానుభూతిగా మలచుకోవడానికి భారత రాష్ట్ర సమితి రకరకాల ప్రయత్నాలు చేస్తోంది.. అందువల్లే జనంలోకి అక్రమ కేసులు అంటూ బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. ఈ కేసులతో తమకు ఏమి కాదని గులాబీ నేతలకు కూడా తెలుసు. కాకపోతే వారికి కావాల్సింది ప్రచారం.. ప్రజల్లో పెంచుకోవలసిన ఇమ్యూనిటీ.. దానివల్లే తాము బలపడతామని వారికి కూడా తెలుసు.. అందువల్లే ప్రభుత్వం పెట్టే ఏ చిన్నపాటి కేసునైనా సరే గులాబీ నేతలు పెద్దగా ప్రచారం చేసుకుంటున్నారు. సొంత మీడియా, సోషల్ మీడియాలో యోధులు లాగా ప్రజెంట్ చేసుకుంటున్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 13 నెలలు దాటిపోయింది. ఈరోజుకు కూడా గులాబీ అగ్ర నేతలు కేటీఆర్, హరీష్ రావు, కవితను ఫిక్స్ చేసే ఒక కేసును కూడా గట్టిగా పెట్టలేకపోయాడు.. ఆరోపణల వరకు మాత్రమే పరిమితమవుతున్న ఆయన.. ఏ కేసులను బలమైన సాక్ష్యాలను బయట పెట్టలేకపోయారు. అందువల్లే లొట్ట పీస్ కేసు అని కేటీఆర్ అంటున్నాడు. ఏం పీక్కుంటావో పీక్కో అంటూ సవాల్ విసురుతున్నాడు. ఉదాహరణకి ఫార్ములా కేసు తీసుకుంటే.. గవర్నర్ ఆల్రెడీ పర్మిషన్ ఇచ్చారు. ఇందులో ఏసీబీ, ఈడీ ఎంటర్ అయింది. ఈ కేసు వల్ల కేటీఆర్ కు ఏమీ కాదని.. గ్రీన్ కో విరాళాల గురించి కాంగ్రెస్ సోషల్ మీడియాలో మొత్తుకుంటున్నప్పటికీ.. పెద్దగా అందులో కేటీఆర్ బుక్ అయ్యే అవకాశం లేదు. మహా అయితే కొద్దిరోజులపాటు కేటీఆర్ జైల్లో ఉంటాడు.. అంతే అంతకుమించి ఏమీ ఉండదు. మరోవైపు ఎన్నికల బాండ్లు చట్టబద్ధమైనప్పుడు.. గ్రీన్ కో కంపెనీ పై ప్రభుత్వం తీసుకునే చర్యలు ఎలా ఉంటాయనేది ఆసక్తికరం.క్యాబినెట్ ఆమోదం లేకుండానే.. సర్కారు సమ్మతి తెలపకుండానే నిధులు ఇచ్చారనే విషయంపై కేసు పెట్టారు. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కూడా ఇందులో ప్రవేశించింది. కానీ విధానపరమైన లోపాలు వేరు.. అవినీతి అనేది వేరు.. ఈ కేసులో అవినీతిని నిరూపించడం చాలా కష్టమని అధికారులు అంటున్నారు.. కవిత మీద ఆమధ్య ఢిల్లీ మద్యం ముడుపుల కేసు నమోదయింది. చివరికి ఆమెకు బెయిల్ వచ్చింది. అయితే అన్ని రోజులు ఆమె జైల్లో ఉండడం రేవంత్ ఘనత కాదు.. కానీ ఆ కేసు తర్వాత.. బెయిల్ మీద వచ్చి విడుదలైన తర్వాత కవిత మరింత బలోపేతమైంది. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో తిరుగుతోంది. ఇలా కేసులు పెట్టడం ద్వారా గులాబీ నేతల మీద క్షేత్రస్థాయిలో ప్రజల్లో సానుభూతి పెరుగుతుంది అంటే.. ఈ ప్రశ్నకు సమాధానం లభించడం కష్టమే.ఉదాహరణకు పాడి కౌశిక్ రెడ్డి ఉదంతాన్ని పరిగణలోకి తీసుకుంటే.. పోలీసులు అరెస్టు చేసి హడావిడి చేశారు.. అత్యంత వీక్ గా రిమాండ్ రిపోర్ట్ రెడీ చేశారు. ఈ మాత్రం దానికి రచ్చ రచ్చ చేశారు.. బెయిల్ ఇచ్చే కేస్ అయితే.. ఎందుకు అరెస్ట్ చేశారో పోలీసులకే తెలియాలి. కౌశిక్ రెడ్డి దారుణంగానే మాట్లాడుతున్నాడు. దురుసుగా వ్యవహరిస్తున్నాడు. అలాంటి వాళ్ళ జోలికి రేవంత్ వెళ్లకపోవడమే మంచిది. ఐనా కాగల కార్య కౌశిక్ రెడ్డి తీర్చుతుంటే రేవంత్ రెడ్డి తొందరపడటం నిజంగా హాస్యాస్పదం. స్థూలంగా చెప్పాలంటే నేటికి రేవంత్ రెడ్డికి అధికారుల మీద పట్టు దొరకలేదు. ఎప్పటికప్పుడు కేసులు వివరాలు గులాబీ నేతలకు వెళ్లిపోతున్నాయి. ఈ లెక్కన చూస్తే రేవంత్ ఎలాంటి అడుగులు వేసినా.. కష్టమే.. ఎందుకంటే ఇంటిగుట్టు లంకకు చేటు.

# బనకచర్ల ప్రాజెక్టుపై రేవంత్ పోరుబాట

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** జనవరి 16, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీతోపాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాలని నిర్ణయించింది. విభజన చట్టం ప్రకారం ఏదైనా నదిపై ప్రాజెక్టు నిర్మించాలంటే పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని అది ఇవ్వకుండానే ప్రాజెక్టు ప్రకటన చేశారని ఆగ్రహంతో ఉంది తెలంగాణ.బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాల మధ్య తాజా వివాదానికి కారణమయ్యేలా ఉంది. దీనిపై పోరాటం చేయాలని రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయించింది. నదుల అనసంధానం చేస్తామని ఇప్పటికే ప్రటించిన చంద్రబాబు ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును ప్రకటించారు. తమను సంప్రదించకుండా ఇలా ప్రాజెక్టు ప్రకటించడంపై అప్పట్లోనే అభ్యంతరం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీనిపై కేంద్ర స్థాయిలో పోరాటానికి సిద్ధమైంది. ఏపీ చేపట్టే నదుల అనుసంధాన ప్రాజెక్ట్ బనకచర్లపై అభ్యంతరం చెబుతూ కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఘాటైన లేఖ రాయాలని అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ఎందుకు అభ్యంతరం చెబుతోంది... అనే వివరాలు తెలియజేస్తూ లేఖలు రాయాలని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా, ఏ నదిపైనైనా ప్రాజెక్టు చేపడితే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీసహా పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని ఏపీ పునర్విభజన చట్టం స్పష్టం చేస్తోందని అంటోంది తెలంగాణ. ఇదే విషయాన్ని లేఖలో రాయాలని నిర్ణయించారు. నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి బనకచర్లపై అభ్యంతరం తెలియజేస్తూ లేఖ రాయాలని అధికారులు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. కృష్ణా నదీ జలాల విషయంలో కూడా రాజీ పడే ప్రసక్తి వద్దని సూచించారు. ట్రిబ్యునల్స్‌లో గట్టి వాదనలు వినిపించాలని స్పష్టంచేశారు. ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3 ప్రకారం జలాలు కేటాయించేలా వాదించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ముప్పు అంశంపై కూడా హైదరాబాద్ ఐఐటీతో చేయిస్తున్న స్టడీ విలైనంత త్వరగా పూర్తి చేయాలని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులు, వాటి అనుమతుల విషయంలో ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం రేవంత్ రెడ్డి.

# అరెస్ట్ చేస్తున్నారు... వదిలేస్తున్నారు...
## కేటీఆర్ కు సేమ్ ఫార్ములా

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** జనవరి 16 తెలంగాణ పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారో .. లేకపోతే వ్యూహం లేక వ్యవహరిస్తున్నారో బీఆర్ఎస్ నేతలకు అర్థం కావడం లేదు. కొన్ని కేసుల్లో బీఆర్ఎస్ నేతల్ని అరెస్టు చేస్తున్నారు.కానీ వారిని జైలుకు పంపడం లేదు. వారిపై బెయిలబుల్ సెక్షన్లు మాత్రమే పెడుతున్నారు. దాంతో రిమాండ్ కు పంపేందుకు జడ్జిలు తిరస్కరించి బెయిల్ ఇస్తున్నారు. ఇలా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డిని చాలా సార్లు అరెస్టు చేశారు.కానీ బెయిలబుల్ సెక్షన్లే పెట్టారు.అరెస్టు చేసిన అన్ని సార్లు బయటకు వచ్చారు. ఓ సారి ఎర్రోళ్ల శ్రీనివాస్ నూ అరెస్టు చేశారు ఆయనకు బెయిల్ ...రిమాండ్ కు వెళ్లకుండానే లభించింది. ఎర్రోళ్ల శ్రీనివాస్, పాడికౌశిక్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం పేరుతో కాస్త దూకుడుగా వ్యవహరిస్తున్నారు. పాడికౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్ లోనే హంగామా చేశారు. పోలీసు అధికారులతో దురుసుగా ప్రవర్తించారు. తర్వాత కరీంనగర్‌లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తోనూ అంత కంటే ఎక్కువగా ప్రవర్తించారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ కూడా అలాగే చయడంతో అరెస్టు చేశారు. వీరెరిపైనా కఠినమైన సెక్షన్లు పెట్టలేదు. కానీ అరెస్టులు చేశారు. అలాంటి సెక్షన్లతో రిమాండ్‌కు పంపరని ఆ పోలీసులకు తెలియదా అంటే.. తెలియదని ఎలా అనుకోగలం. మరి ఎందుకు అలా చేస్తున్నారు ?. ఇదే సందేహం బీఆర్ఎస్ నేతలకూ వస్తోంది. తమను జైలుకు పంపాలంటే పెద్ద విషయం కాదు కానీ ఎందుకు ఇలా చేస్తున్నారని అనుకుంటున్నారు. పాడి కౌశిక్ రెడ్డి రాజకీయ వ్యవహారశైలి భిన్నంగా ఉంది. ఆయన నేరుగా ముఖ్యమంత్రిని ధూషిస్తున్నారు. ఇతర వ్యవహారాల్లో దాడులకు తెగబడినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇలా ఓ ముఖ్యంత్రిని దూషిస్తే..ఏదో ఓ కేసులో అరెస్టు చేయడం పెద్ద విషయం కాదు. అలా చేస్తారని తెలిసిక కూడా పాడి కౌశిక్ రెడ్డి దూకుడుగా ఉంటున్నారు. అంటే కాంగ్రెస్ ను రెచ్చగొడుతున్నారని అనుకోవచ్చు. బీఆర్ఎస్ నేతలు.. పాడికౌశిక్ రెడ్డి కలిసి..అరెస్టుల కోసం వ్యూహం పన్నినట్లుగా భావిస్తున్నారు.అందుకే అరెస్టులు చేస్తున్నారు కానీ జైలు వరకూ వెళ్లనీయడం లేదని.. ఆ తర్వాత జరిగే రాజకీయానికి అవకాశం లేకుండా చేస్తున్నారన్న వాదన వినిపిస్తోంది. ఇదే ప్లాన్ ను రేవంత్ ప్రభుత్వం కేటీఆర్ విషయంలోనూ పాటిస్తోంది. ఎన్నో రోజులుగా ఇదిగో కేటీఆర్ అరెస్టు..అదిగో కేటీఆర్ అంటున్నారు కానీ ఇప్పటి వరకూ అరెస్టు చేయలేదు. కేటీఆర్ ను అన్ని రకాల న్యాయపరమైన అవకాశాల్ని ఉపయోగిచుకునేలా చేశారు. చివరికి సుప్రీంకోర్టులోనూ ఆయనకు ఊరట లభించలేదు. ఎప్పుడు అరెస్టు చేస్తారోనని కేటీఆర్ కూడా వెయిటింగ్ చేస్తున్నారు.దానికి తగ్గట్లుగా రాజకీయం చేసేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేసుకుందని చెబుతున్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు కూడా రిలీఫ్ ఇవ్వకపోవడంతో ఆయనను అరెస్టు చేయడానికి ఎలాంటి ఆటంకాలు లేవు.కానీ ఎప్పుడు అరెస్టు చేస్తారన్నది సస్పెన్స్ గానే ఉంది. మొత్తంగా కాంగ్రెస్ సర్కార్ అరెస్టుల వల్ల పొలిటికల్ లాస్ లేకుండా... ఇతరులకు పొలిటికల్ గెయినింగ్ లేకుండా చూసేలా వ్యూహం పన్నుతోందని అనుకోవచ్చు.

# 26 నుంచి రేషన్ కార్డులు

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** జనవరి 16, తెలంగాణలో కొత్త రేషన్ కార్డులు జారీ.. ఎవరికి వస్తాయి? ఎవరికి రావంటే..కొత్త మార్గదర్శకాలు ఇవీతాజాగా తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ నెల 26 నుండి పౌర సరఫరాల శాఖ-ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేయబడతాయి. దీనితో, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసిందనే చెప్పాలితెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి కొన్ని సంవత్సరాలు అయింది.

గతంలో పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేయలేదు. దీనితో కనీసం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనైనా రేషన్ కార్డులు వస్తాయని కార్డు లేని వారు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కొత్తగా పెళ్లైన వారు, కుటుంబాలు విడిపోయిన వారు చాలా కాలంగా రేషన్ కార్డుల కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. రేషన్ కార్డులు దాదాపు అన్ని ప్రభుత్వ పథకాలకు అనుసంధానించబడటంతో, దీనికి ప్రాముఖ్యత పెరిగింది. ఈ సందర్భంలో నిన్న పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి కూడా ప్రకటించారు తెలంగాణ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ నెల 26 నుండి పౌర సరఫరాల శాఖ-ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ చేయబడతాయి. దీనితో, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసిందనే చెప్పాలి. క్యాబినెట్ సబ్-కమిటీ సిఫార్సుల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుంది. దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను క్షేత్ర ధృవీకరణ కోసం జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు పంపుతారు. మండల స్థాయిలో, యూఎల్బీలోని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యత వహిస్తారు. ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శించి, చదివి చర్చించి, ఆపై ఆమోదిస్తారు. ఆహార భద్రతా కార్డులలో సభ్యుల చేర్పులు, మార్పులు చేయబడతాయి. ఈ నెల 26 నుండి అర్హత కలిగిన కుటుంబాలకు పౌర సరఫరాల శాఖ కొత్త ఆహార భద్రతా కార్డులను జారీ చేస్తుంది.హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల అమలుపై అధికారులతో చర్చించారు.

ఇందులో కొత్త రేషన్ కార్డులపై కీలక విషయం వెల్లడించారు. ముఖ్యమైన తేదీలను వెల్లడించారు. కొత్త రేషన్ కార్డుల కోసం జనవరి 16 నుండి 20 వరకు తెలంగాణ అంతటా ఫీల్డ్ వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. 21 నుండి 24 వరకు గ్రామ, వార్డు సమావేశాల్లో లబ్ధిదారుల ముసాయిదా జాబితాను ఉంచి, ప్రజల అభిప్రాయం తీసుకుంటామన్నారు. జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని ఆయన వెల్లడించారు. రేషన్ కార్డు దరఖాస్తులకు గతంలో ఉన్న నిబంధనలే వర్తిస్తాయని ఆయన అన్నారు.

# ఆ నాలుగు మండలాలకు మహర్ధశ

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:జనవరి 16,** హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. ఇప్పటికే అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నగరంలో పెట్టుబడులు పెట్టాయి. మరికొన్ని సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నాయి. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ సిటీలు గణనీయమైన అభివృద్ధిని సాధించాయి. నగర విస్తరణలో భాగంగా రేవంత్ సర్కార్ ఫోర్త్ సిటీ పేరుతో ఫ్యూచర్ సిటీని ప్లాన్ చేస్తోంది. అందుకు సంబంధించిన కార్యచరణ ప్రారంభించింది. రాష్ట్రంలో కొత్తగా ఐటీ సంస్థలు, పరిశ్రమలను స్థాపించేందుకు సర్కార్ శరవేగంగా ప్రణాళికలను రెడీ చేస్తోంది. ఫోర్త్ సిటీ చుట్టూ వీటిని ఏర్పాటు చేసేందుకు వీలుగా ప్రభుత్వ, పట్టా భూముల వివరాలను సేకరించేందుకు ఇప్పటికే రెవెన్యూ అధికారుల కసరత్తు చేస్తున్నారు.రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ఆరు మండలాల్లో ఈ పరిశ్రమలు స్థాపించనున్నారు. ఔటర్‌కు సమీపంలోని కొన్ని, ఎయిర్‌పోర్టుకు దగ్గరగా మరికొన్ని ప్రాంతాలను ఇప్పటికే అధికారులు పరిశీలించారు. ఆరు మండలాల్లో కొన్ని గ్రామాలను సూత్రప్రాయంగా ఎంపిక చేశారు. గత ప్రభుత్వం పరిశ్రమలకు స్థలాలిచ్చి ఇప్పటికీ కార్యకలాపాలు కొనసాగించకపోతే వాటిని వెనక్కితీసుకునేందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రెవెన్యూ అధికారులు నిర్ణయించారు. ఫోర్త్ సిటీకి పదిహేను కిలోమీటర్ల విస్తీర్ణంలో కొత్తగా పరిశ్రమలు, టెక్స్‌టైల్ హబ్‌లను ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు.ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమీపంలో ఫాక్స్‌కాన్ సంస్థ ఆపిల్ ఫోన్ విడిభాగాల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే షాబాద్ మండలంలో ఎలక్ట్రిక్ ఈవీ బస్సుల తయారీ, టెక్స్‌టైల్స్ పరిశ్రమలు ఇప్పటికే తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. కొత్తగా ఆయా ప్రాంతాల్లో ఐటీ, పరిశ్రమల హబ్‌లతో పాటు ఎడ్యుకేషన్ ఇనిస్ట్యూషన్స్, గేమింగ్ జోన్స్, రెస్టారెంట్లను ప్రారంభిస్తే రానున్న నాలుగైదేళ్లలో అక్కడ కూడా అభివృద్ధి వేగవంతమవుతుందని అధికారులు భావిస్తున్నారు. చేవెళ్ల, ఇబ్రహీంపట్నం, మేడ్చల్, ఘట్‌కేసర్, శేరిలింగంపల్లి, మహేశ్వరం మండలాల పరిధుల్లో ప్రభుత్వ స్థలాల వివరాలను అధికారులు ఇప్పటికే సేకరించారు. ఒక్కో ప్రాంతంలో కనీసం 1000 ఎకరాలు సేకరించాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. సెజ్ తరహాలో ఒకేచోట 200, 300 ఎకరాలు సేకరించాలని భావిస్తున్నారు. పరిశ్రమలు, ఐటీ సంస్థలకు సమీపంలో ప్రభుత్వ స్థలాలను అభివృద్ధి చేస్తే అక్కడ ఉద్యోగులు, కార్మికులు నివాసముండేందుకు వీలుంటుందని అధికారులు భావిస్తున్నారు. ఐటీ సంస్థలు, పరిశ్రమల స్థాపన కోసం ప్రభుత్వం కేటాయించే భూములు అన్ని అవసరాలకు అనుకూలంగా ఉండేలా అధికారులు చూస్తున్నారు. కాగా, పైన చెప్పిన ఆరు మండలాల్లో ఐటీ సంస్థలు, పరిశ్రమలు వస్తే వాటికి మహర్దశ పట్టనుంది. ఊహించనంతగా అభివృద్ధి జరుగుతుంది.

# కొత్త పథకాలపై ఫీల్డ్ సర్వే...

**నిజామాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** జనవరి 16,తెలంగాణ ప్రభుత్వం మరో నాలుగు కొత్త పథకాలు ప్రారంభించేందుకు సిద్ధమైంది. జనవరి 26 నుంచి రైతు భరోసా పంట పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను తీసుకురానున్నారు. ఈ నేపథ్యంలో వీటికి సంబంధించి లబ్ధిదారుల జాబితా తయారీకి ప్రభుత్వం నేటి నుంచి ఫీల్డ్ సర్వే చేపట్టనుంది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి అధికారులను ఆదేశించారు. ఈ నెల 21నుంచి 24 వరకు గ్రామసభలు, డేటా ఎంట్రీ చేయనున్నారుఈ డేటా ఆధారంగా 25న తుది జాబితాకు మంత్రులు ఆమోదం తెలపనున్నారు. అనంతరం రిపబ్లిక్ డే జనవరి 26న పథకాలను సీఎం రేవంత్ ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు అధికారులు కీలక సూచనలు ఇచ్చారు. వెరిఫికేషన్‌లో భాగంగా అధికారులు ఇండ్లకు సర్వే కోసం వస్తారని.. గ్రామ ప్రజలు అందుబాటులో ఉండాలని సూచిస్తున్నారు. గ్రామ కార్యదర్శి ద్వారా ప్రజలకు ఇప్పటికే సమాచారం తెలియజేశారు. నేటి నుంచి ఈనెల 20 వరకు వెరిఫికేషన్ ఉంటుందని చెప్పారు.రైతు భరోసా పథకం కింద రైతులకు పంట పెట్టుబడి సాయం అందించనున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో ఎకరాకు రూ.10 వేలు జమ చేయగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ. 12 వేలు రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. అందుకు సంబంధించిన కసరత్తు, విధివిధానాల రూపకల్పన జరుగుతోంది. సాగులో ఉన్న ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట పెట్టుబడి సాయం అందిస్తామని సీఎం రేవంత్ ఇప్పటికే ప్రకటించారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రాష్ట్రంలో భూమిలేని నిరుపేద రైతు కూలీలకు ఆర్థిక సాయం అందించనున్నారు. ఒక్క కుటుంబానికి ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం చేయనుండగా.. ఉపాధి హామీ పథకంలో చేసిన పని ఆధారంగా అర్హులను గుర్తించేందుకు కసరత్తు చేస్తున్నారు. జనవరి 26న తొలి విడతగా రైతు కూలీల అకౌంట్లలో రూ.6 వేలు జమ చేయనున్నట్లు తెలిసింది.ఇక ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం చేయనున్నారు. మొ?త్తం నాలుగు విడతల్లో రూ.5 లక్షల సాయం అందిచనునన్నారు. తొలి విడతలో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లను కేటాయించనున్నారు. తొలి దశలో నిరుపేదలకు అవకాశం ఇస్తామని సర్కార్ ప్రకటించింది. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయక చాలా ఏళ్లు గడుస్తున్న నేపథ్యంలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు. దాదాపు 30 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.

# 21న వినుకొండలో ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా ప్రధమ మహాసభలు
## ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని




వినుకొండ, సుదీర్ఘ చరిత్ర కలిగిన అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్ ) రాష్ట్ర 22వ మహాసభలు శ్రీకాకుళం జిల్లాలో ఫిబ్రవరి 6 వ తేదీ నుంచి 9వ తేదీన వరకు జరుగుతున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా ఏఐవైఎఫ్ ప్రధమ మహాసభలు ఈ నెల 21వ తేదీన వినుకొండ పట్టణంలో భారీ ర్యాలీతో పాటు శివయ్య స్తూపం సెంటర్లో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ మహాసభకు ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు హాజరవుతారని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని తెలిపారు. రాష్ట్ర మహాసభల గోడ పాత్రాలను ఆవిష్కరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, అమరావతి రాజధానిని ఫ్రీ జోన్ గా చేయాలని విశాఖ ఉక్కు పరిశ్రమను పరిరక్షించాలని కడపలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని, రాష్ట్రంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భవిష్యత్తు పోరాటాలు రూపొందించుకొని ముందుకు సాగడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు షేక్ గౌస్,ఖాసిం, మరియబాబు,మనోహర్, అభిషేక్, యునూష, లాజర్, ఏఐవైఎఫ్ మాచర్ల ఏరియా కార్యదర్శి రంగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 3 పథకాలకు 30 వేల కోట్లు... నిధులు ఎలా... 26 టెన్షన్

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి: జనవరి 16,** 26 జనవరి. ఈ డేట్ గుర్తొస్తేనే కంగారు పడుతోందట కాంగ్రెస్ సర్కార్. గణతంత్ర్య దినోత్సవం, రాజ్యాంగం అమలైన రోజైన జనవరి 26 నుంచి పలు కీలక పథకాలను అమలు చేస్తామని ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి. రైతు భరోసా, ఇందిరమ్మ రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మూడు పథకాలకు వేల కోట్ల రూపాయలు అవసరం ఉండగా ప్రభుత్వ ఖజానాలో మాత్రం అంత డబ్బు లేదట.కాంగ్రెస్ హామీ ఇచ్చిన గ్యారెంటీల అమలుతో పాటు ఉద్యోగుల జీతాలు-పెన్షన్లు, రోటీన్‌గా జరిగి అభివృద్ధి సంక్షేమ పథకాలకే నిధులు సరిపోవడం లేదట. పైగా గత ప్రభుత్వాలు చేసిన అప్పులకు వడ్డీలు, నెలవారి వాయిదాలు చెల్లించే సరికే కాంగ్రెస్ సర్కార్‌కు తలప్రాణం తోకకు వస్తోందట.రైతులకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు ఏడాదికి 12 వేల రూపాయలను ఇస్తామని ప్రకటించింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలాగా భూములన్నింటికీ కాకుండా వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇస్తామంటున్నారు. ఆ లెక్కన చూసుకున్నా తెలంగాణలో దాదాపు కోటీ 40లక్షల ఎకరాల భూములు వ్యవసాయ యోగ్యంగా ఉన్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.అంటే రైతు భరోసా మొదటి విడత జనవరి 26 ప్రారంభిస్తే ఎకరానికి 6 వేల రూపాయల చొప్పున దాదాపు కోటీ 40లక్షల ఎకరాలకు దాదాపు 8,400 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని వ్యవసాయ శాఖ అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది.ఇక జనవరి 26 నుంచి భూమి లేని వ్యవసాయ రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయల చొప్పున ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణలో మొత్తం 1.16 కోట్ల కుటుంబాలు ఉన్నాయని నిర్వహించిన ఇంటింటి సర్వేలో తేలింది. వీరిలో నిరుపేదలను గుర్తించేందుకు జాతీయ ఉపాధి హామీ కూలీ గుర్తింపు కార్డును ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.తెలంగాణలో మొత్తం 53 లక్షల మందికి ఉపాధి హామీ గుర్తింపు కార్డులున్నా, వారిలో 32 లక్షల మంది మాత్రమే రోజూ కూలీ పనులకు వెళ్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయట. ఈ కార్డుదారుల్లో దాదాపు 22 లక్షల మందికి భూమి లేదని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. వీరికి రైతు భరోసా కింద మొదటి విడతలో 6వేల చొప్పున ఆర్థిక సాయం చేస్తే 1,320 కోట్ల రూపాయలు అవసరం అవుతాయి.రైతు కూలీలను అర్హులుగా గుర్తించే విషయంలో డైలమాలో ఉందట సర్కార్. ఉపాధి హామీ కూలీల్లో సగం మందిని తప్పిస్తే వారిలో వ్యతిరేకత వస్తుందని, దాని ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందని రేవంత్ సర్కార్ భావిస్తోందట. ప్రస్తుతం ఉపాధి హామీ కూలీలుగా ఉన్న రైతు కూలీలు 46 లక్షల మందికి ఏడాదికి 12 వేల చొప్పున చెల్లిస్తే 5వేల 200 కోట్లు అవసరం అవుతాయి. అంటే మొదటి విడతలో 6వేల చొప్పున ఇచ్చి 2వేల 600 కోట్లు కావాలి. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఇంత పెద్ద మొత్తంలో నిధులను చెల్లించే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం లేదంటున్నారు అధికారులు.

ఇక జనవరి నెలాఖరు నుంచి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.

ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామంటున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం తెలంగాణలో దాదాపు 84 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఇళ్లను మంజూరు చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.ఒక్కో ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల ఆర్థిక సాయంలో భాగంగా మొదటి విడతలో లక్ష రూపాయల చొప్పున చెల్లించినా 5 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. అంటే రైతు భరోసాకు 8వేల 400 కోట్లు, రైతు కూలీలకు 1,320 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లకు 5వేల కోట్లు..మొత్తం కలిపి దాదాపు 15 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయి. ఇక జనవరి 26 తర్వాత నాలుగు రోజులకే ఫిబ్రవరి 1న ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు మరో 4వేల 500 వేల కోట్లు కావాలి. అంటే తెలంగాణ సర్కార్‌కు ప్రస్తుతం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు అవసరం.ప్రజల్లో నమ్మకం పోతుందని, ప్రతిపక్షాలకు అస్త్రంగా మారతామనే ఆందోళన..ఇక రోటీన్‌గా జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కూడా డబ్బులు కావాల్సిందే.

అందుకే జనవరి 26 వస్తోందంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం కంగారు పడుతోందట. ఈ నేపథ్యంలోనే ఖజానాను నింపుకునేందుకు ఉన్న అన్ని మార్గాలను అన్వేషిస్తున్నారని సచివాలయ వర్గాలు చెబుతున్నాయి.ఏడాది కాలంగా నానుతూ వస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను జనవరి 26న ప్రారంభించకపోతే ఇటు ప్రజల్లో నమ్మకం కోల్పోవడంతో పాటు, ప్రతిపక్షాలకు అస్త్రంగా మారుతామని రేవంత్ సర్కార్ ఆందోళన చెందుతోందట.

ఎలాగైనా ఖజానాకు 20 వేల కోట్ల రూపాయలను జమచేసి మాటిచ్చినట్లు ఆయా పథకాలను అమలు చేసి తీరాల్సిందేనన్న పట్టుదలతో ఉన్నారట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మరి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను సమీకరించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుందా లేదా తెలియాలంటే జనవరి 26వరకు వెయిట్ చేయాల్సిందే.

# నిస్సహాయులుగా మార్చే పెట్టుబడిదారీ వ్యవస్థ

ఉత్పత్తి, సామాజిక పునరుత్పత్తిలో ఇమిడి ఉండే వేతన, వేతన రహిత శ్రమ పెట్టుబడి సంచయానికి దోహదం చేస్తుంది. సరుకులు, సేవల ఉత్పత్తికి అవసరమైన శ్రామికశక్తి ఒనగూడడానికి సామాజిక పునరుత్పత్తి సంవిధానం తోడ్పాటు ఇస్తుంది.భారీ ఎత్తున జరిగే సరుకుల ఉత్పత్తిని పెట్టుబడిదారీ వ్యవస్థగా నిర్వచిస్తుంటారు. శ్రామికశక్తిని సరుకుగా మార్చడం పెట్టుబడిదారీ వ్యవస్థ లక్షణం. ఈ క్రమంలో సమాజంలోని శ్రామికులు నిస్సహాయంగా తయారయ్యే పరిస్థితులను నిరంతరాయంగా సృష్టిస్తూ ఉంటుంది పెట్టుబడిదారీ వ్యవస్థ. కార్మికులు తమ శ్రమశక్తిని అమ్ముకున్నందుకు బదులుగా జీతం స్వీకరిస్తారు. కాబట్టి ఇది చెల్లుకు చెల్లు అన్న రీతిలో ఎంత మాత్రం నిర్బంధపూరితం కాని సర్వసాధారణ అంశంగా పైకి కనబడుతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలు ఎవరి ఆధీనంలో ఉంటాయో ఆ యాజమానులకు అదనపు విలువ గడించి పెట్టేలా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తారు. యజమానులు లాభాలు, సంపదా పోగేసుకుంటూ ఉంటే కార్మికులు మాత్రం నానాటికీ పేదరికంలోకి జారిపోతూ ఉంటారు. ఉత్పత్తి సాధనాల మీద కార్మికులను హక్కులు లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆదిమ పెట్టుబడి సంచయం ద్వారా అంటే నిర్బంధపూరిత విధానాల ద్వారా శ్రామికులను నిస్సహాయంగా మార్చడం అనేది ఇంకో పద్ధతి. ఇందులో ప్రత్యక్ష ఉత్పత్తిదారుడిని బలవంతంగా ఉత్పత్తి సాధనాల నుండి వేరు చేసి, ఈ ఉత్పత్తి సాధనాలను పెట్టుబడిగా మలిచి కార్మికులకు తమ శ్రమశక్తిని అమ్ముకోవడం మినహా మరో గత్యంతరం లేని పరిస్థితి సృష్టిస్తారు. అందుకే పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామికీకరణ ప్రధాన ధోరణిగా కొనసాగుతుంది. అంటే కార్మికులు తమ శ్రమ శక్తిని అమ్ముకుని బదులుగా జీతాలు అందుకుంటారు.

పెట్టుబడిదారీ వ్యవస్థ ముదిరాక శ్రామికీరణ మూలంగానే కార్మికులు నిస్సహాయులుగా మారతారని అనుకోనక్కరలేదు. ఎందుకంటే పెట్టుబడి ప్రత్యక్షంగా కార్మికులను పనిలో పెట్టుకోదు. అయితే పెట్టుబడి సంచయం జరిగే క్రమంలో శ్రమశక్తిని కల్పించడానికి కూడా శ్రమ చెయ్యాల్సి ఉంటుంది. ఈ శ్రమ వేతన రహిత శ్రమ కాబట్టి దీనికి పెద్దగా గుర్తింపు ఉండదు. వంట చెయ్యడం, పిల్లలను సాకడం, ఇంట్లో ముసలివాళ్ళకు సేవ చెయ్యడం, కుటుంబంలో సభ్యులందరి మంచి చెడ్డలు చూసుకోవడం ఇవన్నీ ప్రతి ఇంట్లో ఆడవాళ్ళు చేసే పైసా ప్రతిఫలం లేని చాకిరేయే. ఇది ఇంటి పని అని సరిపెడుతున్నారు. కానీ ఇది వేతన రహిత శ్రమ అని వర్ధమాన దేశీల్లోనే కాదు అభివృద్ధి చెందిన దేశాల్లోనూ గుర్తిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. 'కుటుంబ ఆదాయం' అనేది విచ్ఛిన్నం కావడం, సంఘటిత రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, మానవ శ్రమకు బదులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంతో అటు అభివృద్ధి చెందిన దేశాల్లోనూ, ఇటు వర్ధమాన దేశాల్లోనూ వివిధ తరగతుల్లో వేర్వేరు కారణాల రీత్యా వేతన రహిత శ్రమ పెరుగుతూ వస్తున్నది.

పెట్టుబడి సంచయానికి ఉత్పత్తి, వినియోగం ఈ రెండూ కీలక అవసరాలే. పెట్టుబడిదారులు ముడిసరుకులు, యంత్రాలు, కార్మికుల శ్రమను కొనుగోలు చేయడానికి పెట్టుబడి పెడతారు. ఉత్పత్తి అయ్యే క్రమంలో అదనపు విలువ ద్వారా పెట్టుబడిదారులకు లాభాలు ఒనగూరుతాయి. అయితే ఈ లాభం పెట్టుబడిదారుడి సొంతం కావాలంటే ఉత్పత్తి అయిన సరుకు మార్కెట్‌లో అమ్ముడుపోవాలి. ఇది జరగాలంటే వాణిజ్య పెట్టుబడి అంటే వాణిజ్యపు ప్రకటనలు, సరుకులు, అమ్మే వ్యాపారులు అవసరం. ఉత్పత్తి అయిన సరుకులు మార్కెట్‌లో అమ్ముడయ్యేందుకు వీలుగా పెట్టుబడిదారుడు వాణిజ్య అవసరాల కోసం అదనపు విలువలో కొంత భాగాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియలో శ్రమశక్తి ఇమిడిపోయింది. పెట్టుబడిదారుడు అదనపు విలువను లాభంగా మార్చుకోవడంలో నష్టాన్ని నివారించుకోవడానికి గాను వేతన శ్రమకు బదులు వేతన రహిత శ్రమను వినియోగించుంటారు. కుటుంబ వేతనం విచ్ఛిన్నం కావడంతో ఒక్క జీతంతో కుటుంబ పోషణ గడిచే పరిస్థితి ఉండదు. పూట గడవడం కోసం ఇంట్లో ఆడవాళ్లు కూడా పని వెతుక్కోవాల్సి వస్తుంది. లేదా ఇంట్లో మగ మనిషి పని కోసం పరాయి ఊళ్లోకి వలస వెళితే, మహిళలు ఇంటిపట్టునే ఉండి కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ వేతనరహిత శ్రమ చేయాల్సి వస్తుంది. పట్టణ ప్రాంతాల్లో కూడా వినియోగక్రమంలో కొనుగోలుదారులు వేతనరహిత శ్రమను అందించడం గణనీయంగా పెరిగింది. తద్వారా పెట్టుబడిదారు వాణిజ్య పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకుంటాడు.బట్టల షాపుల్లో, డిపార్ట్‌మెంట్ స్టోర్లలో ఇతరేతర షోరూముల్లో సేల్స్ సిబ్బందిని గణనీయంగా తగ్గించివేశారు. వెండింగ్ మిషన్లు, టెల్లర్ కౌంటర్లు ఏర్పాటు చేయడం, ఖాతాదారులకు సెల్ఫ్ సర్వీస్ అలవర్చడం ద్వారా రిటైల్ ఖర్చులు తగ్గించుకుంటున్నారు. అంటే వేతన రహిత శ్రమను ప్రజాక్షేత్రంలో కూడా విస్తృతపరిచి అమ్మకాల వ్యయాన్ని తగ్గించుకుంటున్నారు.

వాస్తవం ఏమిటంటే వివిధ రూపాల్లో వేతనరహిత శ్రమను పెంపొందిస్తున్నా తద్వారా ప్రత్యక్షంగా లాభాలను ఉత్పత్తి చేయలేరు. వేతన కార్మికుల నుండి ఎంత ఎక్కువగా శ్రమ దోపిడి చేస్తే అంత ఎక్కువ అదనపు విలువను పిండుకుంటుంది పెట్టుబడి. అయితే వివిధ రూపాల్లోని వేతన రహిత శ్రమ.. శ్రమ శక్తిని మరింత చౌకగా మారుస్తుంది. అలాగే పంపిణీ వ్యయాన్ని తగ్గించి మరింత అదనపు విలువ పిండుకోవడానికి వీలవుతుంది. వేతన కార్మికుల సంఖ్యను తగ్గించే, వేతనరహిత శ్రమను అందించే మిషన్లు ప్రవేశపెట్టడం ద్వారా తగ్గించుకుంటూ పోవడంద్వారా నిరుద్యోగం ప్రబలడానికి, కార్మికుల ఉమ్మడి బేరసారాల శక్తి తగ్గిపోవడానికి దారితీస్తుంది. కాబట్టి వేర్వేరు పరిస్థితులలో వేతనశ్రమ, వేతన రహిత శ్రమ మధ్య ఉన్న చలన సూత్రాలను పెట్టుబడి సంచయ స్వభావం నిర్ణయిస్తుంది. లాభాల హెచ్చింపుకు దోహదం చేస్తుంది. వర్ధమాన దేశాల్లోని స్వయం ఉపాధి కార్మికులు చౌక మార్కెట్లలో అమ్ముడుపోయే సరుకులు, సేవలు ఉత్పత్తి చెయ్యడం ద్వారా శ్రామికశక్తి పునరుత్పాదకతకు అవసరమయ్యే వ్యయాన్ని కట్టడి చేసేందుకు చూస్తారు. అలాగే సంఘటిత రంగంలో కాంట్రాక్టీకరణ ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవచ్చు. తద్వారా ఉత్పత్తి, సామాజిక పునరుత్పత్తి రంగాల రెండింటికీ వేతనేతర శ్రమ తోడ్పాటు ఇస్తుంది. వేతన శ్రమ, వేతనేతర శ్రమలు ప్రధాన వేతన ఆదాయానికి ఎలా తోడ్పడతాయనేది ఆయా వర్గాలవారీగా, వేర్వేరుగా ఉంటుంది. శ్రామిక కుటుంబాలలో కుటుంబ వేతనం మీద అంటే ఒక వేతనం మీద ఆధారపడి కుటుంబ పోషణ గడిచే పరిస్థితి లేదు. నిజవేతనాలు స్థంభించిపోవడమో, దిగజారి పోవడం మూలంగానో కుటుంబ పోషణ కోసం మహిళలు కూడా శ్రామిక శక్తిలో భాగస్వామ్యం కావడం నానాటికీ పెరుగుతూ వస్తుంది. ఈ విధంగా కుటుంబంలో ఇద్దరూ పని చేయాల్సి రావడంతో వేతన రహిత శ్రమ అంటే ఇంటి పనులు, బిడ్డల సంరక్షణ వంటి బాధ్యతలు పలుచబడతాయి. ఉన్నత మధ్య తరగతి వర్గాల్లో ఈ పనులు చేసేందుకు పని మనుషులను పెట్టుకుంటారు. అంటే వేతన రహిత శ్రమ స్థానాన్ని వేతన శ్రమ భర్తీ చేస్తుంది. అదే ధనిక దేశాల్లో అయితే ఇంటి సనులు చక్కబెట్టడానికి రకరాల గృహోపకరణ సాధనాలు అందుబాటులోకి వచ్చాయి. అయితే ఇవి కొనే స్థోమత, వీటిని వినియోగించగలిగే సమయం ఉన్న వారికే ఉపయోగకరం. అంటే ధనిక కుటుంబాల వేతన రహిత శ్రమ సామాజిక పునరుత్పత్తి కార్యకలాపాల వ్యయాన్ని తగ్గించడానికి దోహదపడుతుంది. అదే శ్రామిక కుటుంబాల్లో అయితే వాళ్ళ ఆదాయాలు కుటుంబ పోషణకీ బొటాబొటిగా సరిపోతాయి కాబట్టి ఇంటి పనుల కోసం వేరే మనుషులను పెట్టుకునే పరిస్థితి ఉండదు. పర్యవసానంగా వేతన రహిత శ్రమ కుంచించుకుపోయి సామాజిక పునరుత్పత్తి క్రమం అంతే పిల్లల ఆరోగ్యం, చదువులు మున్నగునవి దెబ్బతినిపోతాయి. అంటే వేతన శ్రమ, వేతనేతర శ్రమలు వివిధ తరగతులకు చెందిన ప్రజానీకం మీద వేర్వేరు ప్రభావాలు చూపుతాయని స్పష్టం అవుతున్నది.అంతిమంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రత్యేకించి రోబోట్లు, కృతిమ మేధ వంటి వాటి వినియోగం భవిష్యత్‌లో వేతన శ్రమ, వేతన రహిత శ్రమ మీద ప్రభావం చూపించనున్నది. వేతన శ్రమను వేతన రహిత శ్రమలో భర్తీ చేయడం మూలంగా కార్మికుల నిజ వేతనాలు పడిపోయే అవకాశం ఉంటుంది. సామాజిక పునరుత్పత్తి క్రమం మీద ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన ప్రభావం కారణంగా శ్రమశక్తి ఉత్పత్తి వ్యయం తగ్గుముఖం పడుతుంది.

# కాళేశ్వరం విచారణ.. రాజకీయ పార్టీలకు అస్త్రం

**హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి:** జనవరి 16, తెలంగాణ గట్టు మీద కాక రేపుతోంది కాళేశ్వరం ప్రాజెక్టు. ఫినిషింగ్ టచ్‌లో భాగంగా.. రేపోమాపో కొందరు పెద్దలను విచారణకు పిలుస్తారని అంటున్నారు. ఇంతకీ కమిషన్ ఫైనల్ టార్గెట్ ఎవరు..? కమిషన్ విచారించబోయేది ఎవరెవరిని.?ఏడేళ్లుగా అదే హాట్ టాపిక్. ఆ ప్రాజెక్టుకు పునాది నుంచి..కుంగిపోయిందన్న ప్రచారం వరకు..తెలంగాణ పాలిటిక్స్‌లో కాళేశ్వరం ప్రాజెక్టు రాజకీయ పార్టీలకు అస్త్రంగా మారింది. అటు బీజేపీ, కాంగ్రెస్..బీఆర్ఎస్‌ను టార్గెట్ చేస్తుంటే..కాళేశ్వరంతో తెలంగాణ పచ్చని మాగానికిగా మారిందని గులాబీ పార్టీ చెప్పుకుంటూ వస్తోంది. ఈనేపథ్యంలో విమర్శలు, ప్రతి విమర్శలతో డైలీ ఎపిసోడ్ కంటిన్యూ అవుతూనే ఉంది.అందులో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై విచారణకు ఆదేశించింది రేవంత్ సర్కార్. జస్టిస్ పినాకిని చంద్రఘోష్ ఆధ్వర్యంలో గతేడాది మార్చి 14న విచారణ కమిషన్ ఏర్పాటు చేసింది. రెండున్నర నెలల్లో అంటే జూన్ 30లోపు విచారణ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ అనేక అంశాలు ముడిపడి ఉండటంతో సకాలంలో విచారణ పూర్తి కాలేదు.ఇలా ఇప్పటి వరకు నాలుగు సార్లు విచారణ కమిషన్ గడువును పొడిగించారు. ఇప్పటివరకు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగస్వామ్యం ఉన్న ఇంజనీర్లు, మాజీ ఇంజనీర్లతో పాటు ఈఎన్సీలను విచారించింది కమిషన్. పబ్లిక్ హియరింగ్‌లో భాగంగా టీజేఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ కోదండరాం, వెదెరె శ్రీరాం వంటి వారి నుంచి కూడా సమాచారం తీసుకుంది. ఈ మధ్య కాలంలో ఐఏఎస్‌లు స్మితా సబర్వాల్, రామకృష్ణారావు, మాజీ సీఎస్ సోమేశ్ కుమార్, ఎస్కే జోషిని కూడా వివరాలు అడిగి తెలుసుకుంది జస్టిస్ చంద్రఘోష్ కమిషన్. ఇక ఫినిషింగ్ టచ్ ఇవ్వాలని చూస్తోంది.కాళేశ్వరం విచారణలో భాగంగా వివిధ దశల్లో భాగంగా సమగ్ర సమాచారాన్ని కమిషన్ సేకరించింది. ప్రజాకోర్టుల ద్వారా విచారణ చేయడంతో పాటు అఫిడవిట్ల నుంచి సమాచారం సేకరించింది కమిషన్. ఇక పొలిటికల్ లీడర్లపై ఫోకస్ చేయాలని చూస్తోంది. ఇప్పటివరకు అధికారుల ఇచ్చిన సమగ్ర సమాచారాన్ని పూర్తిస్థాయిలో స్టడీ చేసి.. నెక్స్ట్ స్టెప్‌లో భాగంగా పొలిటికల్ లీడర్లను విచారణ చేయాలని చూస్తోంది. కమిషన్ విచారణ గడువును ఇప్పటికే నాలుగు సార్లు పొడిగించిన నేపథ్యంలో.. ఇక ఫైనల్ వచ్చే నెల 28 లోపు విచారణను పూర్తి చేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇవ్వాలని భావిస్తోంది. అందుకే రేపోమాపో విచారణ కమిషన్ తన ప్రక్రియను మరింత స్పీడప్ చేయనుంది.ఈ నెల 19న జస్టిస్ పినాకిని చంద్రఘోష్ హైదరాబాద్ వస్తున్నారు. ఈ నెల 21 నుంచి క్రాస్ ఎగ్జామినేషన్‌ను ప్రారంభించనున్నారు. ఈ దఫా ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు నిర్మాణ సంస్థల ప్రతినిధులను కమిషన్ విచారించనుంది. ఆ తర్వాత ఫినిషింగ్ టచ్‌లో భాగంగా..కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక శాఖ మంత్రిగా, నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన నేతలను విచారణకు పిలుస్తారని అంటున్నారు. ఈ నేపథ్యంలో గతంలో ఆర్థిక శాఖమంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్, ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావుతో పాటు, మాజీ సీఎం కేసీఆర్‌ను కూడా విచారించాలని జస్టిస్ పినాకిని చంద్రఘోష్ కమిషన్ భావిస్తోందట.మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్, మాజీ ఇరిగేషన్ మినిస్టర్ హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉంది. ఈ ముగ్గురిని విచారణ చేస్తేనే క్లారిటీ వస్తుందని కమిషన్ భావిస్తోందట. కమిషన్‌కు తమ వివరణ ఇచ్చిన ఇంజనీర్లు, స్మితాసబర్వాల్ వంటి ఐఏఎస్‌లు కూడా ఈ వ్యవహారం అంతా మంత్రులు, సీఎం స్థాయిలో జరిగిందని చెప్పారట. వారు చెప్పిన వివరాలను ముందుపెట్టి ఈ ముగ్గురు నేతల నుంచి సమాచారాన్ని సేకరించాలని కమిషన్ ఆలోచిస్తుందట.ఈ ప్రక్రియను కూడా వచ్చే నెలాఖరులోపు పూర్తి చేసి డిటేయిల్డ్ రిపోర్టును ప్రభుత్వానికి ఇవ్వాలని పినాకిని చంద్రఘోష్ కమిషన్ డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎవరెవరికి నోటీసులు రాబోతున్నాయి.? ఒకవేళ కమిషన్ పిలిస్తే కేసీఆర్, హరీశ్ రావు విచారణకు వెళ్తారా అన్నది చర్చనీయాంశంగా మారింది.

## పోటాపోటీగా రాతిదూలం పోటీలు

### రాతిదూలం పోటీలను ప్రారంభించిన టీడీపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర.



తుగ్గలి మండలం పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామంలో గల మౌలాలి స్వామి ఉరుసు గ్రామ ప్రజలు, భక్తులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.మొదటగా ప్రజలందరూ మౌలాలి స్వామి దర్గాకు వెళ్లి పూజలు నిర్వహించి తమ మొక్కులను తీర్చుకున్నారు.ఉప్పర్లపల్లి గ్రామంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు కూడా ఉరుసులో పాల్గొని మౌలాలి స్వామిని దర్శించుకుని తమ మొక్కలు తీర్చుకున్నారు.మౌలాలి స్వామి ఉరుసు సంధర్భంగా గ్రామంలో ఏర్పాటుచేసిన రాతిదూలం పోటీలను టీడీపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర ప్రారంభించారు.పోటాపోటీగా జరిగిన రాతిదూలం పోటీలు జరిగాయి. పోటీలలో గెలుపొందిన వృషభాల యజమానులకు నిర్వాహకులు నగదు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకులు అప్పా వేణు,మాజీ సర్పంచ్ శ్రీనివాస గౌడ్,నీలా ప్రసాద్,నీలా మనోహర్,కేశవ రెడ్డి,విద్యా కమిటీ చైర్మన్ కంబగిరి,ఈశ్వరయ్య,సుంకప్ప, అప్పా వెంకటేష్,భాస్కర్,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జొన్నగిరి ఎస్సై జయశేఖర్ గౌడ్ తమ పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేశారు

## మెంబర్షిప్ లను బట్టి పదవులు

### స్టేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొ సునీతారావు




మహిళా కాంగ్రెస్ దేశంలో అన్ని రాష్ట్రాల కంటే మెంబర్షిప్లో ముందంజలో నిలవడం జరిగిందని, స్టేట్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు తెలిపారు. గురువారం గాంధీభవన్లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ మెంబర్షిప్లను బట్టి పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రెసిడెంట్లకు 500 పైన స్టేట్ వైస్ ప్రెసిడెంట్లకు 500 జనరల్ సెక్రెటరీలకు 300 సెక్రెటరీలకు 200 మండల .బ్లాక్ ప్రెసిడెంట్స్ లకు 100 నెంబర్ షిప్ చేసిన వారికి పదవులు ఇవ్వడం జరిగిందని సునీత రావు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 21 డిస్టిక్ ప్రెసిడెంట్లను స్టేట్ వైస్ ప్రెసిడెంట్లు 11 జనరల్ సెక్రెటరీ సెక్రెటరీలు 6 సెక్రటరీలు 20 మందితో సభ్యత్వాలను బట్టి ఆర్డర్ కాపీలు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.రాబోయే పిసిసి మరియు నామినేటెడ్ పదవులలో మహిళలకు ఎక్కువ స్థానాలు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిని. పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారి దృష్టికి తీసుకు పోయి ఇన్ని రోజులు కష్టపడి పని చేసిన మహిళలకు సమచితమైన స్థానము నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరుతామని తెలియజేయడం జరిగింది. ఏ పదవులు ఇవ్వాలంటే స్టేట్లో కాని జిల్లాలో గాని మెంబర్షిప్ ను బట్టి వారికి పదవులు ఇవ్వడం జరుగుతుంది. ఈరోజు జిల్లాల వారీగా మెంబర్షిప్లను బట్టి జిల్లా కమిటీ మెంబర్లకు ఆర్డర్ కాపీలు ఇవ్వడం జరిగింది.న్యారి న్యాయ్ సమ్మేళన్ గాంధీభవన్లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో లంచ్ చేయడం జరిగింది. ప్రతి జిల్లాకు కిట్స్ ఇవ్వడం జరిగింది రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా పనిచేయాలని సునీతరావు సూచించారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రెసిడెంట్స్ నీలం పద్మ వైస్ ప్రెసిడెంట్స్ వి.పద్మ, ఏం సుగుణ నిర్మల రెడ్డి కుమారి. కవిత ఆర్ లక్ష్మి ఇందిర అనురాధ భవాని ఉషశ్రీ సత్య ప్రసన్న విజయలక్ష్మి ఎం లక్ష్మి ప్రసన్నారెడ్డి సౌజన్య జ్యోతి శ్రీ వనిత దుర్గ భవాని. శ్రీలత రెడ్డి నాయిని రజిత రేష్మ శోభ సంతోష నాగలక్ష్మి బ్లాక్ ప్రెసిడెంట్ లు.డివిజన్ ప్రెసిడెంట్లు మండల ప్రెసిడెంట్స్ టౌన్ ప్రెసిడెంట్లు మొదలగువారు పాల్గొన్నారు.

# సినిమా



## ఇద్దరితో సినిమా అంటే టాస్క్ తప్పదు



సినిమాల షూటింగ్ సందర్భంగా స్టార్ హీరోలకు అన్నీ కంఫర్టబుల్‌గా ఉండేలా చూసకుంటారు నిర్మాతలు. వాళ్ల వీలును బట్టే షూటింగ్స్ ఉంటాయి. మిగతా ఆర్టిస్టుల డేట్లను కూడా అందుకు తగ్గట్లే సర్దుబాటు చేస్తారు. స్టార్లు సాధారణంగా ఒక సమయంలో ఒకే సినిమా చేస్తుంటారు కాబట్టి వాళ్లకు పెద్ద ఇబ్బంది కూడా ఉండదు. కానీ హీరోయిన్లు, మిగతా ఆర్టిస్టుల పరిస్థఇతి ఇలా ఉండదు. వాళ్లు ఒకే సమయంలో వేర్వేరు చిత్రాల్లో నటిస్తుంటారు. ఆయా సినిమాలకు తగ్గట్లు డేట్లు సర్దుబాట్లు చేసుకోవాలి. కొన్నిసార్లు ఒకే రోజు రెండు మూడు సినిమాల షూటింగ్‌ల్లోనూ పాల్గొనాలి. రెండు మూడు షిఫ్టుల్లోనూ పని చేయాలి. ఐతే ఒకే సిటీలో షూట్ అంటే ఓకే కానీ.. వేర్వేరు చోట్ల చిత్రీకరణ అంటే ఇబ్బంది తప్పదు.తెలుగులో బిజీ హీరోయిన్‌గా ఉన్న బాలీవుడ్ భామ నిధి అగర్వాల్ ఇప్పుడు ఇలాంటి ఇబ్బందే ఎదుర్కొంటోంది. ఒకేసారి పవన్ కళ్యాణ్ చిత్రం 'హరిహర వీరమల్లు', ప్రభాస్ మూవీ 'రాజాసాబ్' లో నటిస్తోందామె. ఈ రెండు చిత్రాల షూటింగ్ కోసం తాను ఎంత కష్టపడుతోందో ఆమె ఒక ఇంటర్వ్యూలో వెల్లడించింది. "పవన్ కళ్యాణ్, ప్రభాస్‌ల సినిమాల్లో ఒకేసారి నటించడం నా అదృష్టం. అందుకోసం ఎంత కష్టమైనా పడడానికి సిద్ధం. 'హరిహర వీరమల్లు' సినిమా షూట్ విజయవాడలో చేస్తున్నారు. నేను ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆ సినిమా షూట్‌లో పాల్గొంటున్నా. మధ్యాహ్నం 2-3 మధ్య ఫ్లైట్ ఎక్కి హైదరాబాద్ వస్తున్నా. అక్కడ సాయంత్రం నాలుగు గంటల నుంచి రాత్రి 10-11 వరకు 'రాజాసాబ్' షూటింగ్ జరుగుతోంది.

## ఖైదీ దర్శకుడి డ్రీం ప్రాజెక్ట్ నెరవేరుతుందా ?




సందీప్ కిషన్ మానగరంతో పేరు తెచ్చుకుని కార్తీ ఖైదీతో ఒక్కసారిగా ఫాలోయింగ్, మార్కెట్ రెండూ పెంచుకున్న దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఆ తర్వాత మాస్టర్, విక్రమ్, లియో రూపంలో బ్లాక్ బస్టర్స్ అందుకోవడమే కాక విజయ్ తో పాటు కమల్ హాసన్ కు తిరుగులేని హిట్లు సాధించి పెట్టాడు. అప్పటి నుంచి తమిళంలోనే కాక తెలుగులోనూ క్రేజ్ పెరిగిపోయింది. ప్రస్తుతం సూపర్ స్టార్ రజనీకాంత్ తో కూలి చేస్తున్న లోకేష్ అందులో నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ లాంటి దిగ్గజాలను భాగం చేయడం ద్వారా అంచనాలు ఎక్కడికో తీసుకెళ్ళిపోతున్నాడు. అయితే ఇతనికంటూ ఒక డ్రీం ప్రాజెక్టు ఉంది.దాని పేరు ఇరుంబుకై మాయావి. నిజానికిది తన డెబ్యూగా ఎన్నో సంవత్సరాల క్రితం ప్లాన్ చేసుకున్నాడు. సూర్య హీరోగా ప్రాజెక్టు లాక్ చేసుకుని ఆ మేరకు పోస్టర్లు కొన్ని వదిలారు. కానీ బడ్జెట్ తదితర కారణాల వల్ల ఇది సెట్స్ కు వెళ్లకుండానే ఆగిపోయింది.భారీ విఎఫ్ఎక్స్ అవసరమున్న ఫాంటసీ కథ ఇది. శరీరం లేకుండా హీరో చెయ్యి చేసే సాహసాల ఆధారంగా రాసుకున్నాడు. ఇది ఇంకా ఎప్పటికి తెరకెక్కదేమోనని ఫ్యాన్స్ భావించారు. కట్ చేస్తే ఈ స్టోరీని లోకేష్ కనగరాజ్ ఇటీవలే అమీర్ ఖాన్ కు వినిపించాడట. సబ్జెక్టు నచ్చి స్వంత ప్రొడక్షన్ లో చేద్దామని అమీర్ ప్రోత్సహించినట్టు చెన్నై టాక్. అయితే ఇది ఎప్పుడు కార్యరూపం దాలుస్తుందనేది చెప్పలేం. ఎందుకంటే కూలి అయ్యాక లోకేష్ ఖైదీ 2కి కమిటయ్యాడు. విక్రమ్ 2, రోలెక్స్ సినిమాటిక్ యునివర్స్ లో భాగంగా ఉన్నాయి. వీటిని కాదని ఇరుంబుకై మాయావికి ఓటు వేస్తాడా అనేది అనుమానమే.

## 2019 సంక్రాంతి రిపీట్..



ఆరేళ్లు వెనక్కి వెళ్తే.. 2019 సంక్రాంతికి మూడు పెద్ద సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. వాటిలో బడ్జెట్, అంచనాల పరంగా పెద్ద సినిమా అంటే.. 'వినయ విధేయ రామ', యన్.టి.ఆర్: కథానాయకుడు, ఎఫ్-2 తర్వాతి స్థానాల్లో నిలిచాయి. కానీ బాక్సాఫీస్ ఫలితం మాత్రం తిరగబడింది. 'ఎఫ్-2' అంచనాలను మించిపోయి బ్లాక్ బస్టర్ అయింది. 'వినయ విధేయ రామ' పెద్ద డిజాస్టర్‌గా నిలిచింది. 'యన్.టి.ఆర్' సినిమాకు టాక్, ఓపెనింగ్స్ బాగున్నా.. తర్వాత నిలబడలేకపోయింది. చివరికి అదీ ఫ్లాప్ మూవీగానే నిలిచింది. కట్ చేస్తే ఇప్పుడు 2025 సంక్రాంతి వచ్చింది. మళ్లీ అదే ముగ్గురు హీరోల సినిమాలు సంక్రాంతి బరిలో నిలిచాయి. 2019 సంవత్సరంలో మాదిరే ఈసారి కూడా వెంకీ సినిమానే సంక్రాంతి విజేతగా నిలుస్తుండడం విశేషం.ముందు నుంచి మంచి హైప్ తెచ్చుకున్న ఈ చిత్రం బంపర్ ఓపెనింగ్స్‌తో మొదలైంది. ఇది సంక్రాంతి విన్నర్‌గా నిలవడం లాంఛనమే. ఐతే మిగతా రెండు చిత్రాల విషయానికి వస్తే.. బాలయ్యకు ఈసారి ఫెయిల్యూర్ ఎదురు కాలేదు. 'డాకు మహారాజ్' కూడా బాగా ఆడుతోంది. మాస్ ఈ చిత్రానికి బాగా కనెక్ట్ అవుతున్నారు. సినిమా సూపర్ హిట్ దిశగా దూసుకెళ్తోంది.ఇక చరణ్‌కు మాత్రం 'గేమ్ చేంజర్' ఒకింత నిరాశనే మిగిల్చేలా కనిపిస్తోంది. 'వినయ విధేయ రామ' లాగా ఈ చిత్రానికి పూర్తి నెగెటివ్ టాక్ ఏమీ రాలేదు. కానీ టాక్ మరీ గొప్పగా కూడా లేదు. బాక్సాఫీస్ దగ్గర ఈ సినిమా పడుతూ లేస్తూ సాగుతోంది. వసూళ్లు యావరేజ్‌గా ఉన్నాయి కానీ.. అంతిమంగా బాక్సాఫీస్ టార్గెట్లను ఈ చిత్రం అందుకునేలా కనిపించడం లేదు.

## చైతుకి అసలా టెన్షనే అక్కర్లేదు



విపరీతమైన ఆలస్యం, వాయిదాలతో ఫ్యాన్స్ మనోభావాలతో ఆడుకున్న అజిత్ విడాముయార్చి ఫిబ్రవరి 6 విడుదల కానుంది. ఇవాళ వదిలే ట్రైలర్ లో రిలీజ్ డేట్ అఫీషియల్ గా అనౌన్స్ చేయబోతున్నారని చెన్నై రిపోర్ట్. అయితే ఇక్కడ నాగ చైతన్య ప్రస్తావన ఎందుకంటే తండేల్ ఒక్క రోజు తర్వాత ఫిబ్రవరి 7 రానున్న సంగతి తెలిసిందే.చైతు కెరీర్ లోనే ఇది అత్యంత భారీ బడ్జెట్ మూవీ. పైగా మొదటిసారి ప్యాన్ ఇండియా స్కేల్ లో అన్ని బాషల ప్రేక్షకులను పలకరించబోతున్నాడు. సో తనకు సోలో రిలీజ్ కావడం చాలా కీలకం. మరి హఠాత్తుగా అజిత్ వస్తే ఎలానేది అక్కినేని అభిమానుల డౌట్.కానీ ఇక్కడ మరీ టెన్షన్ పడాల్సిన అవసరం లేదు. ఎందుకో చూద్దాం. విడాముయార్చి ఒక స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్. హాలీవుడ్ రేంజులో తీశారు. కమర్షియల్ ఎలిమెంట్స్ కన్నా క్లాస్ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యే అంశాలు ఎక్కువగా ఉంటాయి. అనిరుద్ రవిచందర్ సంగీతం కూడా గొప్ప మేజిక్ చేయకపోవచ్చు. కానీ తండేల్ అలా కాదు. ఫక్తు ఎమోషనల్ కం యాక్షన్ లవ్ స్టోరీ. దేవిశ్రీ ప్రసాద్ పాటలు, సముద్రం, సాయిపల్లవి పాత్ర, చైతు మ్యానరిజంస్, పాకిస్థాన్ బ్యాక్ డ్రాప్, ఫ్రెండ్ షిప్ యాంగిల్ ఇలా బోలెడున్నాయి. ఇవి భాషతో సంబంధం లేకుండా అన్ని వర్గాలకు సులభంగా కనెక్ట్ అయ్యేవి. పైగా తెలుగులో విడాముయార్చికి ఏమంత క్రేజ్ ఉండదు. అజిత్ కి ఇక్కడ పెద్ద మార్కెట్ లేదు. తండేల్ కనక పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే కర్ణాటక, కేరళలోనూ జెండా పాతొచ్చు. ఎటొచ్చి తమిళనాడులో థియేటర్ల పరంగా కొంత ఇబ్బంది తప్పకపోవచ్చు అంతే. సంక్రాంతి సినిమాల హడావిడి అయ్యాక తండేల్ ప్రమోషన్లను పెంచబోతున్నారు

## సైఫ్ మీద దాడి షాక్ అయిన తారక్



బాలీవుడ్ ఉలిక్కిపడింది. అత్యంత కట్టుదిట్టమైన సెక్యూరిటీ మధ్య విలాసవంతమైన భవంతులు, అపార్ట్ మెంట్లలో నివసించే స్టార్ హీరోలకు సైతం ప్రమాదాలు పొంచి ఉంటాయని తాజా ఉదంతం చాటుతోంది. ఇవాళ తెల్లవారకముందు 2.30 గంటల ప్రాంతంలో ముంబై బాంద్రాలో ఉండే సైఫ్ అలీ ఖాన్ ఇంటి దోపిడీకి ప్రయత్నించిన ఘటనలో తనకు తీవ్ర గాయాలు కలగడం ఆందోళన రేకెత్తిస్తోంది. పోలీసులు చెబుతున్న దాని ప్రకారం దొంగ చొరబడ్డాక ఇద్దరి మధ్య ఘర్షణ చెలరేగిందని, అతను పొడిచాడా లేక ఆత్మరక్షణలో ప్రతిఘటించిన సైఫ్ కు అందులో భాగంగా గాయాలయ్యాయా అనే దాని మీద విచారణ జరుగుతోంది. ఘటన జరిగిన గంటలోపే కుటుంబ సభ్యులు లీలావతి ఆసుపత్రిలో చేర్పించారు. భార్య కరీనా కపూర్ తో పాటు ఇద్దరు పిల్లలు అదే సమయంలో ఇంట్లోనే ఉన్నప్పటికీ ఎలాంటి ముప్పు జరగలేదు. సైఫ్ కేకలు విన్నాక హుటాహుటిని హాస్పిటల్ కు తీసుకెళ్లారు.మొత్తం ఆరు చోట్ల కత్తిపోట్లు ఉన్నాయని, వాటిలో రెండు తీవ్ర స్థితిని సూచిస్తున్నాయని డాక్టర్స్ రిపోర్ట్. సర్జరీ అయ్యాక పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెబుతున్నారు. కపూర్, ఖాన్ ఫ్యామిలీ తరఫున ఒక ప్రెస్ నోట్ వదిలారు. పోలీస్ కేసు కావడం వల్ల వదంతులు నమ్మవద్దని, చికిత్స కొనసాగుతోందని, సంయమనం పాటించాలని కోరారు.దేవరలో సైఫ్ అలీ ఖాన్ విలన్ గా నటించినప్పటి నుంచి అనుబంధం ఏర్పరుచుకున్న జూనియర్ ఎన్టీఆర్ ఘటన గురించి తెలిసిన వెంటనే క్షేమం కోరుకుంటూ ఎక్స్ ద్వారా త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించాడు. ముంబైలో ఉన్న ఇతర హీరోలు నటీనటులు వెంటనే లీలావతికి వెళ్లి సైఫ్ యోగక్షేమాలు తెలుసుకునే పనిలో పడ్డారు. ఆ మధ్య షారుఖ్, సల్మాన్ లకు ఇలాంటివి జరిగే అవకాశముందని నిఘా వర్గాలు చెప్పడం సంచలనం రేపింది. భద్రత కూడా పెంచారు. కానీ అనూహ్యంగా సైఫ్ మీద అటాక్ జరగడం ఎవరూ ఊహించనిది. కేవలం దొంగతనమా లేకా ఇంకేదైనా కుట్రకోణం ఉందానేది ఇన్వెస్టిగేషన్ లో తేలుతుంది.

## గేరు మారుస్తున్న బుచ్చి



జరిగిందేదో జరిగిపోయిందని గేమ్ ఛేంజర్ ఫలితాన్ని మర్చిపోయే దిశగా వెళ్తున్నారు మెగా ఫ్యాన్స్. మూడేళ్ళ కష్టానికి తగ్గ రిజల్ట్ రాకపోయినా, కనీసం అబోవ్ యావరేజ్ అని చెప్పుకునే అవకాశం కూడా లేనట్టు వసూళ్లు తగ్గిపోవడం వాళ్ళను కలవరపరిచింది. దీనికి తోడు హెచ్డి పైరసీ అగ్నిలో ఆజ్యం పోసినట్టు గాయాన్ని ఇంకాస్త పెద్దది చేసింది. సరే హిట్లు ఫ్లాపులు అందరు హీరోలకు సహజమే కానీ ఇక ఇప్పుడు చేయాల్సింది భవిష్యత్ ప్రణాళిక. బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న ఆర్సి 16 మీద అభిమానులు అంచనాలు అంతా ఇంతా కాదు. ప్రకటన దశ నుంచే దీని మీద విపరీతమైన హైప్ నెలకొనడం చూస్తున్నాం. నిజానికి దీని విడుదలని వచ్చే సంవత్సరం ప్లాన్ చేయాలనుకున్నారు కానీ ప్రస్తుతం ఆ లక్ష్యం మారిందని ఇన్ సైడ్ టాక్. ఈ ఏడాది అక్టోబర్ లోనే రిలీజ్ చేసే దిశగా నిర్ణయం మారుతోందని సమాచారం. చేతిలో ఇంకా పది నెలలు ఉంది కాబట్టి అదేమంత కష్టం కాదనేది యూనిట్ అభిప్రాయం. బుచ్చిబాబు స్క్రిప్ట్, షెడ్యూల్, పోస్ట్ ప్రొడక్షన్ తో సహా అన్నింటికీ సంబంధించిన ప్రణాళికను ముందే సిద్ధం చేసుకున్నాడట. ఎలాంటి అవాంతరాలు రాకపోతే ఖచ్చితంగా టార్గెట్ మీట్ అవుతానని అంటున్నాడట. దీనికి పూర్తి సహకారం అందించేందుకు చరణ్ పూర్తి సంసిద్ధత వ్యక్తం చేసినట్టు తెలిసింది. సో బుచ్చిబాబు మాస్ మరీ ఆలస్యం కాకపోవచ్చు. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ విలేజ్ డ్రామాలో క్యాస్టింగ్ చాలా క్రేజీగా ఉంది. కాకపోతే ఒకే సమస్య ఉంది. క్యాన్సర్ చికిత్స కోసం అమెరికా వెళ్లిన కన్నడ స్టార్ శివరాజ్ కుమార్ ఇంకో నెలలో తిరిగి రాబోతున్నారు.



# క్రీడలు



## ప్రతీక, స్మృతి మంధాన సెంచరీలు.



భారత మహిళల జట్టు వన్డేల్లో సరికొత్త రికార్డుల నమోదు చేసింది. రాజ్‌కోట్ వేదికగా ఐర్లాండ్‌తో బుధవారం జరిగిన మూడో, చివరి వన్డేలో అత్యధిక స్కోర్ నమోదు చేయడంతోపాటు, అత్యధిక పరుగుల తేడాతో గెలిచిన జట్టుగా రికార్డు నెలకొల్పింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన 50 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 435పరుగులు చేసింది. వన్డే క్రికెట్ చరిత్రలో టీమిండియా మహిళల జట్టుకు ఇదే అత్యధిక స్కోర్. అలాగే ఐర్లాండ్‌పై 304పరుగుల భారీ తేడాతో భారత మహిళల జట్టు విజయం సాధించడం కూడా ఇదే తొలిసారి. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌ను స్మృతి మంధాన సేన 3–0తో చేజిక్కించుకొని క్లీన్‌స్వీప్ చేసింది. 2017లో ఐర్లాండ్‌పైనే భారత మహిళల జట్టు 249 తేడాతో నెగ్గింది. తాజాగా ఆ రికార్డును బ్రేక్ చేసింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాను ఓపెనర్లు మంధాన, ప్రతీకా రావల్ సెంచరీలతో చెలరేగారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 233 పరుగులు జోడించారు. మంధాన వన్డేల్లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసింది. 70 బంతుల్లో సెంచరీ కొట్టింది. ఓవరాల్‌గా 80 బంతుల్లో 12ఫోర్లు, 7సిక్సర్ల సాయంతో 135 పరుగులు చేసింది. మరో ఓపెనర్ ప్రతీకా రావల్.. వన్డేల్లో తొలి సెంచరీ. ఆమె 129 బంతుల్లో 20ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 154పరుగులు చేసింది. ఆ తర్వాత ధాటిగా ఆడే క్రమంలో రీచా ఘోష్(59) అర్ధసెంచరీతో మెరిసినా.. తేజల్(28), హర్లీన్(15) త్వరగా పెవీలియన్‌కు చేరారు. దీంతో టీమిండియా 50 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 435పరుగుల రికార్డు స్కోర్‌ను నమోదు చేసింది. ఐర్లాండ్ బౌలర్లు ప్రెండెర్‌గ్వేస్ట్ రెండు, కెల్లె, సర్జెంట్, డెంసే ఒక్కో వికెట్ పడగొట్టారు.

# గౌతమ్ గంభీర్ కోచ్ పదవి.. ఛాంపియన్స్ ట్రోఫీలో రాణిస్తేనే!

భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌ను భారత మాజీ కోచ్ గ్రెగ్ చాపెల్‌తో పోల్చుతున్నారు. టీమ్ ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో అంతా సవ్యంగా సాగడం లేదనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 వచ్చే నెల ఫిబ్రవరి 19 నుండి పాకిస్థాన్‌లో జరగనుంది. అయితే భారత్‌కు సంబంధించిన అన్ని మ్యాచ్‌లు యూఏఈలోనే జరుగుతాయి. ప్రధాన కోచ్‌గా గంభీర్‌కు ఇదే మొదటి, చివరి టోర్నీ కావచ్చు. ఎందుకంటే అతని కోచింగ్‌లో టీమ్ ఇండియా బ్యాటింగ్ టెస్ట్ సిరీస్‌ను కోల్పోయింది. ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీలో అతని ప్రదర్శన తర్వాత గంభీర్‌పై నిర్ణయం తీసుకోనున్నారు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ ఇండియా రాణించలేకపోతే ప్రధాన కోచ్‌కు కూడా ముప్పు వాటిల్లుతుందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. అతని కాంట్రాక్ట్ 2027 ప్రపంచకప్ వరకు ఉంది. క్రీడల్లో ఫలితాలు చాలా ముఖ్యమైనవి. ఇప్పటి వరకు గంభీర్ ఫలితాలు అనుకూలంగా లేవు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ టీమ్ ఇండియా నుండి సూపర్ స్టార్ సంస్కృతిని అంతం చేయాలనుకుంటున్నారు. దీని గురించి బీసీసీఐ ప్రతినిధి మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న సూపర్ స్టార్ సంస్కృతిని గౌతమ్ గంభీర్ అంతం చేయాలనుకుంటున్నాడు. అయితే ఈ విషయంలో అతను, సీనియర్ ఆటగాళ్లు కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా హోటళ్లలో.. ప్రాక్టీస్ సమయంలో ఆటగాళ్లు తమ డిమాండ్‌లను బయటపెట్టినందున గంభీర్ ఈ సంస్కృతికి స్వస్తి చెప్పాలనుకుంటున్నాడని ఆయన పేర్కొన్నారు. గౌతమ్ గంభీర్‌పై మాజీ సెలెక్టర్లు పలు ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. మీరు రవిశాస్త్రిలా మీడియా స్నేహపూర్వకంగా ఉండి ఆటగాళ్లకు ఆల్ఫా మేల్ ఇమేజ్ తెచ్చే ప్రకటనలు చేయవచ్చని సూచించారు. రాహుల్ ద్రవిడ్, గ్యారీ కిర్‌స్టన్ లేదా జాన్ రైట్‌లా మౌనంగా ఉండి ఆటగాళ్లను హెడ్‌లైన్స్‌లో ఉండనివ్వాలని తెలిపారు. గ్రెగ్ చాపెల్ శైలి భారతదేశంలో అస్సలు పని చేయదని.. గంభీర్‌ను చాపెల్‌తో పోల్చినట్లు నివేదికలు వచ్చాయి. ఇదే సమయంలో దీజజ× కూడా గంభీర్‌తో కలత చెందింది. ఎందుకంటే అతని వ్యక్తిగత సహాయకుడు ఆస్ట్రేలియాలో ప్రతిచోటా జట్టుతో ఉండటంతో బీసీసీఐ అసంతృప్తి వ్యక్తం చేసింది.




## ఫైనల్‌కు కర్ణాటక



విజయ్ హజారే వన్డే టోర్నమెంట్ ఫైనల్లోకి కర్ణాటక జట్టు దూసుకెళ్లింది. తొలి సెమీఫైనల్లో కర్ణాటక జట్టు ఐదు వికెట్ల తేడాతో హర్యానాపై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన హర్యానా జట్టును కర్ణాటక బౌలర్లు కట్టడి చేశారు. దీంతో ఆ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 237పరుగులే చేసింది. కర్ణాటక బౌలర్లు అభిలాష్ శెట్టి(4/34), శ్రేయస్ గోపాల్(2/36), ప్రసిధ్ కృష్ణ(2/40) రాణించారు. దీంతో ఆ జట్టు 50ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 237పరుగులే చేసింది. హర్యానా బ్యాటర్లలో హిమాన్షు రాణా(44), కెప్టెన్ అంకిత్(48), రాహుల్ తెవాటియా(22), సుమిత్ కుమార్(21) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ఛేదనలో కర్ణాటక ఓపెనర్, కెప్టెన్ మయాంక్ అగర్వాల్(0) డకౌటైనా.. దేవదత్ పడిక్కల్(86), స్మరణ్ రవిచంద్రన్(76) అర్ధసెంచరీలకి తోడు చివర్లో శ్రేయస్ గోపాల్(23బీ 20బంతుల్లో 3ఫోర్లు) మ్యాచ్‌ను ముగించాడు. దీంతో కర్ణాటక జట్టు 47.2ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 238పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. రెండో సెమీస్ విదర్భ–మహారాష్ట్రల మధ్య గురువారం జరగనుంది.

## రంజీల్లో ఆడనున్న శుభ్‌మన్



ప్రతిష్టాత్మక రంజీట్రోఫీ సీజన్–2025లో శుభ్‌మన్ గిల్ తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాడు. ఈ ఏడాది జరిగే రంజీట్రోఫీలో పంజాబ్ తరఫున ఆడేందుకు ఒప్పందం చేసుకున్నాడు. ఈ క్రమంలో పంజాబ్–కర్ణాటక మధ్య జరిగే రంజీట్రోఫీ మ్యాచ్‌కు అతడు అందుబాటులో ఉండనున్నాడు. శుభ్‌మన్ గిల్ చివరిసారిగా 2022లో మధ్యప్రదేశ్ తరఫున రంజీట్రోఫీ ట్రోఫీ క్వార్టర్‌ఫైనల్ ఆడి ఆ తర్వాత దేశవాళీ సీజన్ ఆడిన దాఖలాలు లేవు. పంజాబ్ జట్టు రంజీట్రోఫీకి ప్రకటించిన 15మంది ఆటగాళ్ల జాబితాలో శుభ్‌మన్ గిల్ పేరు ఉండడమే ఇందుకు ప్రధాన కారణం. జనవరి 23నుంచి ఇరుజట్ల మధ్య రంజీట్రోఫీ మ్యాచ్ జరగనుంది. పంజాబ్ జట్టు: శుభ్ మన్ గిల్, విశ్వనాథ్, అన్మోల్‌ప్రీత్, పక్‌రాజ్ మన్, అన్మోల్ మల్హోత్రా, సన్వీర్ సింగ్, మయాంక్ మార్కండే, ఇందెర్ సింగ్, సుఖ్‌దీప్ బజ్వా, గుర్‌నూర్ బ్రార్, రమణ్‌దీప్ సింగ్, సహజ్ ధావన్, కున్వార్ కుక్రేజా, ప్రభ్‌సిమ్రన్ సింగ్, సాహిల్.

## ఛాంపియన్స్ ట్రోఫీకి ముందే పాకిస్థాన్ భారీ కుట్ర!




పాకిస్థాన్ సెలక్టర్లు గాయపడిన ఓపెనర్ సైమ్ అయూబ్‌ను ఛాంపియన్స్ ట్రోఫీ తాత్కాలిక జట్టులో చేర్చారు. సైమ్ ప్రస్తుతం లండన్‌లో పునరావాసం పొందుతుండగా, అతని ప్రతిభపై సెలక్టర్లు నమ్మకం ఉంచారు. దక్షిణాఫ్రికా ాాణ× సిరీస్‌లో రెండు సెంచరీలతో అతను తన విలువను నిరూపించుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో అతని పాల్గొనడం పాక్ జట్టుకు కీలకం కావొచ్చు. పాకిస్తాన్ క్రికెట్ సెలక్టర్లు కీలకమైన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం సంచలన నిర్ణయం తీసుకున్నారు. గాయం నుంచి కోలుకుంటున్న ఓపెనర్ సైమ్ అయూబ్‌ను తాత్కాలిక జట్టులో చేర్చాలని నిర్ణయించారు. ఆంకిల్ గాయంతో తాను ఇప్పటికీ పునరావాసం పొందుతుండగానే, సెలక్టర్లు అతని ప్రతిభపై నమ్మకం ఉంచి జట్టులో చోటు కల్పించనున్నారు. ాజదీ అధికారికంగా జట్టు ప్రకటన చేయకపోయినా, షహీన్ షా అఫ్రిది, హరీస్ రౌఫ్, నాసిమ్ షా వంటి స్టార్ ఆటగాళ్లు జట్టులో ఉండనున్నారు. సైమ్ పునరావాసం కోసం లండన్‌లో ఉన్నారు, అక్కడ హై–ప్రొఫైల్ ఆర్థోపెడిక్ సర్జన్లు అతని ఆరోగ్యాన్ని గమనిస్తున్నారు. వైద్య నివేదికల ఆధారంగా అతను లాహోర్‌లో పునరావాసం పొందగలడని భావిస్తున్నారు. సైమ్ పైసా వసూల్ ప్లేయర్ అని నిరూపించుకున్నాడు. దక్షిణాఫ్రికాలో జరిగిన ాాణ× సిరీస్‌లో రెండు అద్భుతమైన సెంచరీలు సాధించి తన స్థానాన్ని పటిష్టం చేసుకున్నాడు. అతని నైపుణ్యం, స్థిరమైన ప్రదర్శన కారణంగా, ఛాంపియన్స్ ట్రోఫీలో అతని భాగస్వామ్యం పాక్ జట్టుకు కీలకం కావచ్చని సెలక్టర్లు ఆశిస్తున్నారు. అయితే వచ్చే నెల 19 నుండి ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్ ప్రారంభం కానుంది. ఇప్పటికే అన్ని మ్యాచుల షెడ్యూల్ని ×జజ విడుదల చేసింది. కాగా మాజీ పాకిస్థాన్ క్రికెటర్ బసిత్ అలీ, పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు 2025 ఛాంపియన్స్ ట్రోఫీ కోసం, ముఖ్యంగా భారత్‌పై మ్యాచ్ కోసం, సర్ఫరాజ్ అహ్మద్‌ను పాకిస్థాన్ మెంటర్‌గా నియమించాలనే సూచన చేశారు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత్–పాకిస్థాన్ మ్యాచ్ ఫిబ్రవరి 23న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతుంది. భద్రతా కారణాల వల్ల భారత జట్టు తమ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. గత ఛాంపియన్స్ ట్రోఫీ సీజన్ ఫైనల్లో భారత్ మరియు పాకిస్థాన్ జట్లు తలపడగా, మెన్ ఇన్ గ్రీన్ జట్టు ఎమ్ఎస్ ధోనీ నేతృత్వంలోని భారత జట్టుపై ఘన విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టును సర్ఫరాజ్ అహ్మద్ నాయకత్వం వహించి విజయానికి నడిపించారు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫిబ్రవరి 19న ప్రారంభమవుతుంది. రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు ఈ మెగా ఈవెంట్‌లో బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్టుతో కలిసి గ్రూప్‌లో ఉంది. భారత్ తన తొలి మ్యాచ్ ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో ఆడనుంది.

## మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో అతిపెద్ద విజయాన్ని సాధించిన టీమిండియా!



వన్డే క్రికెట్ చరిత్రలో భారత మహిళా క్రికెట్ జట్టు అతిపెద్ద విజయాన్ని సాధించింది. ఐర్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో ఏకపక్షంగా జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 304 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి స్కోరు బోర్డులో 435 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా ఐర్లాండ్ జట్టు మొత్తం 131 పరుగులకే కుప్పకూలింది. బ్యాటింగ్‌కు దిగిన ప్రతీకా రావల్ 154 పరుగులు చేయగా, కెప్టెన్ స్మృతి మంధాన 135 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడింది. బౌలింగ్‌లో దీప్తి శర్మ మూడు వికెట్లు పడగొట్టింది. ఈ విజయంతో భారత జట్టు 3–0తో సిరీస్‌ని కైవసం చేసుకుంది. టీమ్ ఇండియా ఇచ్చిన 436 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఐర్లాండ్ జట్టు మొత్తం 131 పరుగులకే కుప్పకూలింది. ఐర్లాండ్ బ్యాట్స్‌మెన్లలో ఏడుగురు రెండంకెల స్కోరును కూడా దాటలేకపోయారు. ఇద్దరు బ్యాట్స్‌మెన్ ఖాతా తెరవలేకపోయారు. బౌలింగ్‌లో భారత్ తరఫున దీప్తి శర్మ 8.4 ఓవర్లలో 27 పరుగులిచ్చి 3 వికెట్లు తీయగా, తనూజ రెండు వికెట్లు తీశారు. ఈ విజయంతో భారత జట్టు ఐర్లాండ్‌ను ఓడించి 3–0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టుకు ప్రతీకా రావల్, కెప్టెన్ స్మృతి మంధాన శుభారంభం అందించారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 233 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ప్రతీక 129 బంతులు ఎదుర్కొని 154 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. కాగా.. మంధాన కేవలం 70 బంతుల్లోనే సెంచరీ సాధించింది. భారత కెప్టెన్ 80 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 135 పరుగులతో బలమైన ఇన్నింగ్స్ ఆడింది. అదే సమయంలో రిచా ఘోష్ కూడా బ్యాట్‌తో రాణించింది. 42 బంతుల్లో 59 పరుగులతో వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడింది. ప్రతీక, మంధానల బ్యాటింగ్ కారణంగా భారత జట్టు వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక స్కోరు సాధించింది. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 435 పరుగులు చేసిన టీమిండియా స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. పురుషుల జట్టు 14 ఏళ్ల రికార్డును కూడా టీమిండియా మహిళలు బద్దలు కొట్టారు. 2011లో వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో పురుషుల జట్టు 5 వికెట్లు కోల్పోయి మొత్తం 418 పరుగులు చేసింది. వన్డేల్లో భారత జట్టు 400 పరుగుల మార్క్‌ను దాటడం ఇదే తొలిసారి.

# వ్యవసాయ యోగ్యమైన భూముల వివరాలు జాగ్రత్తగా నమోదు చేయాలి

## మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జనవరి 16:** క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి వ్యవసాయానికి యోగ్యమైన భూమియేనా కాదా అనేది కచ్చితంగా గుర్తించి, వివరాలను జాగ్రత్తగా డాటా ఎంట్రీ చేయించాలని కీసర తహాసీల్దారును మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం ఆదేశించారు. గురువారం కీసర ఎంఆర్ఓ కార్యాలయంలో గ్రామాలలో సర్వే నంబర్ల వారిగా వ్యవసాయ, వ్యవసాయేతర భూమలను గుర్తించే క్షేత్రస్థాయి పర్యటనల వివరాలను జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిపిఆర్ మ్యాప్ ద్వారా పరిశీలిస్తూ క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి వ్యవసాయ యోగ్యమైనదా, వ్యవసాయ యోగ్యం కానిదా అని కచ్చితంగా గుర్తించాలని తెలిపారు. గ్రామాల వారీగా నిర్వహించే తనిఖీల నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదికను తయారు చేసి డాటా ఎంట్రీకి ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలన జరగవలసిందేనని కలెక్టరు స్పష్టం చేసారు. అవసరమైన చోట సర్వేయర్లద్వారా సమాచారం సేకరించి లే అవుట్లు, నాలాగా మార్చిన భూములను, ఇండస్ట్రీలకు సంబంధంచన వివరాలను జాగ్రత్తగా సేకంచాలని కలెక్టరు సిబ్బందికి సూచించారు. అనంతరం కలెక్టరు మ్యాప్ ద్వారా చీర్యాల, గోధుమకుంట గ్రామాల సర్వే నంబర్ల ద్వారా కలెక్టరు పరిశీలించి అవసరమైన సలహాలను, సూచనలను వివరించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, కీసర తహాసీల్దారు అశోక్ కుమార్, ఆర్ ఐలు, తహాసీల్దారు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యాజమాన్యంతో గుర్తింపు సంఘం కుమ్మక్కైంది

## -సంవత్సరం గడిచిన సమస్యలు పరిష్కారం కాలే
## -ఐ.ఎన్.టి.యూ.సి నాయకులు కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 16** :సింగరేణిలో గుర్తింపు సంఘమైన ఏఐటియూసి యాజమాన్యంతో కుమ్మక్కైందని ఐ.ఎన్.టి.యూ.సి కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు, క్రమశిక్షణ సంఘం చైర్మన్ కాంపెల్లి సమ్మయ్య, సీనియర్ నాయకులు దేవీ భూమయ్య, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్ శెట్టి నరేందర్ లు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఐ.ఎన్.టి.యూ.సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటియూసి కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. గెలిచి సంవత్సరం గడిచినప్పటికి కార్మికుల సమస్యలు ఏమి పరిష్కారం కాలేదని మండిపడ్డారు. మందమర్రి ఏరియాలో రాబోయే రోజుల్లో కేకే -5 గని, అర్.కే.పి ఓ సి మూతపడే అవకాశం ఉన్నదన్నారు. మందమర్రి ఏరియాలో సుమారు 5,000 మంది కార్మికులు పనిచేస్తున్నారని వారి భవిష్యత్తు కోసం నూతన గనులు తేవాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. సింగరేణిలో అధికారులు నాయకులు కార్మికుల విషయంలో జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేకపోతే గుర్తింపు సంఘంకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ సెంట్రల్ కమిటీ కార్యదర్శిలు పానుగంటి వెంకటస్వామి, అలుగుల రవి, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శంకర్రావు, సెంట్రల్ కమిటీ మెంబర్ మేడ సమ్మయ్య, ఏరియా కార్యదర్శి బిక్షపతి, కే కే -5 ఫిట్ సెక్రెటరీ భీమారపు సదయ్య కాసిపేట 2 ఫిట్ సెక్రటరీ కారుకూరి తిరుపతి, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, కలమంద స్వామి, మేకల రాజయ్య, పెద్దపల్లి రాజం, ఈదుల పోషం లు పాల్గొన్నారు.

# జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు

## : చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి





**ప్రజా బలం ప్రతినిధి మేడ్చల్ జనవరి 16:**జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవం నుండి రాష్ట్రంలో రైతులకు ఎకరాకు రూ 6 వేల రైతు భరోసా, అర్హులైన ఇళ్ల స్థలం ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే కార్యక్రమాలను ప్రభుత్వం అమలుపరుస్తుందని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలో రూ.44 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తో,ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ దీపిక నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్ తో కలిసి కేంద్ర మాజీ మంత్రి దివంగత నేత సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

రూ.38కోట్ల అమృత్ పథకం నిధుల తో 5 మంచినీటి ట్యాంకులు, రూ. 6 కోట్ల నిధులతో అంతర్గత సిసి రోడ్లు మరియు యూజీడీలు, రూ. 25 లక్షల నిధులతో తుమ్మ చెరువు కట్టకు కంచె తదితరాలను చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 26 నుండి సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలలో ఎకరాకు 6000 రూపాయల రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలను అమలు చేయబోతున్నా మనీ మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో సాగుతున్నా యని మహేందర్ రెడ్డి వెల్లడించారు.

# రిపబ్లిక్ డే వేడుకలకు ఏర్పాట్లు చేయండి

## -మందమర్రి ఏరియా జిఎం జీ. దేవేందర్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 16** :సింగరేణి ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు పూర్తి చేయాలని మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ జి.దేవేందర్ ఆదేశించారు. గురువారం స్థానిక జనరల్ మేనేజర్ కార్యాలయంలో పలు విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జి.ఎం మాట్లాడుతూ మందమర్రిలోని స్థానిక సింగరేణి హై స్కూల్ గ్రౌండ్లో వైభవంగా రిపబ్లిక్ డే వేడుకలను నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, డి.వై జి.ఎం ఈ అండ్ ఎం వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,డీ.జీ.ఎం.ఐ.డి రాజన్న, సివిల్ ఎస్.ఈ రాము, పలు డిపార్ట్మెంట్ల అధికారులు, అన్ని గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు గుర్తించి డాక్టరెట్ కోటగల్ల శివరామకృష్ణ కు రావడం చాలా సంతోషం.

## అనంతరం ఘనంగా సన్మానించిన

## ....నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



**సంగారెడ్డి జనవరి16 ప్రజ బలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం షేర్ ఖాన్ పల్లి గ్రామానికి చెందిన కోటగల్ల శివరామకృష్ణ కు ముషీరాబాద్ లోని సిటీ కల్చరల్ ఆడిటోరియం లో ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసారని గుర్తు చేసిన సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివరామకృష్ణ అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు మరియు ఉద్యమ పోరాట ఫలితమే ఈ యొక్క డాక్టరేట్ అవార్డు అని ప్రశంసించారు. బడుగు బలహీన వర్గాల కోసం సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి డాక్టర్ దక్కినందుకు చాలా సంతోషం వ్యక్తం అన్ని అన్నారు.



ఈ సందర్భంగా అవార్డు గ్రహీత శివరామకృష్ణ మాట్లాడుతూ నన్ను సన్మానించిన నర్సాపూర్ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో హత్నూర ఎంపీపీ వావిల్ల నర్సింలు, అంబటి అర్జున్ , ముక్కిడి రాములు, ఎంపీటీసీ అగమయ్య సర్పంచ్ లక్ష్మీనారాయణ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణిలో ఉద్యోగం దొరకడం అదృష్టం

## -కారుణ్య నియామక పత్రాలను అందించిన జిఎం జి. దేవేందర్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జనవరి 16** :సింగరేణిలో కారుణ్య నియామకం కింద ఉద్యోగం దొరకడం అదృష్టమని మందమర్రి ఏరియా జిఎం జి. దేవేందర్ అన్నారు. మందమర్రి ఏరియాలో కారుణ్య నియామకాల కింద 8 మందికి గురువారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కారుణ్య నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా జి.ఏం మాట్లాడుతు మందమర్రి ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వార 1806 మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కావున కష్టించి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్,ఏ ఐ.టీ.యూ.సీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రవి, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డి.వై.పి.ఎం సత్య బోస్, రాజ లింగు (ఒ.ఎస్) , ఏ.ఐ.టీ.యూ.సీ బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, ఏ.ఐ.టీ.యూ.సీ నాయకులు పాల్గొన్నారు.

# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి జనవరి 16 (ప్రజాబలం)** ఖమ్మం ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్, కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ నెలవారీ తనిఖీ చేశారు ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు భద్రతా సిబ్బంది షిఫ్ట్ ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్. స్వామి, ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

# హలో మాదిగ చలో హైదరాబాద్

# మందకృష్ణ మాదిగ పిలుపు

### లక్ష డప్పులు వేయి గొంతుల పాటల సిడి ని ఆవిష్కరించిన మందకృష్ణ మాదిగ

### ఖమ్మం లోని ఎన్ 7 స్టూడియోస్ లో అట్ట హసంగా సిడి ఆవిష్కరణ వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి జనవరి 16 (ప్రజాబలం)** ఖమ్మం వచ్చే నెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రూపొందించిన పాటల సిడి ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, ఎస్సీ వర్గీకరణ ఆశాజ్యోతి మన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆవిష్కరణ చేశారు ఖమ్మం లోని మామిళ్లగూడెం ఆర్ అండ్ బి అతిథి గృహం సమీపంలో ఉన్న ఎన్ 7 స్టూడియోస్ లో ఈ పాటల సిడి ని ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న తో కలిసి మంద కృష్ణ మాదిగ అట్ట హసంగా గురువారం ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు... వేల గొంతు కుల కార్యక్రమం కానీ విని ఎరుగని రీతిలో జరగబోతుందని, ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూలల నుంచి కళాకారులు, మేధావులు సబండవర్గాలు తరలిరాబోతున్నాయని తెలిపారు. ఎస్సీల న్యాయబద్ధమైన డిమాండ్ ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఫిబ్రవరి 7 న లక్షలదిగా హైదరాబాద్ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు ఖమ్మంలోని ఎన్ 7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ ఆధ్వర్యంలో 20 పాటలతో సిడిని రూపొందించడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా యుద్ధ నౌక ఏపూరి సోమన్న,గిద్దె గళం గిద్దె రామ నర్సయ్య, ఎన్7 స్టూడియోస్ రికార్డింగ్ థియేటర్ చైర్మన్ నందిగామ రాజ్ కుమార్ జానీ,మ్యూజిక్ డైరెక్టర్ బొమ్మెర అరవింద్,వినయ్, బలరాం,దగ్గుపాటి రమా దేవి,సినిమాటిక్ శ్యామ్,సినిమా డైరెక్టర్ సాయి,సింగర్ అక్బర్,రచయిత కొమ్ము రవి,టెక్నీకల్ టీమ్ వాసు కిరణ్ ప్రసాద్ శ్రావణ్ సందీప్ ముష్టికుంట్ల ప్రవీణ్, జాక్సన్ పలువురు జర్నలిస్టులు, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు



## కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు ఈ నెల 23న రాక

### గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యల పరిశీలన

### పాల్వంచ, కొత్తగూడెంలో పలు ప్రాంతాలలో పర్యటన



**ఖమ్మం ప్రతినిధి జనవరి 16 (ప్రజాబలం బ్యూరో)**ఈనెల 20న ఎయిర్ పోర్టు స్థల పరిశీలన కోసం రావాల్సిన కేంద్రబృందం 23వ తేదీన పర్యటిస్తుందని మంత్రి తుమ్మల తెలియచేశారు. నిన్న కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో చరవాణిలో కేంద్ర బృంద పర్యటన కోసం చర్యలు తీసుకోవాలని కోరగా, ఈ నెల 23న జిల్లాకి బృందాన్ని పంపించేల చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ బృందం పాల్వంచ కొత్తగూడెం ప్రాంతాలలో పర్యటిస్తారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు

కొత్తగూడెం పాల్వంచ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం పలు భూములు గుర్తించామని అక్కడ సర్వే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు లేఖ రాశారు. అంతేకాకుండా ఈ సర్వే కోసం నిధులు కూడా మంజూరయ్యాయని (జీవో నెం.5, తేది:04.01.2025 జతచేయడమైనది), అలాగే జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయానికి పలు అనువైన ప్రాంతాలను గుర్తించామని, ఆ ప్రాంతాల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా సర్వే వెంటనే చేపట్టాలని కోరారు 23న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు 6గురు సభ్యుల ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందంలో ఏరో ప్లానింగ్ ఇంజనీర్ అబ్దుల్ అజీజ్, అర్క్ టెక్ మహ్మద్ సకీబ్, ఆపరేషన్స్ ఇంజనీర్ ప్రశాంత్ గుప్తా సి.ఎన్.ఎస్ ఆర్. దివాకర్ ఇంజనీర్ శ్రీ మనీష్ జోన్వాల్ ఎఫ్.పి.డి ప్రవీణ్ ఉన్ని కృష్ణన్ వస్తున్నట్టు తెలిపారు

ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని, వారు కోరిన రెవిన్యూ డిపార్ట్ మెంట్ (భూ సేకరణ), ఫారెస్ట్, వాటర్ రిసోర్సెస్ మరియు ఏవియేషన్ బృందాన్ని వారికి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. వారి పర్యటనలో భాగంగా సదరు బృందానికి వారు కోరిన సమాచారం ఇచ్చేలా సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని, వారి పర్యటనకు కావాల్సిన ఏర్పాట్లను రెవెన్యూ యంత్రాంగం సిద్ధం చేయాలని కోరారు విమానాశ్రయం తో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం పాల్వంచ ప్రాంతాల రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా పారిశ్రామికపరంగా జిల్లా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణయోధ్యగా పేరొందిన భద్రాచలం ప్రాంతానికి దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం సహకరిస్తున్న కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్లు, భవనాల శాఖ మంత్రివర్యులు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు

## ఇంటింటా పశుగణన సర్వే డాక్టర్ మంచాల భూమయ్య



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 16 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని 13వ,6వ వార్డులలో పశుగణన చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంను మున్సిపాలిటీ పశు గణన సూపర్వైజర్ డా.మంచాల భూమయ్య పరిశీలించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలోని ఇండ్లలో ఉన్న పశువుల, పెంపుడు జంతువుల మరియు కోళ్ల వివరాలను పగడ్బందీగా లెక్కించాలని సూచించడం అయినది.ఈ కార్యక్రమంలో ఎనిమరేటర్ గంగమల్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ తోడ్పాటుతో మహిళలు ఆర్థికంగా బలపడాలి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### మహిళలు తయారు చేసే సామాగ్రికి బ్రాండింగ్ కల్పించేందుకు ప్రణాళికలు

### పెనుబల్లిలో 5 ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**సత్తుపల్లి ప్రతినిధి జనవరి 16 (ప్రజాబలం)** సత్తుపల్లి నియోజకవర్గం మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా అందించే తోడ్పాటును వినియోగించుకొని ఆర్థికంగా బలపడాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు గురువారం జిల్లా కలెక్టర్, పెనుబల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 5 ఇందిరా మహిళా శక్తి యూనిట్లను ప్రారంభించారు పెనుబల్లి మండలంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన సాయి డిజిటల్ స్టూడియో అండ్ వీడియో, నైస్ ఫ్యాషన్ డిజైనర్ అండ్ టైలరింగ్, ఎన్ఎన్ బ్యూటీ పార్లర్, ఎంఎన్ ఫ్యాషన్స్ లేడీ వియర్, శ్రీ హనుమాన్ టైలర్స్ యూనిట్ లను కలెక్టర్ ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ తోడ్పాటుతో ప్రారంభించిన వ్యాపార యూనిట్లను మహిళలు చాకచక్యంగా నడిపిస్తూ లాభాలు అర్జించాలని తెలిపారు వ్యాపారాలకు అవసరమైన సామాగ్రిని నాలుగు చోట్ల పరిశీలించి, నాణ్యతతో తక్కువ ధర ఉన్న దగ్గర నుంచి కొనుగోలు చేయాలని, ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్ అనుగుణంగా వ్యాపారం కొనసాగించాల ని కలెక్టర్ సూచించారు మహిళలు తాము తయారు చేసే ప్రొడక్ట్ ప్యాకింగ్ వాటికి బ్రాండింగ్ కల్పించడంపై దృష్టి సారించాలని అన్నారు మహిళా శక్తి యూనిట్ లో గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు, చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచన సరళి రావాలని, తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు నేర్పించాలని అధికారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో రాజేందర్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, పెనుబల్లి మండల తహసీల్దార్ ప్రతాప్ ఎంపిడివో అన్నపూర్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



## జిల్లాకు చెందిన 24 మంది ఏ.ఎస్ఐ లకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి కల్పించిన

### .... మల్టీ జోన్-II ఐజి, వి.సత్యనారాయణ

### పదోన్నతి పొందిన ఎస్ఐ లను అభినందించిన

### .... జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్




**సంగారెడ్డి జనవరి 16 ప్రజ బలం ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లాకు చెందిన 24-మంది ఏ.ఎస్ఐ లకు ఎస్ఐ లుగా పదోన్నతి కలిస్తూ మల్టీ జోన్- %××% ఐజి వి.సత్యనారాయణ ఐపియస్ ఉత్తర్వులు వెలువరిచారని జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలకు పైగా పోలీసు శాఖలో విధులు నిర్వహించి, సుధీర్ఘ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్ లేకుండా సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందిన అధికారులందరిని జిల్లా ఎస్పీ అభినందించి, ఎస్ఐ ర్యాంక్ చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత మరింత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని మరింత పెంచే విధంగా చూడాలని, సర్వీసులో మరిన్ని ఉత్తమ సేవలను అందించి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.

ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, రోజు వ్యాయామం చేయాలన్నారు. మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఎలాంటి విధులనైనా సమర్దవంతంగా నిర్వహించగలమని, కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండగలమని అన్నారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి శారీరక శ్రమ, యోగా అవసరమని ఎస్పీ అన్నారు.

## 13 మంది ఏఎస్ఐ లకు ఎస్ఐలుగా పదోన్నతి..

## పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది:

## పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఏఎస్ఐ గా పనిచేస్తూ ఎస్ఐ గా పదోన్నతి పొందిన 13 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) గారు వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ.... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ గారు అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ గారు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏ సి పి ప్రతాప్, సుందర్ రావు , రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

# లబ్ధిదారుల జాబితా రూపకల్పనకై పకడ్బందీగా క్షేత్రస్థాయి పరిశీలన.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.**.రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ, వార్డు సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టర్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి ఆమె వివిధ శాఖల అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల అందేలా సమగ్ర లబ్దిదారుల జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న పథకాలకు సంబందించి అర్హులైన లబ్దిదారుల ఎంపికను ఈనెల 19వ తేదీలోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ రాజ్,వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అర్హులను గుర్తించాలని తెలిపారు.నూతన రేషన్ కార్డుల జారీకి కుటుంబ ఆదాయం, భూములు వంటి విషయాలను ప్రమాణికంగా తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు వివిధ పథకాలకు సంబంధించి అధికారులు గుర్తించిన లబ్దిదారుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజాపాలనలో వివిధ పథకాలకై ధరఖాస్తు చేసుకున్న వారి వివరాలను గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు,పట్టణ ప్రాంతాల్లో వార్డు ఆఫీసర్లు దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించి అర్హులను గుర్తించాలన్నారు. రైతు భరోసా పథకానికి సంబందించి పంటను సాగు చేస్తున్న భూములను పారదర్శకంగా గుర్తించాలని తెలిపారు.సాగుకు యోగ్యం కానీ భూములు,గుట్టలు, వెంచర్లు,సాగునీటి ప్రాజెక్టులు,చెరువులు, కాలువలు,రైల్వే లైన్, రహదారుల కోసం తీసుకున్న తదితర భూముల వివరాలు జాబితాలో ఉండరాదని, సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేసి, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా,ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఆయా సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా పూర్తి పారదృకత, నిబద్ధతతో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.ఇప్పటి వరకు సర్వే పూర్తికాని అర్హులందరూ ఎంపిడిఓ,మున్సిపల్ కార్యాలయాల్లో తమ వివరాలు తెలియజేయాలని, ఏవైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ (6305646600)ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో నిర్మల్, భైంసా ఆర్డీఓ లు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు,జెడ్పీ సిఈఓ గోవింద్,సిపిఓ జీవరత్నం,డిపిఓ శ్రీనివాస్,డిఆర్డీఓ విజయలక్ష్మి, వ్యవసాయాధికారి అంజిప్రసాద్,డిఎస్ఓ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# నాను మహారాజ్ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి





**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం బండరేవు తండా లో ప్రసిద్ధ నాను మహారాజ్ జాతర ఉత్సవాల్లో ఎమ్మెల్యే బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.గిరిజన సోదరుల ఆరాధ్య దైవం నాను మహారాజ్ ఆలయాన్ని దర్శించుకోవడం, జాతర ఉత్సవాల్లో పాల్గొనడం అనందగా ఉందన్నారు.రాబోవు రోజుల్లో ప్రతీ గిరిజన మూరుముల గ్రామానికి కనీస సౌకర్యాల కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాను మహారాజ్ జాతర ఉత్సవాల్లో భాగంగా పలు క్రాడా కార్యక్రమాలు నిర్వహించారు. పోటీలో గెలిచిన క్రీడా కారులకు అభినందనలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ నాయకులు, మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణంలో అర్హత గల ప్రతి ఒక్కరికి పరిహారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 16 :** జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మంచిర్యాల- వరంగల్-ఖమ్మం - విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో బాధితుల కోల్పోయిన వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావుతో కలిసి పరిశీలించి కార్యాలయానికి వచ్చిన బాధితులతో మాట్లాడారు. జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని,నష్టపోయిన వారు ఆలస్యం చేయకుండా త్వరగా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతర ముసుగులో పేకాట కేసినో.గోదావరి జిల్లాలను తలపించేలా సెట్టింగులు. జూదరుల జోరు.. మహారాష్ట్ర సరిహద్దు లో భగ్నం చేసిన నిర్మల్ జిల్లా పోలీసులు



**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా.**.జిల్లాలో జూదంపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు.కుటుంబ వ్యవస్థలను చిన్నభిన్నం చేస్తున్న జూదంపై జిల్లా ఎస్పీ జానకి షర్మిల ప్రత్యేక దృష్టిని సారించారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పెట్రేగిపోయిన పేకాటరాయుళ్లను అరికట్టేందుకు ప్రత్యేకంగా జిల్లాలో పెట్రోలింగ్ వ్యవస్థను నిఘాను పటిష్టపరిచారు. ఆ మేరకు మూడు బృందాలతో జూదం ఆడే ప్రదేశాలను గాలిస్తూ జూదాన్ని అరికట్టే ప్రయత్నంలో సక్సెస్ అవుతున్నారు. ఇందులో భాగంగా సారంగాపూర్ మండలం బండ రేవు తాండ లో జరుగుతున్న నానోజీ మహారాజ్ జాతరలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా నేతృత్వంలో దాడులు చేశారు. జాతరకు వంద మీటర్ల దూరంలో ఎవరికి అనుమానం రాకుండా ఆట బొమ్మలు వివిధ సామాన్లు అమ్మే విధంగా దుకాణాల మాదిరిగా టెంట్లు వేసి ఆడుతున్నారు. పోలీసులు చాకచక్యంగా వీటిని గుర్తించి దాడులు చేశారు.ఒకవేళ పోలీసుల ప్రవేశం జరగకపోతే కోట్లలో రూపాయల జూదం జరిగేదని సమాచారం.. మహారాష్ట్ర ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పేకాట రాయులు మూడు రోజులపాటు జరిగే ఈ జాతరలో పేకాటఆడతారని సమాచారం.కోట్లలో రూపాయలు చేతులు మారుతాయని తెలుసుకున్న పోలీసులు జూదరులను అరికట్టారు. పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడులు చేశారు. జూద మాడకుండా దాడులు చేయడంతో జూదరులు తమ తమ ప్రదేశాలను ఖాళీ చేసే వెళ్లిపోయారు.కొందరు టెంట్లను వదిలి పారిపోయారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్న పేకాట జూదాన్ని ఆడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.భక్తి భావం మధ్య జాతరను జరుపుకోవాలి తప్ప జూదం తో కాదని సూచించారు. పండగలను అడ్డం పెట్టుకొని జూదమాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామస్తులు సైతం జూదమును ప్రోత్సహించ వద్దని సూచించారు

# ప్రభుత్వ డయాలసిస్ సెంటర్ ప్రారంభం



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ జనవరి 16:**మల్కాజ్గిరి లోక్‌సభ నియోజకవర్గం పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మరియు మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి నేడు సామాజిక ఆరోగ్య కేంద్రం మేడ్చల్ నందు ప్రభుత్వ డయాలిసిస్ సెంటర్‌ను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి

డా. టి. రఘునాథ్ స్వామి, డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి

డా. శోభ రాణి,

హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్

డా. గురు భార్గవ్ స్థానిక ప్రజాప్రతినిధులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఈ డయాలిసిస్ సెంటర్ ప్రారంభంతో మేడ్చల్ మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి అని తెలిపారు.

# డిస్పోజల్పై దృష్టి పెట్టండి

**-శిక్షలు పడే విధంగా చార్జీషీట్స్ను పకడ్బందిగా రాయండి.**

**రంగారెడ్డి ఎక్సైజ్ యంత్రాంగంతో జరిగిన సమీక్షా సమావేశంలో డిప్యూటి కమిషనర్ పి.దశరథ్**

**రంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి** రంగారెడ్డి డివిజన్ పరిధిలోని 20 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో చాల కేసుల్లో పట్టుబ డిన గంజాయి, డ్రగ్స్ డిస్పోజల్ చేయాలని, వాహనాల వేలాన్ని వెంటనే పూర్తి చేయాలని రంగారెడ్డి ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ పి.దశరథ్ అన్నారు. గురువారం తెలంగాణ ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో రంగారెడ్డి డివిజన్ ఎక్సైజ్ యంత్రాంగంతో సమీక్షా సమావేశం జరిగింది.2700 కేజీల గంజాయితోపాటు డ్రగ్స్ను వెంటనే డిస్పోజల్ చేయాలని, 650 వాహనాలను వెంటనే వేలం వేయాలని సూచించారు. వీటితోపాటు ఎక్సైజ్ యంత్రాంగానికి ఉద్యోగ నియమాల పరిధిలోనే పని చేయాలని, ఎవ్వరు నిబంధలను అతిక్రమించిన సంస్థకు చెడ్డపేరు వస్తుందనే విషయాన్ని మరచిపోవద్దన్నారు. నమోదు చేసిన కేసుల్లో చార్జీషీట్లను సక్రమంగా వేస్తే శిక్షలు పడడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు. శిక్షలు పడినప్పుడే నిందితుల్లో భయం పడుతుందాన్నారు. నిర్ధారించిన టార్గెట్స్ను పూర్తి చేయాలని, టార్గెట్స్ రావాలంటే నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్ను అరికట్టాలని, డ్రగ్స్ వినియోగంపై గట్టి నిఘా పెట్టి పట్టుకోవాలన్నారు. క్రైమ్ కంట్రోల్కు ఎన్ ఫోర్స్మెంట్ టీమ్లు బాగా పని చేయాలన్నారు.స్టేషన్ల వారిగా క్రైమ్, డిస్పోజల్ సామాగ్రిపై సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్, శంషాబాద్,మేడ్చల్, మాల్కాజ్గిరి, సరూర్నగర్, వికారాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్లు కృష్ణప్రియ, ఫయాజోద్దీన్, కె.నవీన్కుమార్, ఉజ్వల రెడ్డి విజయభాస్కర్తోపాటు అన్ని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల సీఐలు, ఇతర స్థాయి యంత్రాంగం హాజరయ్యారు .

# జాతర ముసుగులో పేకాట కేసినో....

## గోదావరి జిల్లాలను తలపించేలా సెట్టింగులు. జూదరుల జోరు.. మహారాష్ట్ర సరిహద్దు లో భగ్నం చేసిన నిర్మల్ జిల్లా పోలీసులు..

**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి** జిల్లాలో జూదంపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు.. కుటుంబ వ్యవస్థలను చిన్నభిన్నం చేస్తున్న జూదంపై జిల్లా ఎస్పీ జానకి షర్మిల ప్రత్యేక దృష్టిని సారించారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పెట్రేగిపోయిన పేకాటరాయుళ్లను అరికట్టేందుకు ప్రత్యేకంగా జిల్లాలో పెట్రోలింగ్ వ్యవస్థను నిఘాను పటిష్టపరిచారు. ఆ మేరకు మూడు బృందాలతో జూదం ఆడే ప్రదేశాలను గాలిస్తూ జూదాన్ని అరికట్టే ప్రయత్నంలో సక్సెస్ అవుతున్నారు. ఇందులో భాగంగా సారంగాపూర్ మండలం బండ రేవు తాండ లో జరుగుతున్న నానోజీ మహారాజ్ జాతరలో పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్నారన్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ రాజేష్ మినా నేతృత్వంలో దాడులు చేశారు. జాతరకు వంద మిటర్ల దూరంలో ఎవరికి అనుమానం రాకుండా ఆట బొమ్మలు వివిధ సామాన్లు అమ్మే విధంగా దుకాణాల మాదిరిగా టెంట్లు వేసి ఆడుతున్నారు. పోలీసులు చాకచక్యంగా వీటిని గుర్తించి దాడులు చేశారు.ఒకవేళ పోలీసుల ప్రవేశం జరగకపోతే కోట్లలో రూపాయల జూదం జరిగేదని సమాచారం.. మహారాష్ట్ర ఇతర ప్రాంతాల నుంచి వచ్చే పేకాట రాయులు మూడు రోజులపాటు జరిగే ఈ జాతరలో పేకాటఆడతారని సమాచారం. కోట్లలో రూపాయలు చేతులు మారుతాయని తెలుసుకున్న పోలీసులు జూదరులను అరికట్టారు. పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడులు చేశారు. జూద మాడకుండా దాడులు చేయడంతో జూదరులు తమ తమ ప్రదేశాలను ఖాళీ చేసే వెళ్లిపోయారు. కొందరు టెంట్లను వదిలి పారిపోయారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తున్న పేకాట జూదాన్ని ఆడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భక్తి భావం మధ్య జాతరను జరుపుకోవాలి తప్ప జూదం తో కాదని సూచించారు. పండగలను అడ్డం పెట్టుకొని జూదమాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామస్తులు సైతం జూదమును ప్రోత్సహించ వద్దని సూచించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com